Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి


ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 171 Issue No : 171 | బుధవారం Wednesday | మే 6, 2026 6 MAY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# జర్నలిస్టే నేరగాడవుతున్నాడా..?



(రామమోహన్ రెడ్డి)

నేటి ప్రపంచంలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో జర్నలిస్ట్ నేరుగాడిగా మారుతున్నాడా...నేరుగాడే జర్నలిస్ట్ అవుతున్నాడా అన్న అనుమానాలు బోలెడు వ్యక్తమవుతున్నాయి.ఎందుకంటె సమాజంలో రోజు రోజు కు చోటుచేసుకుంటున్న స్థితి గతుల తీరును బట్టి అలా అనాల్సిన పరిస్థితి దాపురిస్తోందని చెప్పాలి.జర్నలిజమన్న జర్నలిస్ట్ అన్న ఒక నాడు ఎంతో సముచితమైన స్థానాన్ని గౌరవాన్ని అందిపుచ్చుకునే స్థాయి నుంచి బిక్షగాడి కంటే హీనంగా చూసే స్థితికి దిగజారి పోయిన దిగజారిపోతున్న జర్నలిస్ట్, జర్నలిజం ను చూస్తుంటే నాలుగో స్తంభం నడివీధిలో నవ్వులపాలవుతుంది. అసలు జర్నలిజం అంటే సమకాలీన అంశాలు, సంఘటనలు, మరియు వాస్తవాలను సేకరించి, ధృవీకరించి, విశ్లేషించి, ప్రజలకు వార్తల రూపంలో అందించే బాధ్యతాయుతమైన ప్రక్రియ.

- నేరగాడే జర్నలిస్టవుతున్నాడా...!
- ఏది జర్నలిజం... ఏది యర్నలిజం..
- ప్రాణాలు పోతున్నాయి...దాడులూ జరుగుతున్నాయి..
- పతనావస్థకు పత్రికా వ్యవస్థ చేరుకుంటుందా...చేరుకుందా.. చేరిందా.. చేర్చుతున్నారా..
- పైసలంటే పత్రికలు పెట్టొచ్చు..
- పత్రికా ప్రమాణాలు పాటించనక్కరలేదా..
- సంపాదకీయం అంటే సందు గొందుల్లో దోచుకోవడం కాదుగా...
- అక్షరాల అర్థం పరమార్థం రాకపోయిన పర్వాలేదా..
- అందుకే నా ప్రభుత్వాలు కూడా పట్టుంచుకోవడం లేదు..
- పథనమవుతున్న పత్రికా వ్యవస్థను పట్టించుకునే వారు లేరా..
- ప్రభుత్వ నియంత్రణ లేక పోతే ప్రమాదం కాదా..
- ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు వాటిల్లదా..
- పాత్రికేయ విలువలుకు పాతరేస్తుంటే చూస్తూ ఉంటారా..
- లోపం ఎవరిది..పాపం ఎవరిది..శాపం ఎవరికి...
- ఓ నాలుగో స్తంభమా నీ నడ్డి విరుగుతున్నదే..
- నవీనయుగంలో నాలుగో స్తంభం నలిగి పోక తప్పదా..
- కలానికి కూడా కులం ఉంటుందా..
- అవినీతికి అంటరానితనం అంట గడతారా..
- ఇది పోగాలమా లేక ఇంకే దయినా..? - కలానికెంత కానీ కాలమొచ్చేనో..!

ఇది సమాజానికి సమాచారాన్ని అందించడం ద్వారా అవగాహన కల్పిస్తుంది మరియు ప్రజాస్వామ్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తుంది.నిజాయితీ ఖచ్చితత్వం అంటే వార్తలను ఎలాంటి వక్రీకరణలు లేకుండా నిజానిజాలు సరిచూసి ప్రజలకు అందించాలి.క్లుప్తంగా చెప్పాలంటే, జర్నలిజం అంటే ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందిస్తూ, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే వృత్తి.ఇక .జర్నలిస్ట్ అంటే సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి, నిజా నిజాలను వార్తా రూపంలో (టెక్స్ట్, ఆడియో, వీడియో) వార్తాపత్రికలు, ఛానెళ్లు లేదా వెబ్‌సైట్ల ద్వారా ప్రజలకు అందించే వృత్తినిపుణుడు. ఆ నివేదికలు, ఇంటర్వ్యూలు, పరిశోధనల ద్వారా సమాజాన్ని అప్రమత్తం చేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తారు.క్లుప్తంగా చెప్పాలంటే, సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేసే సమాచార వారధి జర్నలిస్టు.మరి ఇలాంటి ప్రాధమిక మైన అంశాలు, సహజ న్యాయసూత్రాలు పాటించాల్సిన జర్నలిజం, జర్నలిస్టుల జీవితాలు ఎందుకు చిన్నాభిన్నం అవుతున్నాయన్నది. ఆలోచన చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. పాత్రికేయుడనగా వార్తలను, ఇతర సమాచారాన్నీ సేకరించి ప్రజలకు అందించేవారు పాత్రికేయులు. ఈ వృత్తి పేరు పాత్రికేయ వృత్తి. వారు సామాన్య విషయాలపై పనిచెయ్యవచ్చు, ప్రత్యేకించి ఒక రంగంలో విశేష కృషి చెయ్యనూవచ్చు.

2 లో



## విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదలపై సీఎం చంద్రబాబు హర్షం

- రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ రైల్వే శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదలపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. "ఏపీ విజ్ఞప్తిని మన్నించి చారిత్రాత్మక గెజిట్ విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. 2026, జూన్ 1వ తేదీ నుంచి విశాఖ కేంద్రంగా జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.

- మిగతా 2లో..

## బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ



- జనాదేశాన్ను చోరీచేసిన బిజెపి
- మరోమారు రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ : బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు. ఇది కేవలం ఓ పార్టీ ఓటమి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేసే ప్రమాదకర పరిణామం అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సంకుచిత రాజకీయ ప్రయోజనా లను పక్కనపెట్టి.. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని ఈ సందర్భంగా రాహుల్ పిలుపునిచ్చారు. 'ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. దేశ అస్తిత్వానికి సంబంధించిన సమస్య' అని ఆయన పేర్కొన్నారు. విపక్ష పార్టీల మధ్య అనైక్యత పెరుగుతున్న

వివరాలు 2లో..

## ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తోన్న బిజెపి

ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, అస్సాంలో బిజెపి భారీ మెజార్టీ సాధించింది. ఈ నేపథ్యంలో బిజెపిపై ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేసి హత్య చేస్తోందని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

- మిగతా 2లో..



## బెంగాల్లో నేను ఓడిపోలేదు... రాజీనామా చేయను

బిజెపి కుట్రలతో గెలిచింది.. తొత్తుగా మారిన ఎన్నికల సంఘం

- ప్రధాన విలన్ ఎన్నికల కమిషనర్ ..మమతా బెనర్జీ వ్యాఖ్యలు

కోల్‌కతా : పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. లోక్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు.

పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారంనాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..ఇసి, బిజెపిలపై ఘాటు విమర్శలు చేశారు. బిజెపి కనుసన్నల్లో ఇసి పనిచేసిందన్నారు. అమిత్ షా, ప్రధాని మోడీలు కలసి కటురలు చేశారని మండిపట్టారు. 'ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీ చేశారు' అని మమత ఆరోపించారు.

2 మిగతా..



## విజయనగరం జిల్లాలో విషాదం..

- పిడుగుపాటుకు ముగ్గురు మృతి

రాజం: విజయనగరం జిల్లా రాజం మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం ముగ్గురు ప్రాణాలను బలితీసుకుంది. మండలంలోని గెడ్డెవలస గ్రామంలో పిడుగు పడటంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. పొలాల్లో పనులు చేసుకుంటున్న సమయంలో భారీ శబ్దంతో పిడుగు పడటంతో, అక్కడ ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.



## ముర్మును కలిసిన చద్దాతోపాటు పలువురు ఎంపీలు

న్యూఢిల్లీ : ఎంపి రాఘవ్ చద్దాతోపాటు, అశోక్ కుమార్ మిట్టల్, సందీప్‌పాఠక్‌ల తోపాటు పలువురు ఎంపీలు ఆప్ పార్టీ నుంచి బిజెపిలో విలీనమయ్యారు. దీంతో ఆప్ ఆగ్రహానికి గురైంది. ఏడుగురు ఎంపీల్లో ఆరుగురు పంజాబ్‌కి చెందినవారే. ఆ రాష్ట్రంలో ప్రస్తుతం ఆప్ ప్రభుత్వం వుంది. ఈ నేపథ్యంలో పంబ్‌లోని భగవంత్ మాన్ ప్రభుత్వం బిజెపిలో విలీనమైన ఈ ఎంపీలపై వేటు వేయాలని ప్రయత్నించింది.

- మిగతా 2లో..

## రాజధాని ప్రాంతంలో మౌళిక వసతులు

- రైతుల సమస్యలకు తొలి ప్రాధాన్యం
- త్రీమెన్ కమిటీ సమవేశంలో నిర్ణయం
- కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాజధాని ప్రాంతంలో గ్రామీణ రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని తెలిపారు. మంత్రి నారాయణ, కమిషనర్‌లు, జాయింట్ కమిషనర్లు కూడా ఫీల్డ్ విజిట్‌లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం సీఆర్డీఏ కార్యాలయంలో త్రీమెన్ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అనివార్య కారణాలు, అసెంబ్లీ సమావేశాల కారణంగా త్రీమెన్ కమిటీ సమావేశం కొంత ఆలస్యం అయ్యిందని తెలిపారు. కొత్తగా సీఆర్‌డీఏ కమిషనర్‌గా విజయరామరాజు బాధ్యతలు స్వీకరించారన్నారు. నేడు జరిగిన

- మిగతా 2లో..



## ప్రయాణీకుల పడవలపై అమెరికా సైన్యం దాడి

- ఐదుగురు మృతి

టెహ్రాన్ : సోమవారం హోర్మూజ్ జలసంధిలో ప్రయాణీకుల పడవలపై అమెరికా సైన్యం దాడి చేసింది. ఈ దాడిలో పడవలో ఉన్న ఐదుగురు ప్రయాణీకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని ఇరాన్ సైన్యం ఖండించింది. అయితే ఇరాన్ సైన్యం ఆరోపిస్తున్నట్లుగా ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి)కు చెందిన పడవలపై కాకుండా, ప్రయాణీకుల పడవల పైనే తమ సైన్యం దాడులు జరిపిందని అమెరికా సైన్యం వెల్లడించింది.కాగా, హోర్ముజ్ జలసంధి నుండి చిక్కుకుపోయిన నౌకలను బయటకు తీసుకువచ్చే అమెరికా మిషన్‌కు ఆటంకం కలిగించడానికి ప్రయత్నించిన ఆరు ఐఆర్‌జిసి నౌకలను సెంట్రల్ కమాండ్ దళాలు ముంచివేశాయని సోమవారం అమెరికా సైన్యపు కమాండర్ చెప్పిన మాటలకు.. మంగళవారం అమెరికా సైన్యం ఐఆర్‌జిసి నౌకలపై కాకుండా..

- మిగతా 2లో..

# జర్నలిస్టే నేరగాడవుతున్నాడా..?

ఎక్కువ మంది పాత్రికేయులు ఒక రంగంలో కృషి చేసి, నైపుణ్యం సాధించేందుకు మొగ్గు చూపిస్తారు. ఇతర నిపుణులతో కలిసి వివిధ విషయాలపై రచనలను కూర్చి పత్రికలను వెలయిస్తారు. ఉదాహరణకు, క్రీడల పాత్రికేయులు క్రీడలకు సంబంధించిన వార్తలపై పనిచేస్తారు. అయితే వీళ్ళు అనేక రంగాల వార్తలను ప్రచురించే వార్తా పత్రికలో పనిచేస్తూండవచ్చు.సాధారణంగా, వార్తా కంటెంట్‌లో ఒక సంఘటనకు సంబంధించిన "ఐదు ముఖ్యమైన వి ఉంటాయి." ఎవరు, ఏమిటి, ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు, మరియు ఎలా ఇలా అన్నీ ఉండాలి. వార్తాపత్రికలు సాధారణంగా ముఖ్యమైన వార్తా కథనాలను మొదటి పేజీలలో ఉంచుతాయి, తద్వారా అత్యంత ముఖ్యమైన సమాచారం ప్రారంభంలోనే ఉంటుంది. ఇది తీరిక లేని పాఠకులకు తమకు కావలసినంత తక్కువగా లేదా ఎక్కువగా చదవడానికి వీలు కల్పిస్తుంది.

మరి ఇంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉన్న జర్నలిజం, జర్నలిస్ట్, పాత్రికేయ విభాగం పరువు తక్కువగా దిగజారి పోయిందా... దిగజారి పోయేలా చేస్తున్నారా...డిగజార్చి వేశారా..అన్న భిన్నమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కారణం జరుగుతున్న పరిణామ క్రమం చూస్తే కలానికెంత కానీ కాలం వచ్చేనె అన్న బాధ కన్నీళ్ల రూపంలో బహిర్గతం మవుతోంది. అవినీతి,స్వార్థం, అక్రమార్గం లో అతి త్వరగా అందలం ఎక్కి ఊరేగదామన్న ఉత్సహాం చివరికి ఊపిరి తీసే స్థాయికి పోతుందనేది నిత్య సత్యం గా నిలుస్తోంది. దేశం రాష్ట్రం ఏదయినా జరుగుతున్న పరిణామాలు చాలా దిగ్భ్రాంతికి గురి చేస్తోందన్నది నిజం.ఒక నాడు కలానికి భయపడి తమ జీవితాలు చిన్నాభిన్నం అయ్యేవని ఎంతో మందిని పొట్టన పెట్టుకున్నారు. అవినీతి అన్నది మనిషి పుట్టుక లో ఒక భాగమైనదనేది ఎంత సత్యమో అందరికీ తెలిసిందే .అయితే అది మనిషి ఎదుగుదల పాటు క్రమేణా వ్యాప్తి చెంది సగటు మనిషి ప్రాణాలను సైతం తీసివేసేందుకు ఏమాత్రం వెనుకాడని పరిస్థితి నానాటికీ పెరుగుతూ వస్తోంది

ఇటీవల జరిగిన జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే జర్నలిస్టుల పరిస్థితి నిజానికి చాలా దారుణంగా ఉందని చెందాలి.గతంలో ఎన్నో ఉదంతాలు జరిగినా మొన్న తిరుపతి జుల్లా వికోట లో జరిగిన హత్య,నిన్న అనంతరపురం లో జరిగిన సంఘటన చూస్తోంటే ఇదేనా నాలుగో స్తంభం అన్న ఆవేదన కలుగుతోంది.జరిగిన సంఘటన ల వెనుక అనేక కారణాలు కచ్చితంగా ఉండి ఉంటే ఉంటాయి. లేకుంటే ఇలాంటి భౌతిక దాడులకు దిగడం ఆఖరికి ప్రాణభయం కల్పించడం,ప్రాణాలు తీసే స్థాయికి ఎదుటి వారు ఉన్నారంటే అందుకు రెండు వైపుల ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇక చాలా మంది జర్నలిజం అనేది ఒక సంపాదన కు సులువైన మార్గమనే భావనలో ఉన్నారు. జర్నలిజమనేది ఈ సమాజానికి ఎంతో కీలక మని

అప్పటికి ఇప్పటికి ఉన్నా నేటి పరిస్థితులలో కత్తి మీద సాములాగ మరిందనేది జగమెరిగిన సత్యం. మెజార్టీ సభ్యులు జర్నలిస్ట్ గా అవతారమెత్తి అనేక రకాల నేరమయ సంఘటనలకు పాల్పడుతూ ఉన్నారన్నది నిజం. తమ వద్ద పైసలున్నాయని పత్రికలు స్థాపించడం ఆపై తమ నేరమయ జీవితానికి అడ్డాగా మార్చుకుని అడ్డదిడ్డంగా అవతలి వారిపై అసత్యపు కథనాలను ప్రచురించడం పరిపాటిగా మారుతున్న నేపథ్యంలో భౌతిక దాడులన్నవి నానాటికీ ఎక్కువ అవుతూ ఉన్నాయి.రాష్ట్ర విభజన తరువాత జర్నలిస్టుల పరిస్థితి మరింత దయనీయంగా మారడానికి మొదలు కాగా క్రమేణా అది తీవ్ర రూపం దాల్చడం జరిగింది. సామాజిక మద్యమాల విష ప్రచారం తో రాజకీయ పరమైన కేసులు అధికంగా నమోదు అవుతున్న తరుణంలో అదే కోవలో జర్నలిస్టులు కూడా తమ కర్తవ్యాన్ని విస్మరించి కేవలం కాసులు ఇతర ప్రయోజనాల కోసం జర్నలిజం అనేది ఒక వేదికగా చేసుకుని అనేక రకాల కేసుల్లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారన్నది స్పష్టమవుతోంది . ఇక ప్రభుత్వాల కూడా తమ స్వప్రయోజనాల కోసం పత్రికలలపై పెత్తనాలు చెలాయిస్తూ నియంత్రణ పేరుతో నియంతృత్వ విధానాలను అవలభించడం మూలాన పాత్రికేయ వ్యవస్థ,పత్రికా వ్యవస్థ లు పక్కదారి బట్టిపోతుందనే భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇదే తరహా విధానాలు కొనసాగింపు జరిగితే ఈ సమాజం ఎంతో నష్టపోవాల్సిన పరిస్థితి దాపురించక తప్పదని మేధావి వర్గాలు అంటున్నాయి. ఇప్పటికయినా ప్రభుత్వం జర్నలిజం ముసుగు ధరించి కనీస అక్షర జ్ఞానంలేని వారి పట్ల కఠిన నిర్ణయాలు తీసుకోక పోతే భవిష్యత్ తరాలకు అసలైన జర్నలిజం అడుగంటిపోతుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. తామే ఈ జాతి ఉద్ధరణ కోసం పాటుపడుతున్నట్లు ప్రకటనలు, విశ్లేషణ చేస్తూ జర్నలిస్ట్ సంఘాల ముసుగులో కుల సంఘాల కంటే హీనంగా తయారై సంపాదకులంటే సందు గొందుల్లో సంపాదన ఉంటుందా అన్న వారిని తమ చంకన మోస్తూ ఓ వైపు కలానికి కూడా కులం అంటకట్టి అర్హత లేకున్నా తమ ప్రాబల్యం కోసం సభ్యత్వం ఇచ్చి జర్నలిజం అనేది ఓకే కులం కలానికి కులం మతం లేదని నీర్భీతిగ చెప్పలేని సంఘాల స్వార్థంతో నాలుగో స్తంభం అక్రమార్కుల పాదాల కింద నలిగిపోతుందని యాదార్థం. ఇక ఇలాంటి పరిస్థితుల్లో సమాజానికి మూలమైన పత్రికా వ్యవస్థ పథనావస్థ కు పడిపోవడంలో పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పని లేదు.మైకం తో కళ్ళు మూసుకుని పోయిన పాము తన పిల్లలను తానే తిన్నదన్న చందాన జర్నలిస్ట్ సంఘాల స్వార్థపూరిత ప్రయోజనాల కోసం అసలైన జర్నలిజం ను ఆభాసుపాలు చేస్తున్నారన్నది అక్షరం సాక్షిగా నిలుస్తోంది. అందుకే అనేక మంది నేరగాళ్లు కూడా జర్నలిజంముసుగులో కి చేరి అశాంతి కలుగ జేస్తూ మొత్తం వ్యవస్థనే భ్రష్టు పట్టిస్తుంటే చూస్తూ మౌనం దాల్చుతూ ఉన్నారు.ఇలాంటి పరిస్థితి నుంచి నిజమైన జర్నలిస్ట్ నేరగాళ్ల చేతిలో చితికి దగ్గర అవ్వడం అనేది తప్పని పరిస్థితి. ఇక ఈ దుస్థితి నుండి మార్పు వస్తుందా లేదా అన్నది కాలమే సమాధానం చెప్పి తీరాల్సిందే.

## సంపాదకీయం

### ప్రజల ఆకాంక్షలను బిజెపి

# గౌరవించాలి !

దేశంలో అత్యధిక రాష్ట్రాలు ఇప్పుడు బిజెపి ఖాతాలో పడ్డాయి. మోడీ నామజపంతో పొంగిపోకుండా ప్రజలకు మార్పును చూపాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరిష్కారం దక్కాలి. విద్య,వైద్యం,ఉపాధి రంగాలకు పెద్దపీట వేయాలి. బిజెపి రావడం వల్లనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రజలు చర్చించాలి. అప్పడే మార్పు సాధ్యం అవుతుంది. ఇకపోతే మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా..బెంగాల్లో సరిహద్దులకు కంచె వేస్తామన్న బిజెపి హామీ నెరవేర్చాలి. ఇందుకు తక్షణం నడుం బిగించాలి. అలాగే చొరబాటుదారులను గుర్తించి నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయాలి. ఎందుకంటే చొరబాటుదారులు స్థానిక ప్రజలను మించి, పెత్తనం సాగిస్తున్నారు. ఊరూరా జల్లెడ పట్టి వారిని గుర్తించాలి. రోహింగ్యాల విషయంలో ఎలాంటి క్షమాగుణం అవసరం లేదు. భారతదేశం ధర్మసత్రం కాదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఇందుకు కార్యాచరణ సిద్దం చేయాలి. బెంగాల్‌తో పాటు అసోం, ఈశాన్య రాష్ట్రాలను జల్లెడపడితే తప్ప స్థానికంగా గొడవులు సద్దుమణగవు. ఒక్కొక్కరిని గుర్తించి, వారి ఆధార్, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివన్నీ లాగేసుకుని సరిహద్దు దాటించాలి. అలాగే సరిహద్దు కంచెపైనా నిర్ణయం తీసుకోవాలి. ఇవే సమస్యలపై బిజెపి పోరాడింది కనుక ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రథమ కర్తవ్యం ఇదే కావాలి. యావద్భారతంలో ఆసక్తి రేకెత్తించిన ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ప్రజలు మార్పును కోరుకున్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల రాక్షస పాలనను ప్రజలు తమ ఓటుహక్కుతో తిరస్కరించారు. ఇకపోతే తమిళనాటు విజయ్ గెలవడం ఓ సంచలనమే. ఆయన హామీలు గుప్పించారు. తెలుగు రాష్ట్రాల్లో లాగా బంగారం, మహిళలకు నెలనెలా పెన్షన్ లాంటి చెల్లింపులు తదితర హామీలు గుప్పించారు. ద్రవిడ పార్టీల ఆధిక్యాన్ని సవాలు చేస్తూ.. తమిళనాట సినీ హీరో విజయ్ అరంగేట్రంలోనే అదరగొట్టడంలో హామీల బుట్ట కూడా ఉంది. సినీ ఛరిష్మాకు తోడు, హామీలు కూడా కలసి వచ్చాయి. కనుక గత పాలకుల వైఫల్యాలను ముందు పెట్టుకుని విజయ్ నడుచుకుంటేనే నిలదొక్కు కోగలరు. కేరళలో యూడీఎఫ్ మళ్లీ పీఠమెక్కడంతో.. కామ్రేడ్లకు ఇక దేశంలో ఎక్కడా స్థానం లేకుండా పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బెంగాల్, త్రిపుర, కేరళలో అవకాశాలు లేనట్లుగానే భావించారు. ఇది వారి స్వయంకృతమనే చెప్పలి. నేలవిడిచి సాము చేయడం కమ్యూనిస్టులకు అలవాటు. కేరళలో కూడా అదే జరిగింది. పదేళ్ల పినరయ్ విజయన్ అధికారంలో కేరళలో గణనీయమైన మార్పులు గోచరించ లేదు. అస్సాంలో కమలం ముచ్చటగా మూడోసారి జయభేరి మోగించారు. పుదుచ్చేరిలో మళ్లీ సామాన్యుడికే పీఠం దక్కింది. అస్సాం, పుదుచ్చేరి తప్పిస్తే... అంతటా ఓటర్లు మార్పునే కోరుకున్నారు.

భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి. అని ప్రధాని మోడీ ప్రకటించుకున్నారు. ఒక్కో రాష్ట్రం బిజెపి ఖాతాలో పడుతున్న వేళ ప్రజలకు మేలైన పాలన దిశగా బిజెపి కృషి చేయాలి. లేకుంటే ఈ ఆనందం ఆవిరి కావడానికి కూడా సమయం పట్టదు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందన్న ప్రధాని మోదీ, ప్రజల ఆకాంక్షలను కూడా పట్టించుకోవాలి. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిపై కమలనాథులు దృష్టి సారించాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. భవానీపుర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలు తగవు. ప్రజలను ప్రజలుగా చూడలేని వారు అధికారానికి అనర్హులు. బెంగాల్లో ప్రజలకు గత పదిహేనేళ్లుగా స్వేచ్ఛ లేకుండా పోయింది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాల సంఖ్య 15కు చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయ లో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది. దాదాపు 75శాతం రాష్ట్రాలు బిజెపి గుప్పిట ఉన్నట్లే. కనుక పాలనలో మార్పు కనిపించాలి. ప్రజలకు బిజెపి పట్ల అనురాగం పెరగాలి. ఇజెపికి ఓటేసినందుకు ప్రజలు ఆనందపడాలి. అందుకు అనుగుణంగా పాలనా పరమైన మార్పులు రావాలి. రాజకీయ పందురాలకు, ఉచిత పథకాలకు దూరంగా ఉండాలి. పన్నుల రూపంలో వచ్చే డబ్బులను అభివృద్ధికే వినియోగించాలి. అప్పడే బిజెపిని మరోమారు ప్రజలు నమ్ముతారు. అందుకు కఠినమైన నిర్ణయాలకు కూడా వెనకాడరాదు.

# ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తోన్న బిజెపి

బిజెపి తన ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు ఓటర్ల తొలగింపు వంటి ఎత్తునుడలను ఉపయోగిస్తోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో కూడా బిజెపి అలాంటి ఎత్తుగడలనే ఉపయోగించి భారీ మెజార్టీ సాధించిందని ఆయన ఆరోపించారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేసి హత్య చేసిన తీరు పరిశీలిస్తే.. గత మూడు నాలుగు నెలలుగా బెంగాల్‌పైనే బిజెపి దృష్టి. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల తొలగింపు వంటి ప్రక్రియలను మనం చూస్తూనే ఉన్నాం. బీహార్, మహారాష్ట్ర కూడా ఇదే మాదిరి ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల తొలగింపు జరిగింది. అక్కడ విజయాలను సాధించింది. ఢిల్లీలో నా సొంత నియోజకవర్గంలో కూడా ఇదే జరిగింది. నేను జైలుకి వెళ్లకముందు అక్కడ 1,48,000 ఓట్లు ఉంటే.. నేను జైలు నుంచి వచ్చిన తర్వాత 1,06,000 ఓట్లే ఉన్నాయి. కేవలం ఆరు నెలల్లో 42 వేల ఓట్లను తొలగించారు. గతసారి నేను 30 వేల ఓట్ల తేడాతో గెలిచాను. 42 వేల ఓట్లు తొలగిస్తే.. కేవలం 2025 ఎన్నికల్లో మూడు వేల ఓట్లతో ఓడిపోయాను. బిజెపి ఇలా వ్యవహరిస్తుంటే ఎవరైనా ఎలా గెలవగలరు? ఓట్లన్నీ రద్దు చేస్తుంటే ఏమీ మిగలదు. ఇదే గందరగోళం దేశవ్యాప్తంగా కొనసాగుతుంది. అందుకే నేడు ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉంది అని కేజ్రీవాల్ అన్నారు.

# బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ



నేపథ్యంలో.. అది బీజేపీకి వరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలు దేశ ప్రజాస్వామ్య వినాశనానికి సంకేతాలుగా పరిగణించాల్సిన అవసరం ఉందని రాహుల్ హెచ్చరించారు. విపక్షాలు పరస్పర విభేదాలను తగ్గించి, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఒకే వేదికపైకి రావాలని సూచించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా రాజకీయ పార్టీలన్నీ బాధ్యతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రాజధాని ప్రాంతంలో మౌళిక వసతులు



సమావేశంలో రాజధాని గ్రామాల సమస్యలపై కీలకంగా చర్చించామని, ఎన్ఎస్పీ ప్రభావిత బాధితుల ఇళ్ల సమస్యలపై చర్చించినట్లు చెప్పారు.

ఎఫ్ఎస్ఐ అంశాలపై కూడా సుదీర్ఘంగా మాట్లాడామన్నారు. మరో 2-3 వారాల్లో రెగ్యులర్ మీటింగ్‌లు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అంశాల వారీగా సమీక్ష చేయడంతో పాటు, పరిష్కారాలపై ఎప్పటికప్పుడు అప్డేట్లు ఇవ్వాలని అధికారులకు సూచించామని పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. రాజధాని అమరావతిలో రైతుల సమస్యలపై త్రీమెన్ కమిటీ, అధికారులు కలిసి చర్చించామని మంత్రి నారాయణ తెలిపారు. రోడ్లు, డ్రైన్‌లు, వాటర్, పార్కులు వంటి వాటిపై చర్చించామన్నారు. సీఆర్‌డీఏ కమిషనర్ కొత్తగా వచ్చారని.. ఆయన కూడా అన్ని గ్రామాలకు వెళ్లి, వారితో మాట్లాడితే క్లారిటీ వస్తుందని భావిస్తున్నారని తెలిపారు. గ్రామ గ్రామానికీ వెళ్తే ప్రజలు ఎక్కువగా వస్తారని.. సమస్యలు చెబుతారన్నారు. అప్పుడు అధికార యంత్రాంగానికి కూడా సమస్యలపై క్లారిటీ వస్తుందని మంత్రి నారాయణ వెల్లడించారు. పాలసీ ప్రకారమే అన్నీ అమలవుతాయని, ఎవరికీ మినహాయింపులు ఉండవని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఆర్ ఫైవ్ జోన్‌ను వెనక్కి తీసుకున్నామని అన్నారు. అన్ని జోన్లలోనూ పనులు వేగంగా జరుగుతున్నాయని.. ఎక్కడా ఆలస్యం అనే మాటే లేదని మంత్రి తెలిపారు. హైటెన్షన్ వైర్ల రీ రూటింగ్.. శాఖమూరు పార్కు వరకు జరుగుతోందన్నారు. అక్కడి నుంచి ఎక్స్‌టెన్షన్.. రెండో దశ ల్యాండ్ పూలింగ్ తరువాత జరుగుతుందని చెప్పారు. రైతులకు కౌలు పెంపు విషయంలో ప్రభుత్వ నిర్ణయంపై చర్చించామన్నారు. రెండో దశలో కూడా ల్యాండ్ పూలింగ్‌కు రైతులు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ నెలాఖరకు 60? భూ సమీకరణ పూర్తయ్యే అవకాశం ఉందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ప్రయాణీకుల పడవలపై అమెరికా సైన్యం దాడి



కేవలం ప్రయాణీకుల పడవలపైనే దాడి చేశామని చెప్పిన మాటలు వాస్తవ విరుద్ధంగా ఉండడం గమనార్హం. అయితే సైన్యపు కమాండర్ ఆరు ఐఆర్‌జిసి నౌకలని చెబితే.. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏడు పడవలని చెప్పారు.అమెరికా అధ్యక్షలు ట్రంప్ తాజాగా 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' పేరుతో సోమవారం కొత్త ప్లాన్ ను ప్రకటించారు. యుద్ధ కారణంగా హర్మూజ్ జలసంధిలో చిక్కుకున్న ఓడలను ఈ ప్లాన్ కింద అమెరికా నేవీ సురక్షితంగా బయటకు తీసుకొస్తుందని ట్రంప్ తెలిపారు. అయితే ఈ ప్రాజెక్ట్ ఫ్రీడమ్ పేరుతో మరోరకంగా ఇరాన్ నౌకలపై అమెరికా సైన్యం దాడులకు దిగుతోంది. ట్రంప్ ఏప్రిల్ 8వ తేదీన కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి స్వస్థి పలికి... మళ్లీ యుద్ధానికి తెరతీశారని తెలుస్తోంది.మరోవైపు ఈ ఘటనపై ఇరాన్ దర్యాప్తు ప్రారంభించింది. ఐఆర్‌జిసి నౌకల్లో దేనికీ దెబ్బ తగలనప్పటికీ, సోమవారం ఒమన్ తీరంలోని ఖసాబ్ నుండి ఇరాన్ తీరానికి ప్రయాణికులతో వెళ్తున్న రెండు చిన్న పడవలపై అమెరికా దళాలు దాడి చేశాయని దర్యాప్తులో తేలిందని ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ ఐఆర్ఐబి పేర్కొంది. అమెరికా సైన్యం చేసిన దాడిలో పడవలు ధ్వసంమయ్యాయి. ఐదుగురు మృతి చెందారని ఇరాన్ సైన్యపు కమాండర్ తెలిపారు. ఈ నేరానికి అమెరికా జవాబుదారీగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే దీనికి అమెరికా సైన్యం నుంచి తక్షణమే స్పందన రాలేదు.

# ఆప్ బెదిరింపులు..

**ముర్మును కలిసిన చద్దాతోపాటు పలువురు ఎంపీలు**



అప్పటికి కుదరకపోతే నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్‌లను నమోదు చేస్తోంది. ఇటీవల అశోక్ మిట్టల్‌పై పంజాబ్ ప్రభుత్వం బెయిల్ పొందలేని సెక్షన్లకింద ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నెక్స్ట్ టార్గెట్ రాఘవ చద్దా అనే విశ్వసనీయ వర్గాల సమాచారం రావడంతో.. చద్దా భయాందోళనలకు గురయ్యారు. దీంతో మంగళవారం రాఘవ్ చద్దా, అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌లు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. తమకు రక్షణ కల్పించమని ముర్ముని కోరారు. వీరి అభ్యర్థనని ముర్ము అంగీకరించారు. తమకు రక్షణ కల్పించి.. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చారని చద్దా రాష్ట్రపతిని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు.

# రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్

**వరంగల్,** రైతులను కష్టాలపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి రైతుల గోస తగులుతుందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. రుణమాఫీ కాలేదని, రైతు భరోసాను ఎగ్గొట్టారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడా మక్కలు కొనడం లేదని, దీంతో రైతులు మండుటెండలో పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ఈ నెల 6న హనుమకొండలో నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని చల్లా ధర్మారెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడు మార్కెట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను కలిసి వారి సమస్యలు, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న మోసాలను అడిగి తెలుసుకున్నారు. 20 రోజులు గడిచిన కాంటాలు పెట్టడంలేదని, ఏది చేయాలన్న డబ్బులు అడుగుతున్నారని, కనీసం తాగడానికి నీళు కూడా మార్కెట్‌లో లేవని, అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికే కాంటాలు పెడుతున్నారని రైతులు మాజీ ఎమ్మెల్యేకి తెలుపుతూ కన్నీరు పెట్టుకున్నారు. దీంతో రైతులతో కలిసి గుడెప్పాడ్ క్రాస్ వద్ద మక్కలు కొనుగోలు చేయాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ..మక్కలు కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గన్నీ బ్యాగులు ఇవ్వకుండా, కాంటాలైన బస్తాలు తరలించకుండా కావాలనే రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యకం చేశారు. మక్కల కొనుగోలులో అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు బహిరంగంగానే ఆరోపిస్తున్నట్టు తెలిపారు. రాహుల్‌గాంధీ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సభ నిర్వహించి ఈ నెల 6నాటికి నాలుగేండ్లు పూర్తవుతున్నా ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదలపై సీఎం చంద్రబాబు హర్షం

వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస-ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ఉత్తరాంధ్ర రవాణా రంగ ముఖచిత్రాన్ని మారుస్తుంది. నూతనంగా ఏర్పాటైన విశాఖ డివిజన్, రాయగడ డివిజన్ ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. రాష్ట్ర అభివృద్ధికి, ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి దోహద పడుతుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

### బెంగాల్లో నేను ఓడిపోలేదు...రాజీనామా చేయను



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పోలింగ్ ముగిసిన తర్వాత కూడా 80 నుంచి 90 శాతం కంటే ఎక్కువ బ్యాటరీని కలిగి ఉండటం ఏమిటని ప్రశ్నించారు. పోలింగ్‌కు రెండ్రోజుల ముందే అధికారులు తమ పార్టీపై దాడులు, కార్యకర్తల అరెస్టులు చేశారని అన్నారు. భవనీపూర్‌లో ఉద్దేశపూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని అన్నారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించారనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు.

ఈ మొత్తం ఉదంతంలో 'ఇండి' కూటమి తన వైపే ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తనతో మాట్లాడారని, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, హేమంత్ సోరెన్ తదితరులు ఫోను చేసి సపోర్ట్‌గా నిలిచారని చెప్పారు. 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా
బుధవారం, మే 06, 2026


# బాల్యం భద్రం.. అవగాహనతోనే నేరాల కట్టడి

**స్టార్ జూనియర్ కళాశాలలో కృష్ణా జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శక్తివంతమైన అవగాహన**




- విద్యార్థుల చురుకైన భాగ్యస్వామ్యంకార్యక్ర

మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి క్రైమ్ నేటి సమాజంలో విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లు, సామాజిక నేరాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత ఆవశ్యకమని కృష్ణా జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సిఐ వి. వెంకటేశ్వర రావు అన్నారు. మచిలీపట్నంలోని స్టార్ జూనియర్ కళాశాలలో మంగళవారం మహిళా పోలీస్ స్టేషన్ మరియు శక్తి టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో సిఐ మరియు శక్తి టీం సభ్యులు విద్యార్థులతో ముఖాముఖి చర్చించారు. ప్రధానంగా ఈ క్రింది అంశా లపై లోతైన అవగాహన కల్పించారు. పోక్సో చట్టం బాలలపై జరుగుతున్న లైంగిక నేరాలు, వాటి పర్యవసానాలు మరియు అన్యాయం జరిగినప్పుడు చట్టపరంగా ఎలా స్పందించాలో వివరించారు.బాల్య వివాహాల నిరోధం చిన్న వయసులో పెళ్లిళ్ల వల్ల కలిగే అనర్థాలు, చట్టరీత్యా అది నేరమని విద్యార్థులకు తెలియజేశారు.సైబర్ నేరాలు - జాగ్రత్తలు ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న సరికొత్త నేర పద్ధతులపై విద్యార్థులను అప్రమత్తం చేశారు.శక్తి టీం సేవలు అత్యవసర సమయాల్లో మహిళలు, బాలికలు పోలీసుల సహాయం ఎలా పొందాలో, డయల్ 100 మరియు ఇతర హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాముఖ్యతను వివరించారు.సందేహాల నివృత్తి



మంలో భాగంగా విద్యార్థులు అడిగిన పలు ఆసక్తికరమైన ప్రశ్నలకు సిఐ వెంకటేశ్వర రావు మరియు సిబ్బంది సమాధానాలిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. నేరాలను నివారించడంలో కేవలం పోలీసులే కాకుండా, విద్యార్థులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి సమాచారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, శక్తి టీం సభ్యులు, కళాశాల యాజమాన్యం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల హర్షధ్వానాల మధ్య ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఘనంగా నిజరక్షకుని సత్య సువార్త సభలు

**కానూరులో భక్తిశ్రద్ధలతో జరిగిన రెండవ రోజు కూడికలు**

**పాప విముక్తికి క్రీస్తు జ్ఞానమే మార్గం**

**పాస్టర్ జాన్ వెస్లీ పాకలపాటి**




మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్ కృష్ణాజిల్లా మచిలీపట్నం రూరల్ పరిధిలోని కానూరు పంచాయతీ కానూరు గ్రామంలో ఎప్పతా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిజరక్షకుని సత్య సువార్త సభలు మహిమకరముగా కొనసాగుతున్నాయి. వన్నారు కానూరు గ్రామంలో జరిగిన రెండవ రోజు సభకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సుమధురమైన కీర్తనలు, ఆత్మీయ ప్రార్థనలతో సభా ప్రాంగణం మారుమోగింది.ఈ ప్రత్యేక కూడికలో వర్తమానాన్ని అందించడానికి ఏలూరు జిల్లా గుండుగొలను నుండి ప్రముఖ దైవజనులు పాస్టర్ జాన్ వెస్లీ విచ్చేశారు. ఆయన బైబిల్ గ్రంథాన్ని ఆధారంగా చేసుకుని దైవిక జ్ఞానము - రక్షణ అనే అంశంపై భక్తులకు అద్భుతమైన సందేశాన్ని అందించారు. ముఖ్యంగా ఐదు అంశాలను భక్తులకు అర్థమయ్యే రీతిలో వివరించారు సిలువ ద్వారా రక్షణ: క్రీస్తు సిలువ త్యాగం ద్వారానే మానవాళికి పాప విముక్తి లభిస్తుందని గుర్తుచేశారు.రక్షణానందము: దావీదు భక్తుని వలె కోల్పోయిన ఆత్మీయ ఆనందాన్ని తిరిగి పొందాలని పిలుపునిచ్చారు.దైవిక జ్ఞానం vs మనుష్య జ్ఞానం: లోక జ్ఞానం పాపం వైపు నడిపిస్తే, క్రీస్తు జ్ఞానం పరిశుద్ధత వైపు నడిపిస్తుందన్నారు.దేవుని సన్నిధి: దేవుని సహవాసం నుండి దూరమవ్వడం ఆత్మీయ మరణంతో సమానమని హెచ్చరించారు.సంఘానుభవం: విశ్వాసులు చిన్న చిన్న కారణాలతో సంఘాలకు దూరం కాకుండా, ఆత్మీయ కుటుంబంలా కలిసి ఉండాలని సూచించారు.స్థిరమైన విశ్వాసం కలిగి ఉండాలినేటి కాలంలో విశ్వాసులు చిన్న విషయాలకే సేవకులపై లేదా తోటి విశ్వాసులపై అలిగి సంఘాలు మారుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని పాస్టర్ జాన్ వెస్లీ హితవు పలికారు. ఒకే మందిరంలో స్థిరంగా ఉంటూ ఆత్మీయంగా ఎదగాలని కోరారుఅంగరంగ వైభవంగా ఏర్పా ట్లు కానూరులో సేవ అందిస్తున్న పాస్టర్ బొమ్మిడి రమేష్ బాబు, కార్యక్రమ కన్వీనర్ జి. రమేష్, మరియు దైవజనురాలు జి. విజయమ్మ ఈ సభలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిం చారు. సభలకు హాజరైన భక్తులందరికీ నిర్వాహ కులు ప్రేమ విందు (భోజన సౌకర్యం) ఏర్పాటు చేశారు. స్థానిక గ్రామస్థులు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొని సభను దిగ్విజయం చేశారు.





# కూటమి ప్రభుత్వం రైతులకు అనునిత్యం మేలు చేస్తోంది

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**పిట్టల్లంకలో 680 మంది రైతులకు పాస్ బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**కోడూరు మండలంలో షరతులు గల పట్టా భూములు 9594.65 ఎకరాలకు విముక్తి**

అవనిగడ్డ / కోడూరు ప్రజాభూమి ప్రతినిధి

కూటమి ప్రభుత్వం రైతులకు అనునిత్యం మేలు చేస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం కోడూరు మండలం పిట్టల్లంకలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో 680 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా విచ్చేసి పాస్ బుక్స్ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వ ముఖ్యమంత్రి పాస్ పుస్తకాలు, సరిహద్దు రాళ్లపై విచిత్రంగా, ఏనాడూ లేనివి ధంగా తన ఫోటోలు వేసుకోవటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారన్నారు. ల్యాండ్ టైటి లింగ్ యాక్ట్ పేరుతో మరింతగా గత ప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురి చేసిందన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయటమే కాకుండా, గత ముఖ్యమంత్రి ఫోటోలతో ఉన్న పాస్ పుస్తకాల స్థానంలో ప్రభుత్వ అధికారిక రాజముద్రతో నూతన పాస్ పుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు తన పాస్ బుక్ వివరాలు సరిచూసుకుని, విస్తీర్ణంతో సహా అన్ని వివరాలు సరిగ్గానే ఉన్నట్లు రైతు నిర్ధారణ చేసిన తరువాతే పాస్ బుక్ ముద్రించి ఇస్తున్న అత్యంత పారదర్శక ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వం అని తెలిపారు. గత ప్రభుత్వం 22-ఏ పేరుతో తమ అనుకూలురకు మేలు, వ్యతిరేకులను ఇబ్బంది పెట్టేలా తీసుకున్న నిర్ణయాలపై వెల్లువలా వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం 22-ఏ భూములకు సక్రమంగా విముక్తి కలిగించిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో కోడూరు మండలంలో 9594.65 ఎకరాలకు విముక్తి లభించిందన్నారు. సాగునీరు, యూరియా నుంచి ధాన్యం సొమ్ము చెల్లింపుల వరకూ, పాస్ పుస్తకాలు, షరతులు గల పట్టాల వరకూ రైతుల ప్రతి అవసరాన్ని కూటమి ప్రభుత్వం సకాలంలో తీర్చుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మంజూరు చేసిన నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. త్వరలో ప్రధాన రహదారి అభివృద్ధి చేస్తామన్నారు. అనతికాలంలో నియోజకవర్గంలో అన్ని ప్రధాన రహదారులు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**త్రాగునీరు, డ్రైనేజీపై దృష్టి పెట్టాలి:**

గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు విధులు నిర్వహించినంత కాలం గ్రామంలో తమ ముద్ర కనిపించేలా అభివృద్ధి పనుల జాబితా తయారు చేస్తే వాటి అమలుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. గ్రామాల్లో ప్రధానంగా డ్రైనేజీలు, త్రాగునీటి వసతిపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంటేశ్వరరావు, ఇంచార్జి తహసీల్దార్ జే.సౌజన్య కిరణ్మయి, గ్రామ ప్రత్యేక అధికారిణి ఆర్.నాగ రేవతి, పీఏసీఎస్ చైర్మన్ మర్రె గంగయ్య, దేవస్థానం చైర్మన్ బండే కొండల రావు, మాజీ సర్పంచులు కనగాల వెంకటేశ్వరరావు, బడే నాగరాజు, చింతా కాంబాబు, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, నాయకులు బడే వీర వెంకట్రావు, సొసైటీ పర్సన్ గాదె భాస్కరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, ఆర్ఐ శివనాగ ప్రసాద్, రీ-సర్వే డీటీ ఎన్.పద్మప్రియ, వీఆర్ఓ వడుగు గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి కడవకొల్లు సుధీర్, సర్వేయర్లు బండ్రెడ్డి చిరువర్ధన్, కర్రా శ్రీనివాస్ పాల్గొన్నారు.





# లబ్ధిదారుల సొమ్మును కొల్లగొడితే ఊరుకోం పేర్ని నాని హెచ్చరిక

**జగనన్న ఇళ్ల ఐరన్ తరలింపుపై మాజీ మంత్రి ధ్వజం**

**అక్రమాలపై ఏసీబీ, హైకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటన**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

పేదల సొంతింటి కలను నిర్వీర్యం చేసేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ కృష్ణజిల్లా అధ్యక్షుడు పేర్ని నాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం మచిలీపట్నంలోని నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న కాలనీల లబ్ధిదారులకు అందజేయాల్సిన ఐరన్, ఇసుక అక్రమ తరలింపుపై అధికారుల తీరును ఆయన తూర్పారబట్టారు.నిబంధనలకు విరుద్ధంగా ఐరన్ తరలింపుమచిలీపట్నం మార్కెట్ యార్డ్ నుండి ఇతర జిల్లాలకు ఐరన్‌ను తరలించడంపై నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణ శాఖ ఎండి నుండి ఎటువంటి రాతపూర్వక ఆదేశాలు లేకుండా, కేవలం మౌఖిక ఆదేశాలతో జిల్లా అధికారులు ఐరన్ ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. ఓరల్ ఇన్స్ట్రక్షన్స్ ద్వారా పీడీ ఏ ప్రాతిపదికన ఈ నిర్ణయం తీసుకున్నారో సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.500 టిప్పర్ల ఇసుక ఏమైంది? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మచిలీపట్నం ప్రాంతంలో సేకరించిన ఇసుక మాయమైందని నాని ఆరోపించారు.కొండపల్లి ఎస్టేట్, మిడ్ ల్యాండ్, మార్కెట్ యార్డ్‌లలో నిల్వ ఉంచిన సుమారు 500 టిప్పర్ల గండ్ర ఇసుకను ఎవరి స్వార్థం కోసం తరలించారో నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు.లబ్ధిదారుల అకౌంట్లను బ్లాక్ చేసి, వారు ఇల్లు కట్టుకోకుండా అడ్డంకులు సృష్టిస్తూనే, మరోవైపు వారికి చెందాల్సిన సామా గ్రిని దొంగతనంగా తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయపోరాటానికి సిద్ధంగృహ నిర్మాణ శాఖలో జరుగుతున్న ఈ దోపిడీపై తాము రాజీలేని పోరాటం చేస్తామని పేర్ని నాని ప్రకటిం చారు. త్వరలోనే ఏసీబీ డీజీపీని కలిసి అధికారుల అక్రమాలపై ఫిర్యాదు చేస్తాం. అక్కడ న్యాయం జరగని పక్షంలో హైకోర్టును ఆశ్రయించడానికైనా వెనుకాడం. పేదల ఇళ్ల కోసం కేటాయించిన సిమెంట్, ఐరన్, ఇసుక దుర్వినియోగంపై లెక్క తేలుస్తాం.అధికారులకు హెచ్చరికఅక్రమాలకు సహకరిస్తున్న అధికారులు భవిష్యత్తులో గడ్డు పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని నాని హెచ్చరించారు. మంత్రి కొల్లు రవీంద్ర ఒకవైపు ఇళ్లు కట్టుకోకపోతే స్థలాలు స్వాధీనం చేసుకుంటామని చెబుతూ, మరోవైపు లబ్ధిదారులకు అందాల్సిన సామాగ్రిని పక్కదారి పట్టించడం దారుణమని దుయ్యబట్టారు. ఈ మీడియా సమావేశంలో రూరల్ పార్టీ అధ్యక్షులు మట్ట నాంచారయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఫలితాల స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి



**భావదేవరపల్లి జడ్పీ హైస్కూలులో పదవ తరగతి టాపర్లకు**

**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సత్కారం**

అవనిగడ్డ / నాగాయలంక ప్రజాభూమి ప్రతినిధి

ఉత్తమ ఫలితాలు సాధించిన స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నాగాయలంక మండలం భావదేవరపల్లి జడ్పీ హైస్కూలులో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను సత్కరించారు. మలిశెట్టి జాహ్నవి (583 మార్కులు), పెద్ది రమ్య శ్రీవల్లి (565 మార్కులు), భోగాది భార్గవి (561 మార్కులు)లను వారి తల్లిదండ్రుల సమక్షంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ పాఠశాల టెన్త్ విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత సాధిం చటం ఆదర్శనీయమన్నారు. కఠోర దీక్ష, పట్టుదలతో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఇంకొల్లు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ముగ్గురిలో ఒకరు 500లకు పైగా మార్కులు సాధించినట్లు చెప్పారు. మొత్తం 38 మంది విద్యార్థుల్లో 34 మంది ప్రథమ శ్రేణిలో పాస్ అయినట్లు తెలిపారు. జాహ్నవి 583 మార్కులతో మండలం సెకండ్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయనను కూడా ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# సుమేయిరా ఘనత పదవ తరగతి ఫలితాల్లో 595 మార్కులతో ప్రభంజనం

**గొడుగుపేటలో హర్షాతిరేకాలు.. విద్యార్థినిని సన్మానించిన మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక గొడుగుపేటకు చెందిన ఇబ్రహీం మనవరాలు సుమేయిరా పదవ తరగతి ఫలితాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచారు. శ్రీ చైతన్య పాఠశాలలో విద్యనభ్యసించిన ఆమె, తాజా ఫలితాల్లో 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించి రికార్డు సృష్టించారు.ఈ సందర్భంగా ఆమె నివాసంలో మంత్రి కొల్లు రవీంద్ర సుమేయిరాను ప్రత్యేకంగా కలిసి, శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. సామాన్య కుటుంబం నుండి వచ్చి ఇంతటి గొప్ప మార్కులు సాధించడం అభినందనీయమని, సుమేయిరా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి పట్టణానికి పేరు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొని సుమేయిరాకు శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు భరోసా.. అనారోగ్య బాధితులను కుటుంబాలను పరామర్శించిన కొల్లు రవీంద్ర

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



బందరు పట్టణంలోని వివిధ డివిజన్లలో కొల్లు రవీంద్ర పర్యటించి పలువురు బాధితులను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.నాగేశ్వరరావు మృతి పట్ల దిగ్భ్రాంతి13వ డివిజన్, రామానాయుడు పేటకు చెందిన బరిగల నాగేశ్వరరావు ఆకస్మిక మరణం పట్ల కొల్లు రవీంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు గృహాన్ని సందర్శించిన మంత్రి ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి ధైర్యం చెప్పారు. పార్టీ మరియు వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.శంషాద్ బేగం ఆరోగ్య పరిస్థితిపై ఆరాఅనంతరం, 35వ డివిజన్ ఇన్చార్జ్ అమీర్ సతీమణి శంషాద్ బేగంను కొల్లు రవీంద్ర పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను కలిసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అల్లాహ్ కృపతో ఆమె త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ఆయా డివిజన్ల ప్రముఖులు పాల్గొన్నారు.

# కేరళలో కాంగ్రెస్ కూటమి అఖండ విజయం పట్టాభి భవన్‌లో సంబరాలు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో, ముఖ్యంగా కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి అఖండ విజయం సాధించిన సంద ర్భంగా కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవన్లో పండుగ వాతావరణం నెలకొంది. జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి మిఠాయిలు పంపిణీ చేసి, టపాసులు కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.ప్రజాస్వామ్య విజయం నాయకుల ఉల్లాసంఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కేరళ విజయ ప్రాముఖ్యతను వివరించారుకొడమంచిలి చంద్రశేఖర్ (జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ) కేరళలో లభించిన ఈ అద్భుత విజయం కేవలం ఒక పార్టీ విజయం కాదని, ఇది నిజమైన ప్రజాస్వామ్య విజయం అని కొనియాడారు. ప్రజలు కాంగ్రెస్ విధానాలపై నమ్మకం ఉంచారని ఆయన తెలిపారు.చిలిపాటి ప్రసాద్ కేరళ ప్రజలు నీతికి, నిజాయితీకి, నిబద్ధతకు పట్టం కట్టారని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో కేరళ ఓటర్లు ముందున్నారని పేర్కొన్నారు.నల్లబోలు కుమారి (పిసిసి డెలిగేట్) ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో రాబోయే అనేక విజయాలకు ఒక శుభ సూచిక అని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పునర్వైభవం ఇక్కడి నుంచే మొదలవుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ విజయోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లబోలు సామ్యూల్, ప్రసాద్ చౌదరి, జవహర్, అబ్దుల్ జవానీ, గరికిపాటి శంకర్, వసంత నందిని మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ శ్రేణుల నినాదాలతో పట్టాభి భవన్ ప్రాంగణం మారుమోగింది.



### మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి




**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలోని హీల్ ప్యారడైజ్ పాఠశాలలో నిర్వహించిన మాదక ద్రవ్యాల నిరోధక అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఈగల్ ప్రధాన అధికారి ఆకే రవికృష్ణ యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల వంటి వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కౌమార దశలో చెడు అలవాట్లకు లోను కాకుండా పుస్తక పఠనం, క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. విజయం సాధించాలంటే గట్టి సంకల్పం అవసరమని, లక్ష్య సాధనలో నిరంతర కృషి చేయాలని అన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని కలలు కనడం మాత్రమే కాక వాటిని ఆచరణలో పెట్టి విజయాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పోలీసు అధికారులు, పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### 12వ పీఆర్సీ వెంటనే ప్రకటించాలి

**- చింతామోహన్ డిమాండ్**




**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీని తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత 8 సంవత్సరాలుగా పీఆర్సీ ఇవ్వకపోవడం వల్ల సుమారు 6 లక్షల మంది ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ కుటుంబ అవసరాలు తీర్చుకోలేక అప్పులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మే నెలాఖరులోపు సుమారు 30 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వైసీపీ, టీడీపీ పార్టీలు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని విమర్శించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడుపై కూడా విమర్శలు చేస్తూ, అమరావతి అభివృద్ధిపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ం

### 8వ తేదీ నుంచి ఉదయం మాత్రమే మంచినీటి సరఫరా

**-మున్సిపల్ కమిషనర్ విజయ సారధి వెల్లడి**

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో ఈ నెల 8వ తేదీ నుంచి ఉదయం పూట 6 గంటల నుంచి 7 గంటల వరకు ఒక గంట మాత్రమే మంచినీటి సరఫరా జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ బి విజయసారథి తెలిపారు. ఈ నెలాఖరు వరకు మాత్రమే ఒంటి పూట మంచినీటి సరఫరాఉంటుంది అని ఆయన తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన చాంబర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయం తెలియజేశారు. నిడద వోలు -నరసాపురం కాలువపై నాగరాజు పేట వద్ద వంతెన నిర్మాణం జరగడం వల్ల నిర్మాణ పనులకు అంతరాయంకలుగ కుండా కాలువ ఆరగట్టడం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి మంత్రి నిమ్మల రామానాయుడు మంజూరు చేయించిన రూ. 119 కోట్లు నిధు లు తో పైప్ లైన్ ద్వారా విజ్జేశ్వరం నుంచి నేరుగా మంచినీరు సరఫరా జరుగు తుందని తెలిపా రు. దీనికోసం టెండర్లు ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. కావున పట్టణ ప్రజలు ఉద యం పూట సరఫరా చేసే మంచినీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని కమిషనర్ విజయ సారధి కోరారు.

### లక్ష్మీ నారాయణుడిగా శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణ స్వామి అలంకరణ

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



పాలకొల్లు దివ్యనగరం లో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణ స్వామి వారి సన్నిధిలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రమూడవ రోజున ఆలయ అర్చకులు శ్రీమాన్ కరి పవన్ స్వామి శ్రీస్వామివారిని లక్ష్మీ నారాయణుడిగా సర్వాంగసుందరంగా అలంకరించి నారు. మంగళవారం ఉదయం స్వామి వారు గరుడ వాహనం పై పుర వీధులలో ఊరేగుతూ భక్తులుకి దర్శనం ఇచ్చినారు. .ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ గారు ట్రస్టు బోర్డు చైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు,ఉత్సవ కైంకర్యపరులు శ్రీ బంగారు కృష్ణబాబు దంపతులు, రేపాక అంజన్ నిఖిల్ దంపతులు, బాలనాగు రామారావు దంపతులు మరియు బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు నున్న కోటి, మాజెటి రాంబాబు, దాసరి నగేష్, రేపాక సుబ్బారావు ఏర్పాట్లు చేశారు.

### చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రస్నా చలివేంద్రం ప్రారంభం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకొల్లు రైల్వే గేట్ వద్ద రస్నా చలివేంద్రం మంగళవారం ప్రారంభించబడింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి వెంకట నరసింహారావు (బాబు) విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ చవాకుల సూర్య నరేష్ బాబు , కొట్టు భాస్కర్ రావు , గంట నాగరాజు , నారిన ప్రతాప్ రామానాయుడు , యర్రంశెట్టి వెంకటరత్నం ,దేవర పల్లి చక్రవర్తి , బోనం మునుసుబు, కోలాటి పెద్ది రాజు , సలాది సత్యనారాయణ మూర్తి , మండల పెద్ద సత్యనారాయణ, రాయి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.




కొక్కెరపాడు-2లో రూ. 15 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి

## శంకుస్థాపన చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

### నాలుగు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం.

**ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.**



పేదలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి ముంగిటే నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం పెదపాడు మండలం కొక్కెరపాడు-2 గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ విలేజ్ హెల్త్ క్లినిక్ అందుబాటులోకి రావడం ద్వారా చిన్నపాటి అనారోగ్య సమస్యలకు గ్రామంలోనే చికిత్స పొందే అవకాశం కలుగుతుందని, తద్వారా ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, రాబోయే నాలుగు నెలల కాలంలోనే ఈ హెల్త్ క్లినిక్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే పరమావధిగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తూ కూడా ప్రజలకు అండగా నిలుస్తూ సుపరిపాలనలో అడుగులు వేస్తున్నామని, ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గారపాటి రామసీత, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొప్పన సుధా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్, జిల్లా కమిటీ సభ్యురాలు, గుడిపూడి రేవతి, మండల తహసిల్దార్ కృష్ణ జ్యోతి, ఎంపీడీవో అమీలుజామ, వట్లూరు సొసైటీ చైర్మన్ కొమ్మన లక్ష్మణ్ మోహన్ (బుడ్డియ్య ), చంటి బాబు, మండల పార్టీ అధ్యక్షులు మరడాని రవి, సెక్రటరీ వేగుంట సురేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ ముళ్ళపూడి సాంబశివరావు, సహా పలువురు కూటమి నాయకులు మండల పార్టీల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, సొసైటీల చైర్మన్లు , వైద్య ఆరోగ్య శాఖ సహా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## నిర్మాణం పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ల వద్ద జీఎస్టీ వసూళ్లపై దృష్టి కేంద్రీకరించాలి.

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**



జిల్లాలో జీఎస్టీ వసూళ్లకు గాను వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, తదితరుల వివరాలు వెంటనే వాణిజ్య శాఖ అధికారులకు అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల కాంట్రాక్టర్ల నుండి జిఎస్టి వసూళ్లపై వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు తో కలిసి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో మంగళవారం కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, తదితరుల నుండి జిఎస్టి వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా జిల్లాలో 226 కోట్ల రూపాయల విలువైన రహదారి, భవనాల నిర్మాణం, తదితర పనులు చేపట్టారని, అదేవిధంగా రహదారులు, భవనాలు శాఖ, ఇరిగేషన్, గృహనిర్మాణం తదితర శాఖల ద్వారా కోట్లాది రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు, ఇతర ఇరిగేషన్ పనులు చేపట్టే సదరు కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయలు అందిస్తున్నామని, సదరు చెల్లింపులకు సంబంధించి జిఎస్టి పన్నుల వసూలు చేసేందుకు సంబంధిత పనుల నిధుల చెల్లింపుల వివరాలను వాణిజ్యపన్నుల శాఖల అధికారులకు వెంటనే సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిలాల్లో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మత్తు పనులు, వసతిగృహాలకు వివిధ సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు, అదే విధంగా ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్ల నుండి టీడీఎస్ వసూలు చేసి సంబంధించి వివరాలను వాణిజ్య పన్నుల శాఖాధికారులకు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అధికారులు కాంట్రాక్టర్లు చేపట్టిన పనులకు సంబంధించి కేటాయించిన నిధులు, చెల్లించిన బిల్లుల మొత్తాలను పరిశీలించి నిబంధనల మేరకు జీఎస్టీ వసూలు చేయాలనీ వాణిజ్యపన్నుల శాఖల అధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ, వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ.ఎస్., ఆర్ అండ్ బి, , ఎస్ఈ లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ధర్మారావు ఫౌండేషన్ సాయం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన మూడు కుటుంబాలకు మంగళవారం ధర్మారావు ఫౌండేషన్ ద్వారా సాయం అందించారు. అగ్నిప్రమాదంలో వెదుళ్ళపాలెం కు చెందిన ఆరేపల్లి గణేష్, కర్ణ భక్తుల వీధిలో కాసా కోట గణపతి, కాసా కోట బసవయ్య లకు చెందిన ఇళ్ళు దగ్ధమయ్యాయి. నిరాశ్రయులైన ఈ కుటుంబాలకు మంత్రి నిమ్మల రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ద్వారా 26 కేజీలు చొప్పున బియ్యం బస్తా, నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి , దుస్తులను అందించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఏ ఏం సి చైర్మన్ కోడి విజయ భాస్కర్, ఎంపీటీసీ ఆకుల ధనలక్ష్మి, పాముల రజిని కుమార్, పెనుమత్స సత్యనారాయణ రాజు, కుడక కోటేశ్వరరావు, ఆకుల చిన్న, ఆదూరి శ్రీనివాస్, నెక్కంటి దుర్గారావు, చాగంటి అన్నవరం, కలిదిండి రామచంద్ర రాజు, అందే కోటి వీరభద్రం, పీతల శీను, గుగ్గిలపు రామకృష్ణ, మేడిశెట్టి కేశవ్, కొలుకులూరి జయప్రకాశ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జూన్ 1 నుంచి సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రారంభం

**-ఏపీ రవాణా రంగంలో కొత్త దశ**



**ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్నం**

విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపీ డా. సి.ఎం. రమేష్ హర్షం వ్యక్తం చేస్తూ, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిన చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చొరవతో ఈ నిర్ణయం సాధ్యమైందని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల విభజన చట్ట హామీ కార్యరూపం దాల్చిందన్నారు. జూన్ 1 నుంచి ఈ జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానుండగా, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త మార్గాలు, అదనపు రైళ్లు, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. విశాఖపట్నం దేశంలో ప్రముఖ రైల్వే హబ్‌గా ఎదగడానికి ఇది కీలకమని అభిప్రాయపడ్డారు.

## నాబార్డు క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### 2026-27 సంవత్సరానికి రూ.5.11 లక్షల కోట్ల రుణ ప్రణాళిక

**ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి**



నాబార్డు క్రెడిట్ ప్లాన్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. 2026-27 సంవత్సరానికి గాను రూ.5.11 లక్షల కోట్ల రుణ ప్రణాళికతో నాబార్డు అంచనాలు రూపొందించింది. రుణ ప్రణాళిక గత ఏడాది రూ.4.24 లక్షల కోట్లు ఉండగా... ఈ ఏడాది 20 శాతం పెంచి రూ.5,11,491 కోట్లతో ప్రాథమిక రంగానికి రుణ ప్రణాళిక ప్రకటించింది. సాగుకు మొత్తం రూ.2.55 లక్షల కోట్లు కేటాయించింది. ఇందులో పంట రుణాలు రూ.1.66 లక్షల కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.34,972 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణకు రూ.8,265 కోట్లు, ఫిషరీస్‌కు రూ.21,098 కోట్లు, హార్టికల్చర్‌కు రూ.11,961 కోట్లు కేటాయించింది. హార్టికల్చర్‌లో రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు రూ.5,313 కోట్లు కేటాయించారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.9,957 కోట్లు, అనుబంధ కార్యకలాపాలకు రూ.12,687 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేసింది. అలాగే ఎంఎస్ఎంఈ లకు రూ.1.64 లక్షల కోట్లు చొప్పున కేటాయించింది.

**హార్టికల్చర్‌కు అండగా నిలవండి**

నాబార్డు క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఆలోచనలకు మద్దతుగా ఉండాలని బ్యాంకులు, నాబార్డ్ ప్రతినిధులను సీఎం కోరారు. ఈ సందర్భంగా హార్టికల్చర్‌లో ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ఏడాదికి 450 లక్షల మెట్రికల్ టన్నుల హార్టికల్చర్ ఉత్పత్తులు రాష్ట్రం సాధించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో వ్యవసాయం అందులోనూ... హార్టికల్చర్, ఆక్వాకల్చర్ కీలక పాత్ర పోషిస్తున్నాయని సీఎం అన్నారు. దీనికి అవసరమైన పూర్తి సహకారాన్ని బ్యాంకులు, నాబార్డ్ అందించాలని సీఎం కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డు సీజీఎం ఎం.ఆర్. గోపాల్, జీఎం కెవిఎస్ ప్రసాద్, కెనారా, ఎస్బీఐ, ఎస్ఎల్‌బిసి, ఏపీజీబీ, ఏపీసీవోబీ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

### విశాఖ రైల్వే జోన్ గెజిట్‌పై బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి హర్షం

**ప్రజాభూమి ప్రతినిధి-కదిరి**

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు లివిఎస్. విష్ణువర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ ప్రజల దశాబ్దాల కల సాకారమైన శుభతరుణమిదని ఆయన కొనియాడారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. 2026 జూన్ 1వ తేదీ నుంచి జోన్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని కేంద్రం స్పష్టమైన గడువు విధించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.

**రాష్ట్ర పురోభివృద్ధికి మైలురాయి:**

విజయవాడ, గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లను ఈ జోన్ పరిధిలోకి తీసుకురావడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాలు విప్లవాత్మకంగా మారుతాయని విష్ణువర్ధన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. "విభజన హామీల అమలులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందనడానికి ఈ గెజిట్ నోటిఫికేషనే నిదర్శనం. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ రావడం వల్ల ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ, కోస్తా ప్రాంతాలకు కొత్త రైళ్లు, మెరుగైన రవాణా సదుపాయాలు అందుతాయి" అని ఆయన ఉద్ఘాటించారు. రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ఏపీ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. జోన్ ఏర్పాటుతో స్థానికంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పారిశ్రామికంగా రాష్ట్రం మరింత పురోగమిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## లస్కర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

- 33 మంది లస్కర్లకు రూ.10 లక్షల భీమా పత్రాలు.
- మంత్రి వాసంశెట్టి సుభాష్

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.**

గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ తన సొంత నిధులతో రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన 33 మంది అవుట్‌సోర్సింగ్ లస్కర్లకు రూ.10 లక్షల ప్రమాద భీమా పత్రాలను అందజేశారు. ఈ పత్రాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన పార్టీ రామచంద్రపురం నియోజకవర్గ ఇంచార్జీ పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రైతులు, ప్రజల శ్రేయస్సు కోసం రేయింబవళ్లు కష్టపడే లస్కర్ల సంక్షేమం కోసం మురాలశెట్టి సునీల్ కుమార్ స్వచ్ఛందంగా తన సొంత నిధులను వెచ్చించి ప్రమాద భీమా కల్పించడం అభినందనీయమని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం లస్కర్ల సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా తీసుకుని, వారి జీతాలను ఒకేసారి రూ.6,500 పెంచిందని తెలిపారు. లస్కర్లందరూ ఈ-శ్రం పోర్టల్‌లో నమోదు చేసుకుని, ప్రభుత్వం అందించే ప్రమాద భీమా వంటి పథకాల లబ్ధి పొందాలని సూచించారు. గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ రైతులకు నీరు అందించే కీలక బాధ్యతలు నిర్వహించే లస్కర్లకు భద్రత అత్యంత అవసరమని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ ప్రమాద భీమా పథకాన్ని సొంతంగా అమలు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా లస్కర్ల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, గోదావరి తూర్పు డెల్టా డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, ఉండవల్లి శివ, చవ్వాకుల నారాయణమూర్తి, కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, డీసిలు లఖాని కృష్ణ చైతన్య, పేపకాయల నారాయణరావు , విజయగోపాలరాజు , సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి, సానా శ్రీనివాస ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# యార్డులో సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి




- పుంత రోడ్ల నిర్మాణానికి పూనుకోవాలి
- కొత్తపేట మార్కెట్ కమిటీ సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రావులపాలెం అరటి మార్కెట్ యార్డు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం ఆయన రావులపాలెం అరటి మార్కెట్ యార్డు ను సందర్శించారు. ముందుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం యార్డులో సమస్యలను పరిశీలించారు. రైతు బజార్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. తదుపరి కొత్తపేట మార్కెట్ కమిటీ సమావేశంలో జిల్లా అధికారి ఏ డి ఏ విశాలాక్షి, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు, వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు మరియు పాలకమండలి సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీ కార్యవర్గం రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. పుంత రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. రావులపాలెం మార్కెట్ యార్డ్ అత్యంత కీలకమైన యార్డ్ అన్నారు. అరటి మార్కెట్ అంటేనే ఏ రోజు వ్యాపారం ఆరోజు జరిగిపోవాలన్నారు. రైతులు, సైకిల్ వెండర్లు, ఎగుమతి దారులు,ఎక్కడెక్కడ నుంచో వ్యాపారస్తులు వస్తారన్నారు. రోజుకి 40, 50 లారీలు లోడై అనేక ప్రాంతాలకు ఎగుమతి అవుతాయన్నారు. 35 ఏళ్ల క్రితం అంతా దళారుల రాజ్యమే ఉండేదన్నారు. ధర దళారులు చెప్పిన రేటుకే కొనాలి, వాళ్ళ అమ్మమన్న రేటుకే అమ్మాలి, రైతులను కొట్టిన సందర్భాలు సైతం ఉన్నాయన్నారు. రైతుల మేలు కోసం అటువంటి సందర్భంలో యార్డు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం యార్డులో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, శానిటేషన్ బాగుండడం లేదన్న మాటలు వినబడుతున్నాయన్నారు. సమస్యలన్నింటినీ పరిష్కరించి మార్కెట్ యార్డును అభివృద్ధి పరచాలన్నారు. రైతు బజారు నిర్మించి, బాగా అభివృద్ధి చేయాలన్నారు. కూరగాయలు పంటకు మన ప్రాంతంలో ఎప్పుడూ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, కూరగాయలు ఎక్కువగా పండించడం వల్ల రైతులకు ఆదాయం వస్తుందన్నారు. రైతులకు సైతం డిమాండ్ ఉన్న కూరగాయల పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు.

# ఫలించిన చంద్రబాబు కృషి

### రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ విశాఖ రైల్వే జోన్ – ఎమ్మెల్యే బండారు



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతర కృషి, పట్టుదలతో రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నమైన విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ సాకారమైందన్నారు. 2026 జూన్ 1 నుంచి విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ (సౌత్ కోస్ట్ రైల్వే జోన్) పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించబోతున్నట్లు, ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి సౌత్ సెంట్రల్ రైల్వే జోన్, సికింద్రాబాద్ తెలంగాణ రాష్ట్రానికి వెళ్లిపోవడంతో నవ్యాంధ్రప్రదేశ్ కు రైల్వే జోన్ లేకుండా పోయిందని, రాష్ట్రానికి రైల్వే జోన్ కావాలని రాష్ట్ర విభజన జరిగిన నాటినుండి రైల్వే జోన్ కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే ఉన్నారన్నారు. ఆ కల ఎట్టకేలకు నెరవేరబోతుందని, ప్రస్తుతం వీఎంఆర్డీఏ డెక్లో తాత్కాలికంగా జీఎం కార్యాలయం ఏర్పాటు చేయగా, ఆరిలోవలో శాశ్వత కార్యాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుండటం చంద్రబాబు చొరవతో పెండింగ్లో ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోవడంతో, ఆంధ్రప్రదేశ్ కు సొంత రైల్వే జోన్ కల నెరవేరినట్లయిందన్నారు.

# ఆత్రేయపురం పీహెచ్‌సీలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం

### టీబీ నిర్మూలన దిశగా ముందడుగు



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ప్రజల్లో క్షయవ్యాధి (టీబీ)పై అవగాహన పెంపొందించడం, ముందస్తు గుర్తింపు ద్వారా నివారణ చర్యలు చేపట్టడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆధునిక సాంకేతికతతో కూడిన హ్యాండ్ మొబైల్ ఎక్స్‌రే పరికరాన్ని ఉపయోగించి అనుమానిత రోగులకు ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి, తక్షణ నివేదికలను అందజేశారు. అదేవిధంగా రక్తంలో చక్కెర స్థాయిలు (షుగర్), రక్తపోటు (బీపీ) పరీక్షలు నిర్వహించి, సంబంధిత వ్యాధులపై వైద్యులు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ శిబిరంలో సుమారు 100 మంది ప్రజలు పాల్గొని పరీక్షలు చేయించు కున్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఖులు డాక్టర్ పి. సౌమ్య, డాక్టర్ హైమశ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టి. అరుణ కుమా రి, వైద్య సిబ్బంది ఎం.టి.వి.ఎన్. మూర్తి, ఎస్‌టిఎస్ వి. శ్రీనివాస్, డిపిఎస్ ఎం శ్రీనివా సరావు, ఏఎన్ఎంలు దివ్యజ్యోతి, స్వాతి, అలాగే ఆశా కార్యకర్తలు సత్య, ధన, రేవతి, పుష్ప పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి

### మంత్రి వాసంశెట్టి సుభాష్



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 19 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.19.9 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, శెట్టి బలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కష్టకాలంలో ఆదుకునే ఆపన్నహస్తమని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం గొప్ప భరోసానిచ్చే చర్యగా మంత్రి సుభాష్ అభివర్ణించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అరుహులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : ఎమ్మెల్యే ముప్పిడి



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొవ్వూరు టౌన్, కొవ్వూరు గ్రామీణ, చాగల్లు మరియు తాళ్లపూడి మండలాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 35,35,222 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి మధ్యవర్తులు లేకుండా, పారదర్శకంగా ప్రభుత్వ సహాయం అందుతోందని ఆయన తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం పని చేస్తోందని, ఆపదలో ఉన్న వారికి భరోసా కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు. పేదల వైద్య ఖర్చులు, ఇతర అత్యవసర అవసరాల కోసం నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మద్దిపట్ల శివరామ కృష్ణ, నాదేళ్ల శ్రీరామ్, టీవీ రామరావు, అల్లూరి విక్రమాదిత్య, బేతిన నారాయణ, కాకర్ల సత్యేంద్ర ప్రసాద్, కూచిపూడి గణపతి కృష్ణ, కళాధర్ చక్రవర్తి, సుంకర సత్తిబాబు, పెదపాటి కృష్ణ మోహన్, ఉప్పులూరి చిరంజీవిలతో పాటు వివిధ మండలాల, గ్రామ కమిటీల సభ్యులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సురక్షితంగా స్వగ్రామానికి చేర్చిన జిల్లా యంత్రాంగం

### ఖతార్‌లో చిక్కుకున్న కోనసీమ మహిళ సురక్షితం: జిల్లా కలెక్టర్ చొరవతో స్వదేశానికి 'దుర్గ'



ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

ఉపాధి కోసం ఖతార్ దేశం వెళ్లి అక్కడ తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్న కోనసీమ జిల్లాకు చెందిన మహిళ, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ప్రత్యేక చొరవతో సురక్షితంగా మంగళవారం భారతదేశానికి చేరుకున్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం, కొమరాడ గ్రామానికి చెందిన డి. కనకదుర్గ అమలాపురానికి చెందిన ఏజెంట్ ఎ. శ్రీనివాసరావు ద్వారా నవం బర్ 2024లో ఖతార్ వెళ్లారు. అక్కడ ఒక ఇంట్లో పనికి చేరిన ఆమెకు చేదు అనుభవాలు ఎదురయ్యాయి. ఖతార్ సదరు ఇంటి యజమాని భార్యాభర్తల గొడవల కారణంగా దుర్గను తీవ్రంగా వేధించడమే కాకుండా, కనీసం సరైన ఆహారం కూడా పెట్ట కుండా ఇబ్బందులకు గురిచేశారు. ఐదు నెలల పాటు నరకయాతన అనుభవించిన దుర్గ, ఆ బాధలు భరించలేక అక్కడి నుండి తప్పించుకుని తనను పంపిన ఆఫీసుకు చేరుకున్నారు. అక్కడ కూడా ఆమె పరిస్థితి మెరుగుపడ లేదు. వేర్వేరు ఇళ్లలో పది రోజులు, వారం రోజులు చొప్పున పనిచేయిస్తూ, ఎటువంటి జీతం ఇవ్వకుండా ఆమెను మానసిక, శారీరక వేధింపులకు గురిచేశారు. దీనితో ఆమె ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది.బాధితురాలు తన భర్త నాగరాజుకు ఫోన్ చేసి తన గోడు వెళ్లబోసుకోగా, ఆయన జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ను ఆశ్రయించారు. విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, బాధితురాలిని రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక వలసదారుల కేంద్రాన్ని ఆదేశించా రు.కేంద్ర సమన్వయ అధికారి గోళ్ళ రమేష్ ఆధ్వర్యంలోని బృందం వెంటనే రంగంలోకి దిగి, సంబంధిత ఏజెంట్‌తో మాట్లాడి చట్టపరమైన ఒత్తిడి తీసుకువ చ్చారు. ఫలితంగా కనకదుర్గను సురక్షితంగా రప్పించగలిగారు. తమ కష్టకాలంలో అండగా నిలిచి, భార్యను సురక్షితంగా దేశానికి తీసుకువచ్చినందుకు కనక దుర్గ కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ , కె.సి.ఎం బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విదేశాలకు వెళ్లే వారు అధికారిక గుర్తింపు పొందిన ఏజెంట్ల ద్వారానే వెళ్లాలని, ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.. ఈ కార్య క్రమంలో కడియాల సత్తిబాబు, షేక్ బీబి సఫియా తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్‌లో స్టేట్ ర్యాంకులు సాధించిన మోడరన్ విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

మంగళవారం ప్రకటించిన పాలిసెట్ ఫలితాలలో మోడరన్ కోచింగ్ సెల్ విద్యార్థులు అత్యుత్తమ స్టేట్ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ ఎన్. ప్రశంస స్టేట్ 433 ర్యాంక్, డి చిన్నారి స్టేట్ 997వ ర్యాంకు, ఆర్. తేజ ఐశ్వర్య స్టేట్ 1371 ర్యాంకు, ఆర్.దివ్యశ్రీ స్టేట్ 2623వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. వీరిలో ప్రశంస,దివ్యశ్రీ తమ మోడరన్ హైస్కూల్ విద్యార్థులు కాగా, చిన్నారి,తేజ ఐశ్వర్య సంపర జిల్లా పరిషత్ హైస్కూల్ కి చెందిన విద్యార్థులని రావు పేర్కొన్నారు. అదేవిధంగా తమ వద్ద కోచింగ్ పొందిన విద్యార్థుల్లో ఐదువేల లోపు ర్యాంకులు 16 మంది, పదివేల లోపు ర్యాంకులు లోపు 45 మంది సాధించినట్లు రావు పేర్కొన్నారు. ప్రతి విద్యా సంవత్సరం పాలీసెట్ లో తమ విద్యార్థులు అత్యుత్తమ స్టేట్ ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను రావు అభినందించారు.

# మండల ఫస్ట్ పదవ తరగతి పెద్దేవం విద్యార్థులకు సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

తాళ్లపూడి మండలం పెద్దేవం జి ఎస్ రావు మండల ప్రజాపరిషత్ హైస్కూల్ విద్యార్థులు టెన్త్‌లో విశేష ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. ఏప్రిల్ 30 తేదీన వచ్చిన ఫలితాలలో పదోవ తరగతిలో తాళ్లపూడి మండలంలో మొదటి స్థానం సాధించిన కేశవరపు వర్షిత సూర్య భార్గవి 584, రెండవ స్థానంలో నిలిచిన కె. దీపక్ 553, మూడోవ స్థానంలో నిలిచాన బొమ్మిశెట్టి అంజలి 545 మార్కులు సాధించారు. 500 పైగా మార్కులు సాధించిన వి. రత్న ప్రియ 544, వి. వీరాంజనేయులు 541, బి హేమశ్రీలేఖ 539 , కె లలిత దేవి 538, సి. హెచ్. గిరీష్ 504 , ఎం అఖిల్ 502 సాధించారు. ఈ విద్యార్థులకు రాష్ట్ర కార్యదర్శి రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోటరామకృష్ణ విద్యార్థులు ను శాలువాలుతో సత్కరించి ప్రైజ్ మనీ మరియు పెన్ అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ రెండవ స్థానం సాధించిన కె దీపక్‌కి ప్రైజ్ మనీ అందచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేవం మాజీ సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, పెద్దేవం వైఎస్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షు డు బట్టు సుబ్బారావు, తాళ్లపూడి మండలం కాపు సంఘం ప్రెసిడెంట్ నామా ప్రకాశం, టీచర్ అధిశేషుడు పాల్గొన్నారు. అలాగే మరి అంతటి విజయం సాధించినందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు నాగేంద్రకి, ఉపాధ్యాయ బృందానికి తోటరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్వీట్స్ అందచేసి సంబరాలు చేసుకున్న పెద్దేవం విద్యార్థులు, ఉపాధయ్యాలు, నాయకులు.

# ముంపు సమస్యల పై ఎమ్మెల్యే కు శిరీషదేవి వినతిపత్రం



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం

గోదావరి వరదవల్ల చిన్న మట్ట పల్లి సున్నావారిగూడెం గ్రామ ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నామని, ఈమేరకు వారి సమస్యల పరిష్కారానికి చిన్నమట్టపల్లి టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉయిక రవి, మండల కార్యదర్శి సోడే జోగారావు, రేఖపల్లి టీడీపీ కార్యాలయం వద్ద మంగళవారం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి వరద రావడం వల్ల చిన్నమట్టపల్లి, సున్నవారిగూడెం గ్రామ ప్రజలు వ్యవసాయం చేయాలన్న ఎటు వెళ్లాలన్న చుట్టుముట్టు గోదావరి ఉండడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, సున్నవారిగూడెం చిన్న మట్టపల్లి గ్రామం 1986 2002 ఈ రెండు గ్రామాలు వరదలో పూర్తిగా మునిగిపోయనీ, సున్నవారిగూడెం చిన్నమట్టపల్లి గ్రామాలు ముంపులో ఉన్నాయని గ్రామ అభివృద్ధి కూడా నోచుకోవడం లేదని, అలాగే గ్రామాలకు చుట్టూ వరద ఉండడం వల్ల నిత్యవసర సరుకులు కొనాలన్నా ఇబ్బందులకు గురవుతున్నామని, కావున 45.72.కాంటూరులో చేర్చి రెండు గ్రామాలకు ఇంటి వాల్యుయేషన్ ఆర్ అండ్ ఆర్ రైతులు నష్టపోతున్న భూమికి నష్ట పరిహారం ఇవ్వాలని రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ విద్యను ప్రోత్సహిద్దాం.. పదిలో ప్రతిభావంతులకు సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తూ, పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందిస్తూ ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. కాజులూరు, కే.గంగవరం, రామచంద్రపురం మండలాల్లో ప్రభుత్వ హైస్కూల్లో ఉత్తమమైన మార్కులతో ఉత్తీర్ణులైన ప్రతిభావంతులైన విద్యార్థులను, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, మండల విద్యాశాఖ అధికారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి, వారితో మమేకమై విందు భోజనం ఏర్పాటు చేయడం ద్వారా విద్యపై మరింత ఆసక్తి పెంచేలా ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమని, ఇది ఇతర విద్యార్థులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సుభాష్ తండ్రి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు ఎంతో ఫలప్రదంగా మారుతున్నాయని పేర్కొన్నారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారు మరింత ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతారని అన్నారు ద్రాక్షారామం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో అక్కల రిశ్వంత్ రాయ్ చేపట్టిన ఈ కార్యక్రమం ఇతరులకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని అన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉంది. వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే దేశానికి మేలు చేసే శక్తిగా ఎదుగుతారు. విద్యార్థుల కృషిని గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తాము అని తెలిపారు. కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులు, సంస్కరణలు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు దోహదపడ్డాయని ఈ సందర్భంగా పలువురు ఎంఈఓ లు, హెచ్ఎంలు అభిప్రాయపడ్డారు. మండల విద్యాశాఖ అధికారులు వాసంశెట్టి నాగేశ్వరి, ఏ. నాగరాజు, పి. జాన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నింపే కార్యక్రమమని అభినందించారు. కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణంలో సాగి, విద్యార్థులకు ప్రేరణనిచ్చే విధంగా విజయవంతమైంది.

అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులు వీరే.

రామచంద్రపురం మండలంలో ఎం పూజ శ్రీ వెంకట కళ్యాణి –590 మార్కులు, వై వెంకట సాయి 583, సిహెచ్ కీర్తన రిషిత 582, కే హర్షిని దుర్గ 580, పి ప్రియాంక 581. మార్కులు సాధించారు. ద్రాక్షారామంలో కే అభి శ్రీ 593 మార్కులు, ఏ గీతా సత్యమని 584, ఏం లిఖిత శరహా 580 మార్కుల సాధించారు. కాజులూరు మండలంలో జి తేజ శ్రీ రమ్య 586 మార్కులు, బి సత్య స్నేహ గౌతమి 580 మార్కులు సాధించారు. గంగవరం మండలంలో శీలం సునీత 588, పితాని శివ వర్షిని 581, కోలా పుష్పలత 581, కుందూరు హైస్కూల్లో వేముల శివరామకృష్ణ 581 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల నుంచి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణవడం గమనార్హం.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం 05 మే 2026

# మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు -పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు టూ టౌన్ సిఐ అబ్దుల్ కరీం, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలు పేర్కొన్నారు. మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సిఐ ప్రారంభించారు. చిన్న మార్కెట్ నుంచి మెయిన్ బజార్ మీదుగా ఐదు లాంతర్ల సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఐదు లాంతర్ల సర్కిల్ లో జరిగిన సమావేశంలో సిఐ, మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం ఎన్నో ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. వీటిపై మహిళలు అవగాహన పెంచుకోవాల్సిన



అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గృహహింస, ఈవ్ టీజింగ్, ఫోక్సో తదితర చట్టాల గురించి సీఐ వివరించారు. అదే విధంగా ప్రస్తుతం అమలులో ఉన్న మహిళా భద్రతా చట్టాలపై అవగాహన కల్పించారు. దీనికి తోడు డయల్ 100, 112 పై అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్లపై చైతన్యం, మాదకద్రవ్యాల వినియోగం యొక్క పరిణామాలు విద్యార్థులు, మహిళలకు దిశా నిర్దేశం చేశారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉత్తమ మార్గంలో పయనించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసలు కావడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో పాటు అనేక దుష్పరిణామాలు చోటుచేసుకుంటాయని సిఐ తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా కుటుంబ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా విభాగాన్ని సైతం ప్రారంభించడం జరిగిందని, న్యాయవాదుల సమక్షంలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులతో పాటు మెప్మా డిఎంసి గంగులయ్య, ఎస్ ఐ లు, పోలీసులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# పీఎం స్వానిధి పథకం కింద అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



గుత్తి పట్టణంలోని చిరు వ్యాపారస్తులు ప్రధానమంత్రి స్వానిధి పథకం కింద అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం గుత్తి పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న నాగవేణి తోపుడు బండి వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ చిరు వ్యాపారులతో మాట్లా



డారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి స్వానిధి పథకం కింద తీసుకున్న రుణాలను కట్టగలుగుతున్నారా, ఈ పథకం వల్ల ఉపయోగాలు ఉన్నాయా, మీరు అడిగిన వెంటనే రుణాలు అందిస్తున్నారా, సంఘాల్లో ఉన్నవారికి రుణం దరఖాస్తు చేసుకున్నాక రుణాలు వచ్చాయా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెప్మా కింద ప్రధానమంత్రి స్వానిధి పథకం కింద అర్హత కలిగిన వారికి సకాలంలో రుణాలను అందజేయాలన్నారు. చిరు వ్యాపారస్తులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడానికి దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా డిపిఎం వెంకటేష్, టీఎంసీలు చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, చిరు వ్యాపారస్తులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు. గుత్తి ఆర్టీసీ బస్టాండ్ పరిశీలన గుత్తి నూతన ఆర్టీసీ బస్టాండ్ ను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం గుత్తి మండల కేంద్రంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో చేపడుతున్న నూతన బస్టాండ్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బస్టాండ్ ఆవరణం అంతా కలియ తిరిగి మ్యాప్ ద్వారా నూతన బస్టాండ్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా ముందుగా తాత్కాలిక బస్టాండ్ నిర్మించడం జరుగుతుందని, అనంతరం శాశ్వత ఆర్టీసీ బస్టాండ్ ను నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బస్టాండ్ లో డ్రైన్ కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, సివిల్ డిఈ సురేంద్రబాబు, డిఎం, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, తహసిల్దార్ పుణ్యవతి, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం




మత్స్యకారులకు ఉపాధి అవకాశాలను మరింత మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం గుత్తి పట్టణ శివారులోని చెరువు వద్ద మత్స్య సహకార సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి, వారి ఆదాయం పెంచడానికి మరియు కొత్త పద్ధతుల ద్వారా చేపల పెంపకాన్ని ఎలా



మెరుగుపరచాలనే అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, వారికి అవసరమైన ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలన్నారు. మత్స్యకారులు తమకు మెరుగైన ఫిష్ మార్కెట్ సౌకర్యం కావాలని కోరారు. అలాగే రిజర్వాయర్లలో చేపల పెంపకానికి ఉన్న అవకాశాలను పరిశీలించమని కోరగా, ఆ దిశగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మత్స్యకారుల అవసరాలను బట్టి వారికి తగిన సహకారం అందిస్తే వారి జీవనాధారం మెరుగుపడుతుందని సూచించారు. గుత్తి మత్స్య సహకార సంఘం సాధించిన ప్రగతికి సంబంధించి ఉచితంగా 36,100 చేప పిల్లలను చెరువుల్లో వదలడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ డిడి చంద్రశేఖర్ రెడ్డి, తహసిల్దార్ పుణ్యవతి, మత్స్యకారులు పాల్గొన్నారు. గుత్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ అనంతరం గుత్తి పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోమియో వైద్యశాల నిర్మాణాన్ని పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆస్పత్రిలో తగిన మౌలిక సదుపాయాలు కల్పన, మరమ్మత్తులను చేపట్టాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రిలో లైట్లు, కిటికీలు, ఇతర మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎల్లప్ప, డాక్టర్లు పవన్ కుమార్, చైతన్య, రాజేష్, వెంకటరమణ, రమ్యశ్రీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మహాకవి వేమన విగ్రహానికి అవమానం

## -పాలాభిషేకం చేసిన రెడ్డి చేసిన నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో ఆందోళన కు గురి చేసే ఘటన చోటుచేసుకుంది. మహాకవి యోగివేమన విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అవమానపరచడం స్థానికంగా కలకలం రేపింది. పురపాలక సంఘ పరిధిలోని ఆటోనగర్ క్రాస్ వద్ద ఉన్న మహాకవి యోగివేమన విగ్రహానికి సోమవారం రాత్రి ఆకతాయిలు చీరలు చుట్టి అవమానకరంగా వ్యవహరించారు. ఈ ఘటన మంగళవారం వెలుగులోకి రావడంతో స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తం అయింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే రెడ్డి జేఏసీ నాయకులు వేమన సర్కిల్ వద్దకు చేరుకొని విగ్రహానికి చుట్టిన చీరలను తొలగించారు. నీటితో శుభ్రపరిచి, విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జోహార్ వేమన రెడ్డి అంటూ నినాదాలు చేశారు. అనంతరం రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి చిల్లర చేష్టలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాత్రి సమయంలో వేమన సర్కిల్ వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను కోరారు. లేకపోతే భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి: ప్రజాస్వామ్యానికి ముప్పు

## -నిందితులపై తక్షణ చర్యలు తీసుకోవాలి -- ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




జర్నలిస్ట్ లక్ష్మీనారాయణపై జరిగిన దాడి సంఘటనను ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, మీడియా స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడిగా పరిగణించాలని పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, గీతం విద్యాసంస్థల యాజమాన్యానికి చెందిన మనీషా నాయర్ జర్నలిస్ట్ లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి దాడి చేయడం, అవమానకరంగా ప్రవర్తించడం చట్టవిరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక బాధ్యతాయుతమైన విద్యాసంస్థ యాజమాన్యం ఇలాంటి చర్యలకు పాల్పడటం అత్యంత ఆందోళనకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని వారు గుర్తుచేశారు. ఒక వార్త నచ్చకపోతే చట్టపరమైన మార్గాలను అనుసరించాల్సింది పోయి దాడులకు దిగడం పూర్తిగా అంగీకరించలేనిదని పేర్కొన్నారు. విద్యార్థులకు విలువలు నేర్పాల్సిన విద్యాసంస్థలే ఇలాంటి ఘటనలతో వార్తల్లో నిలవడం సమాజానికి చెడు సంకేతమన్నారు. జర్నలిస్ట్ ఇంటికి వెళ్లి దాడి చేయడం వ్యక్తిగత స్వేచ్ఛ, వృత్తి గౌరవాన్ని దెబ్బతీసే చర్య అని వారు స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గీతం జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మనీషా నాయర్‌ను వెంటనే అరెస్ట్ చేసి చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధిత జర్నలిస్ట్‌కు పూర్తి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు జర్నలిస్టుల్లో భయాందోళనలను సృష్టించి, నిజాలను బయటపెట్టే ధైర్యాన్ని తగ్గించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందన్నారు. ప్రభుత్వం, పోలీసు శాఖ ఈ ఘటనను ప్రత్యేకంగా తీసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టం ముందు అందరూ సమానమే అన్న విషయాన్ని నిరూపించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు గౌరీ శంకర్, నాగేంద్ర, అర్జున్, మహేష్, లక్ష్మీపతి, అనిల్, సంపత్, తేజ, స్వామి, కుమార్, వినీత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు

## - ప్రత్యేక వాహన తనిఖీలు

## - ఎస్సై. తాహీర్ హుస్సేన్

ప్రజాభూమి, వేంపల్లె



ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. మంగళవారం ఎస్సై తాహీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్సీ పత్రాలు లేకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎస్సై తాహీర్ హుస్సేన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పౌరులకు నాణ్యమైన సేవలు అందజేయాలి

## సంక్షేమ పథకాల అమలలో భాగంగా ప్రజలలో100% సంతృప్తి స్థాయి ఉండాలి -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు



: పలు సమస్యలపై ప్రభుత్వ కార్యాలయంలోకి సామాన్య ప్రజలు వస్తారని వారిని మర్యాదపూర్వకంగా గౌరవించి వారి సమస్యలను ఓపికగా విని వాటిని పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో సమావేశ మందిరంలో జిల్లాలోని ఉన్నత శాఖ అధికారులతో, ఆర్డీవోలతో, ఎమ్మార్వోలతో, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, పీజీ ఆర్ ఎస్, పి పి పి , ఆర్ ఓ ఆర్, ఎఫ్ లైన్, పలు రెవెన్యూ అంశాలపై సమీక్షించారు, కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూపౌరులకు నాణ్యమైన సేవలం దించాలి అని అధికారులు ఆదేశించారు, వివిధ సమస్యలపై పేద ప్రజలు ప్రభుత్వ కార్యాలకు వస్తారని వారి సమస్యను ఓపిక విని వాటిని పరిష్కరించే దిశగా మీరు కృషి చేయాలని ఆదేశించారు, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్లో లో ఉన్న ఫైల్స్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు, ప్రతి ఎమ్మార్వో, వీఆర్వో, మండల సర్వేర్లతో ప్రతిరోజు ఏదో ఒక సమయంలో ఒక గంట పాటు రెవెన్యూ సమస్యలపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు,రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కి రూపొందించిన ప్రణాళిక ప్రకారం పనులు పూర్తిచేయాలని తెలిపారు. మ్యుటేషన్లు, సబ్ డివిజను, రైతు ముంగిటకే 1బి పంపిణీ, పాసుపుస్తకాలు ముద్రణ ప్రక్రియలు క్రమపద్ధతిలో గడువులోపల పూర్తిచేయాలని ఆదేశించారు. జనవరినుండి జరుగుచున్నరీసర్వే పనులను మండల, గ్రామ వారీగా సమీక్ష నిర్వహించారు. ప్రజా సానుకూల దృక్పదం సర్వేలో రెవిన్యూ శాఖకు సంబంధించిన సేవలలో సర్వేకు సంబంధించి సర్వేచేసిన పిదప సర్వే సర్టిఫికెట్ అందలేదని పిర్యాదులు వస్తున్నాయని, సర్వే తరువాత తప్పని సరిగా సర్టిఫికెట్ అందించాలని తెలిపారు. జనవరి 2026 నెలవరకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన గ్రామాలలో పాసు పుస్తకాల్లో తప్పులను సరిదిద్ది, మ్యుటేషన్ లు, సబ్ డివిజన్, ఫారం 8 జారీ, జాయింట్ ఎల్ బి ఎం సమస్యలు పరిష్కరించి , తప్పులు లేని పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జూన్ నాటికి పూర్తిచేయాలని తెలిపారు. జేసి మాట్లాడుతూ అయిదు విడతలలో చేపట్టిన రీ సర్వే ను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని, మార్చి 2027 నాటికి సర్వే ప్రక్రియ పూర్తికావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతారాహిత్యముగా వ్యవహరిస్తే కఠిన చర్యలు..!

## రేషన్ డీలర్ పై తహశీల్దార్ అమరేశ్వరి కన్నెర్ర..

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:


బాధ్యతారహితముగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని పనపాకం రేషన్ డీలర్ ను హెచ్చరించారు. మండల పరిధిలోని తొండవాడ, శానంబట్ల రేషన్ షాపులను మంగళవారం ఆమె తనకి చేశారు. ఈ క్రమంలో పనపాకం రేషన్ షాపులో కాలం చెల్లిన కందిపప్పు పంపిణీ చేస్తున్నట్లు తెలుసుకున్న ఆమె వెంటనే సి ఎస్ డి టి సురేంద్రబాబును వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. దీంతో హటావుటిన పనపాకం చేరుకొని రేషన్ షాపులు తనిఖీ చేసిన సి ఎస్ డి టి సురేంద్రబాబు కందిపప్పు పంపిణీ ఆపమని ఆదేశించారు. ఇప్పటివరకు పంపిణీ చేసిన కందిపప్పు ను వాపసుతీసుకోమని చెప్పారు. సరఫరా చేయబడిన కందిపప్పును తిరిగి గోడంకు పంపమని ఆదేశించారు. ఈ విషయమై స్పందించిన తహశీల్దారు ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే డీలర్ల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో 100 శాతం విద్యార్థులు పాస్ అయ్యేలా చూడాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు :



పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో 100 శాతం విద్యార్థులు పాస్ అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు ఎస్ఎస్ సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు రెమెడియల్ తరగతుల నిర్వహణ ఏర్పాట్లపై మరియు అధిక శాతం ఉత్తీర్ణత సాధించిన పాలసముద్రం, పూతలపట్టు మండలాలు తక్కువ ఉతీర్ణత పొందిన తవణంపల్లి, చిత్తూరు మరియు యాదమరి మండలాల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు రెమెడియల్ తరగతుల నిర్వహణకు 313 సెంటర్లు నిర్వహించడం జరుగుతూ ఉందని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు హాజరయ్యేట్లు ప్రతి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సక్రమంగా తరగతులకు హాజరైయేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేటట్లు చూడాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల్ని అందరిని ప్రభుత్వ పాఠశాలలకు చేరే విధంగా శ్రద్ధ వహించి చేర్చేలా చూడాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల్ని చేర్చడానికి అంగన్వాడి పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కె.రాజేంద్ర ప్రసాద్, పిఓ ఎస్ఎస్ ఏ వెంకటరమణ, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, ఎంఈఓ లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా పోలీసుల మెరుపు దాడి: అంతర్ జిల్లా చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్!

**● ఐదుగురు సభ్యుల ముఠా గుట్టురట్టు.. ● రూ.11.62 లక్షల విలువైన 77 గ్రాముల బంగారం, వాహనాలు స్వాధీనం. ● ఆరు కేసులను ఛేదించిన పోలీసులు - టీమ్‌ను అభినందిస్తూ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి : - వరుస చైన్ స్నాచింగ్లతో జిల్లా ప్రజలను, ముఖ్యంగా మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఒక అంతర్ జిల్లా దొంగల ముఠా ఆట కట్టించారు అన్నమయ్య జిల్లా పోలీసులు. మంగళవారం మదనపల్లి - తిరుపతి జాతీయ రహదారిపై ఏటిగడ్డ శివాలయం సమీపంలో జరిపిన చాకచక్యమైన ఆపరేషన్‌లో ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలతో కూడిన ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 11,62,500 విలువైన 77 గ్రాముల బంగారు ఆభరణాలు, 4 సెల్ ఫోన్లు మరియు 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం మదనపల్లిలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, కేసు వివరాలను వెల్లడించారు.

**ఓవర్ బ్రిడ్జి వద్ద హైడ్రామా..** జిల్లాలో జరుగుతున్న వరుస దొంగతనాలపై ఎస్పీ ఆదేశాల మేరకు రాయచోటి డిఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. వాయల్పాడు సీఐ బి. రాఘవరెడ్డి, ఎస్సైలు తిప్పేస్వామి, రవీంద్రబాబు మరియు సిసిఎస్ ఎస్ఐ రమేష్, స్థానిక పోలీసులు క్రైమ్ బృందం మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఏటిగడ్డ శివాలయం ఓవర్ బ్రిడ్జి వద్ద తనిఖీలు చేపట్టారు. అక్కడ అనుమానాస్పదంగా కనిపించిన ఐదుగురిని పోలీసులు చుట్టుముట్టగా, వారు పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వారిని వెంబడించి పట్టుకుని, తమదైన శైలిలో విచారించగా దొంగిలించిన సొత్తు బయటపడింది.

**నిందితులు - నేర చరిత్ర:** అరెస్టయిన వారిలో ముఠా నాయకుడు జరిపిటి రెడ్డెప్ప (30)తో పాటు పెద్దకోట్ల సుబ్రమణ్యం (38), అరవ లోకేష్ (32) ప్రధాన నిందితులుగా ఉన్నారు. వీరికి దొంగిలించిన సొత్తును దాచడంలో బర్లపల్లి అంజలి (28), బర్లపల్లి సుజాత (45) సహకరించేవారు. జల్సాలకు అలవాటు పడి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో వీరు నేరాల బాట పట్టారు. గుర్రంకొండ, వాయల్పాడు, రొంపిచెర్ల, కలకడ మండలాల్లోని నిర్మానుష్య ప్రాంతాల్లో ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని వీరు చైన్ స్నాచింగ్లకు పాల్పడేవారు. ఈ అరెస్టుతో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఆరు కేసులు కొలిక్కి వచ్చాయి.

**సిబ్బందికి ప్రశంసలు:**
ఈ ఆపరేషన్‌లో చురుగ్గా పాల్గొన్న వాయల్పాడు సీఐ, ఎస్సైలు తిప్పేస్వామి, రవీంద్ర బాబు, సీసీఎస్ ఎస్ఐ రమేష్, సిబ్బంది అబ్దుల్లా రాఘవరెడ్డి దొరబాబు రవీంద్రనాయక్ సుబ్రహ్మణ్యంలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి , రాయచోటి డిఎస్పి ఎం.ఆర్. కృష్ణమోహన్ , వాయల్పాడు సీఐ రాఘవరెడ్డి, ఎసైలు తిప్పేస్వామి, రవీంద్ర బాబు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ.."జిల్లాలో నేర నియంత్రణకు పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారు. అయితే ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా మహిళలు నిర్మానుష్య ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు బంగారు ఆభరణాల పట్ల జాగ్రత్త వహించాలి. అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 'డైల్ 100/112' లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించండి. మీ భద్రత - మా బాధ్యత. సాంకేతికతను (సిసి కెమెరాలు) మీ ఇళ్లు మరియు వ్యాపార సంస్థల వద్ద ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరగాళ్లను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుంది." అని పేర్కొన్నారు.

# మదనపల్లిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సరికొత్త అడుగు

- **10 కంట్రోల్ బూత్‌లను ప్రారంభించిన జిల్లా ఎస్పీ**
- **అన్నమయ్య సర్కిల్‌లో రిబ్బన్ కట్ చేసిన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**
- **ఎండ, వానల నుండి సిబ్బందికి రక్షణ.. ప్రజలకు అందుబాటులో సేవలు**
- **ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ పిలుపు**




మదనపల్లి,ప్రజాభూమి ప్రతినిధి :- మదనపల్లి పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి మరియు ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా పోలీస్ శాఖ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అత్యాధునిక ట్రాఫిక్ కంట్రోల్ బూత్‌లను ఏర్పాటు చేశారు. మంగళవారం మదనపల్లిలోని అన్నమయ్య సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ముఖ్య అతిథిగా హాజరై, 10 ట్రాఫిక్ బూత్‌లను ప్రారంభించారు.

**సిబ్బంది సంక్షేమం - ప్రజల భద్రతే ధ్యేయం:** ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మదనపల్లి పట్టణం జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రంగా ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ సవాలుగా మారిందని పేర్కొన్నారు. విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది ఎండ, వానల నుండి రక్షణ పొందుతూనే, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ఈ బూత్‌లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 10 బూత్‌లను ప్రారంభించామని, పట్టణంలోని అన్ని ప్రధాన జంక్షన్లలో వీటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలను పాటించి, మదనపల్లిని రోడ్డు ప్రమాదాలు లేని పట్టణంగా తీర్చిదిద్దేందుకు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ బూత్‌ల ఏర్పాటు వల్ల పోలీసుల ఉనికి కూడళ్లలో స్పష్టంగా కనిపిస్తుందని, ఇది నేర నియంత్రణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి పాల్గొని ట్రాఫిక్ బూత్‌ల పనితీరును పరిశీలించారు. మదనపల్లి డీఎస్పీ బి. పావని . ట్రాఫిక్ సీఐ గురునాథ్, ఎస్‌బి సీఐ పి. రాజా రమేష్, మదనపల్లి వన్‌టౌన్ సీఐ రాజారెడ్డి, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ జి. రవి మరియు పలువురు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తమిళనాడులో టీవీకే కాంగ్రెస్ కూటమిదే అధికారము

**ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కొత్త రాజకీయ మార్పు**
**డి సి సి అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి**



ప్రజా భూమి, కడప సిటీ :
తమిళనాడులో తమిళగావెట్రి కజగం టీవీకే పార్టీ కాంగ్రెస్ కూటమితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నదని డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి తెలిపారు. మంగళవారం కడపలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలోఆమెఈవిషయాన్ని వెల్లడించారు.తమిళనాడులో టీవీకే పార్టీకి ప్రజల నుండి విశేష ఆదరణ లభించిందని, కాంగ్రెస్ పార్టీతో కలిసిఏర్పడిన ఈ కూటమి రాష్ట్రఅభివృద్ధికి, ప్రజాసంక్షేమానికిదోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ రాజకీయ పరిణామం దేశ రాజకీయాల్లోమంచిమార్పుకు నాందిపలుకుతుందని అన్నారు.కె. సెల్వపెరుంతగై,తమిళనాడుపిసిసిఅధ్యక్షుడునాయకత్వంలో తమిళనాడుకాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందని, అలాగేలోక్సభప్రతిపక్షనాయకుడు రాహుల్గాంధీ ఈకూటమి అంశంపైతుదినిర్ణయంతీసుకుంటారనివిజయజ్యోతితెలిపారు.ఈ కూటమిలో కాంగ్రెస్ పార్టీకి 5 స్థానాలు, పీఎంకేకు 4స్థానాలు,వీసీకేకు2స్థానాలు, సీపీఐకు2స్థానాలులభించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 కాగా, టీవీకే కూటమి ఇప్పటికే 108 స్థానాలు సాధించి ప్రభుత్వం ఏర్పాటు ప్రయత్నంలోఉందని ఆమెఆశాభావంవ్యక్తంచేశారు. ప్రజలఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఈ కూటమి అందిస్తుందని విజయజ్యోతి తెలిపారు.

## సమాజాన్ని సమానత్వం వైపు నడిపించే మార్గాన్ని తెలియజేసిన గొప్ప వ్యక్తి కారల్ మార్క్స్



ప్రజాభూమి,పులివెందుల
సమాజం ఎంత అభివృద్ధి చెందిందో కొలవాలి అంటే ముందు ఆ సమాజంలో మహిళలు ఏ స్థాయిలో ఉన్నారో చూడాలని, సమాజంలో ఏదైనా దేశం అభివృద్ధి చెందింది అని కట్టిన మేడలు భవనాలు తెలపవు ప్రజలందరూ సమానంగా అభివృద్ధి జరిగినప్పుడే దేశం అభివృద్ధి అని అనవచ్చని, పెట్టుబడుదారులు కార్మికులు కుల మత విభేదాలు ప్రజలలో రేకెత్తించి జరిగే అభివృద్ధిని సమాజ అభివృద్ధి అని అనడం తప్పని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గఫూర్ అన్నారు. మంగళవారం కారల్ మార్క్స్ 208వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గఫూర్ డ్రైవింగ్ స్కూల్ నందు పూలమాల వేసి నివాళులర్పించా రు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో అతి గొప్ప మలుప,సమాజాన్ని సమానత్వం వైపు నడిపించే మార్గాన్ని తెలియజేసిన గొప్ప వ్యక్తి, నేటి సమాజంలో జరుగుతున్న పరిణామాలు అన్నిటిని తన జీవితంలో ఎప్పుడో దాస్ క్యాపిటల్ గ్రంథంలో సమాజానికి తెలియజేసిన మహోన్నత తత్వవేత్త కార్ల్ మార్క్స్, నేడు దేశంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలలో ప్రజలకు హక్కులు కల్పించేలా వ్యక్తి అంబేద్కర్ అయితే వాటిని కారల మార్క్స్ గ్రంథాల నుండే తీసుకున్న హక్కులు నేడు భారతదేశంలో జరుగుతూ ఉంది.నేడు భారత దేశంలో పాలకులు తీసుకొస్తున్న సంస్కరణలు కార్మికుల హక్కులను కాల రాస్తుందని పెట్టుబడి దారులకు స్వర్గంలో ఉంటుందని ఎప్పుడో ప్రపంచా నికి తెలియజేసిన వ్యక్తి కార్ల్ మార్క్స్,ప్రపంచంలో పెట్టుబడిదారుల విధానం ఎలా ఉంటుందో తెలియ జేయడానికి రచించిన గ్రంథం దాస్ క్యాపిటల్ ఇది ప్రపంచ పెట్టుబడిదారీ విధానానికే పెనుముప్పుగా ఉందని అప్పటి పాలక పెట్టుబడిదారీ వర్గం ఆ గ్రంధాన్ని వ్యతిరేకించడం జరిగిందన్నారు.దాస్ క్యాపిటల్ లో చదివితే నేడు భారతదేశంలో జరుగుతున్న పరిణామాలు కార్మికులకు, ప్రజలకు, చైతన్యం కలిగిన వ్యక్తులకు,మేధావులకు అర్థమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిన్న నరసింహులు పాల్గొన్నారు.

## డైనింగ్ హాల్, వంటగది ఏర్పాటుకు కృషి చేయాలి


**- టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డికి హెచ్ఎం, ఉపాధ్యాయుల వినతి**



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు సంబంధించి మధ్యాహ్న భోజన సదుపాయానికి అవసరమైన డైనింగ్ హాల్, వంటగది ఏర్పాటుకు కృషి చేయాలని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డిని పాఠశాల హెచ్ఎం శ్రీనివాసుల రెడ్డి, ఉపాధ్యాయుడు ధర్మారెడ్డి కోరారు. మంగళవారం వినతిపత్రాన్ని సమర్పించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో దాదాపు 850 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వీరందరికీ నూతన భవన సదుపాయాలు కల్పించినప్పటికీ మధ్యాహ్న భోజన ఏర్పాటుకు అవసరమైన వంటగది, భోజనశాల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తుఫాను, వర్షాలు కురిసినప్పుడు విద్యార్థులు తడుస్తూ భోజనం చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. అలాగే సాధారణ సమయంలో క్రీడా మైదానం, చెట్ల కింద, నేలపై కూర్చొని భోజనం చేయడం వల్ల దుమ్ము, ధూళి భోజన ప్లేట్లలో పడటంతో ఆహారాన్ని డస్ట్‌బిన్‌లలో పారవేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. దీంతో విద్యార్థులు పస్తులు ఉండే సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు.వీటన్నింటినీ గుర్తించి విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్ హాల్, వంటగది ఏర్పాటుకు కృషి చేయాలని రఘునాథ్ రెడ్డికి విన్నవించారు. దీనిపై స్పందించిన ఆయన వీటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ స్టాలిన్ ఐజాక్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి ఉత్సవాల గోడ పత్రికల ఆవిష్కరణ

**- మే 10 నుంచి 12 వరకు ఉత్సవాలు**
**- ఆలయ ఈఓ కడప సుభాష్, చైర్మన్ పీవీ రమణ**



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి అనుసంధానంలో గల మెయిన్ బజార్లో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మే 12వ తేదీన హనుమజ్జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కడప సుభాష్, ఆలయ పాలకమండలి చైర్మన్ పీవీ రమణ లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలు, బ్యానర్లను ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్‌తో కలిసి వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా 10వ తేదీ సాయంత్రం అంకురార్పణ, 11వ తేదీ కలశ స్థాపన, హోమాలు, 12వ తేదీ మహా పూర్ణాహుతి, కుంభప్రోక్షణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, మే 12 సాయంత్రం వేంపల్లె పట్టణ పురవీధుల్లో శ్రీ ఆంజనేయ స్వామి గ్రామోత్సవాన్ని తాళమేలాలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ వైభవంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు వరాలు, జ్యోతి, రామయ్య, సునీల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం: చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి



మలేరియా అధికారి సుబ్బరాయుడు

ప్రజాభూమి, సిద్ధవటం: ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలంటే భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు సూచించారు. మంగళవారం సిద్ధవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ.. రాత్రివేళ దోమతెరలు వాడటం ద్వారా విష జ్వరాల నుండి రక్షణ పొందవచ్చన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా వడదెబ్బ తగలకుండా మజ్జిగ, కొబ్బరిబొండాలు వంటి పానీయాలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ విపరీతమైన అలసట, చెమటలు, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి వైద్య సహాయం పొందాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సిద్ధవటంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాచుపల్లె రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రవేష్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ఎలినినో ప్రభావాన్ని తట్టుకునేలా రైతులను సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా వేసవిలో తేమను కాపాడుకునేందుకు మల్చింగ్ (మట్టిని కప్పి ఉంచడం), పియం డియస్, హాఫ్ మూన్ పద్ధతులు మరియు డ్రాట్ ప్రూఫింగ్ విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు శిక్షణలో భాగంగా మొదటి రోజు ప్రీ మాన్ సూన్ డ్రైసోయింగ్ పొలాలను సిబ్బంది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్బికే సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు సబ్సిడీ పశుగ్రాసం పంపిణీ

**పాత పద్ధతులకు స్వస్తి, పాల దిగుబడే లక్ష్యం!**



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటంలో పాడి రైతులకు చేయూతనిచ్చేలా ప్రభుత్వం సబ్సిడీపై పశుగ్రాసాన్ని పంపిణీ చేస్తోంది. సిద్ధవటం వెటర్నరీ పశువైద్యశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీదేవి రైతులకు పశుదాన బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిద్ధవటం మరియు మాచుపల్లి పశువైద్యశాలల పరిధిలోని అర్హులైన రైతుల కోసం మొత్తం 260 పశుదాన బస్తాలు మంజూరయ్యాయని తెలిపారు. ప్రతి ఒక్క పాడి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశుదాన బస్తా పొందాలనుకునే రైతులు తమ ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని ఆమె సూచించారు. ఒక్కో బస్తా ఖరీదు ?550 గా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు రమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఈ పశుదాన అత్యంత నాణ్యంగా ఉందన్నారు. ఇది పశువులకు శ్రేష్టమైన ఆహారమని, దీనివల్ల పాలలో వెన్న శాతం పెరగడమే కాకుండా, పాల దిగుబడి కూడా గణనీయంగా పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చుకోవడానికి ఇటువంటి సబ్సిడీ పథకాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్య సిబ్బంది, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు త్వరగా తమ ధ్రువీకరణ పత్రాలతో పశువైద్యశాలను సంప్రదించి పశుగ్రాసాన్ని పొందాలని అధికారులు సూచించారు

## కన్నుల పండుగలా భద్రావతి భావనారాయణ స్వాముల బ్రహ్మోత్సవాలు



ప్రజాభూమి, ఒంటిమిట్ట: మండలంలోని కొండమాచుపల్లె గ్రామంలో పద్మశాలీల కులదైవం శ్రీ భద్రావతి భావనారాయణ స్వాముల వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం రాత్రి పద్మశాలీ కులబాంధవుల సమక్షంలో మేళతాళాలు, వేద మంత్రాల నడుమ స్వామివార్ల కల్యాణం కన్నులపండువగా జరిగింది. మంగళవారం తెల్లవారుజామున గజ వాహనంపై ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అదే రోజు వసంతోత్సవం, తీర్థప్రసాదాల వితరణతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో గ్రామస్థులంతా భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## దోమల నివారణతోనే ఆరోగ్య రక్షణ

**-సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**



ప్రజాభూమి, సింహాద్రిపురం
బిదినంచెర్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం ఆశా కార్యకర్తల సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పులివెందుల మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమకాటు వల్ల మలే రియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాపించే అవకాశముందని, గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యక ర్తలను ఆదేశించారు. ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, పాత టైర్లు, డబ్బాలు, కూలర్లు వంటి వాటిలో నీటిని తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను నివారించవచ్చని తెలిపారు. రాత్రి వేళల్లో దోమతెరలు వినియోగించడం, శరీరం పూర్తిగా కప్పే విధంగా దుస్తులు ధరించడం ద్వారా దోమకాటుకు గురికాకుండా ఉండవచ్చని సూచించారు. జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరి నుంచి రక్త నమూనాలు సేకరించి, సకాలంలో పరీక్షలు నిర్వహించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. అనంతరం ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఫ్రైడే-డ్రై డే (శుక్రవారం పొడి దినం) కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని, దోమల ఉత్పత్తిని ప్రారంభ దశలోనే అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్ పద్మావతి, సూపర్ వైజర్ విజయ లక్ష్మి, సీహెచ్ఓలు దిలీషాద్, లీల, పవిత్రతో పాటు స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల
నేడు పులివెందుల మున్సిపాలిటీలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనుందని విద్యుత్ రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.డిగ్రీ కాలేజి సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ వర్క్ ఉన్నందువలన బసిరెడ్డి పల్లి, బొగ్గుడుపల్లి, కడపరోడ్డు చందమామ డాబా దగ్గర నుండి మెడికల్ కాలేజీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనుంద ని,కావున దయచేసి విద్యుత్తు వినియోగ దారులు, రైతులందరూ విద్యుత్ అధికారులకు సహకరించా లని ఆయన కోరారు.

## మండల అధ్యక్షుడు చెంచు రామానాయుడు చొరవతో బోరు మరమ్మతు -- గ్రామానికి తాగునీటి ఊరట

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ





తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలోని భవాని శంకరాపురం గ్రామ పంచాయతీలో చెడిపోయిన చేతి పంపు బోరు సమస్యకు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వై. చెంచు రామానాయుడు తక్షణమే స్పందించారు. గ్రామంలో బోరు పాడై ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన వెంటనే ఆయన బోరు మెకానిక్‌ను పిలిపించి స్వయంగా అక్కడికి చేరుకొని మరమ్మతు పనులను పర్యవేక్షించారు. ఈ పనుల కోసం అయ్యే ఖర్చును కూడా తన సొంతంగా భరించి, బోరును తిరిగి ఉపయోగంలోకి తీసుకువచ్చారు. దీంతో గ్రామ ప్రజలు తాగునీటి సమస్య నుంచి ఉపశమనం పొందారు. తక్షణ స్పందనతో సమస్యను పరిష్కరించిన చెంచు రామానాయుడు కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై చొరవ తీసుకుంటున్న నాయకుడిగా ఆయనకు ప్రశంసలుతో అభినందించారు

## అక్రమ కేసులు పెట్టిన ఆనాటి వైసిపి నాయకులు

**– ఇప్పటికీ కోర్టు చుట్టూ తిరుగుతున్న టిడిపి నాయకులు**

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.




మంగళవారం యువనేత ప్రస్తుత మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా శ్రీకాళహస్తి కి విచ్చేసిన సమయంలో గత వైసిపి దుర్మార్గమైన ప్రభుత్వంలో అక్రమ కేసు నమోదు చేయించిన దానిలో భాగంగా ఈరోజు శ్రీకాళహస్తి కోర్టు వాయిదాకి హాజరైన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరదాచారి పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ కంట రమేష్ నియోజకవర్గ బీసీ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ పట్టణ యువత అధ్యక్షుడు అద్దంకి కిట్టు హాజరయ్యారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 19 24 మధ్య పరిపాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి స్థానికంగా మధుసూదన్ రెడ్డిలు కలిసి మాపై అక్రమ కేసులు నమోదు చేయించడం జరిగింది మరి చట్టం మీద ఉన్న గౌరవంతో ఇప్పటికి కూడా కోర్టు వాయిదాలకి హాజరవుతూ ఉన్నాం మరి ఇటువంటి దుర్మార్గమైన అక్రమ కేసులు నమోదు చేయించి ప్రజా వ్యతిరేక విధానాలు చేసిన వైసీపీ పార్టీకి భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్యుతంగా ప్రజలంతా కూడా బుద్ధి చెప్తారని తెలియపరుస్తున్నాం మరి మేము నిబద్ధతతో పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆనాడు యువ గళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్. వచ్చిన సందర్భంలో మా మీద అక్రమ కేసులు నమోదు చేశారనే విషయాన్ని ప్రజలకు తెలియపరుస్తున్నాం గతంలో 14 19 మధ్య జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తే ఏ ఒక్కరి మీద కేసులు పెట్టకుండా అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు. ప్రజాస్వామ్యతంగా పాలన సాగించారు మరి ప్రస్తుతం కూడా ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు.ప్రజాస్వామ్యానికి లోబడి పాలన సాగిస్తా ఉన్నారు అనే దానికి నిదర్శనాలే ఏ ఒక్కరి మీద కక్షసాధింపు లు లేవు అనే విషయాన్ని ప్రజలకు తెలియపరుస్తున్నాం కాబట్టి అప్పటి ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను వివరంగా ఖండిస్తున్నాం.

## గంగమ్మలకు కల్యాణ వెంకన్న సారె సమర్పణ

**--సారె తీసుకువెళ్లిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**--సాదర స్వాగతం పలికిన జాతర నిర్వాహకులు**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి పట్టువస్త్రాలు, పసుపుకుంకుమలు (సారె)ను గంగమ్మ జాతర జరిగే గ్రామాలకు మంగళవారం అందజేశారు. ఆలయం నుంచి వచ్చిన సారెను చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సారె సమర్పించారు. ముందుగా సాయి నగర్, లింగేశ్వరనగర్ గ్రామ పంచాయతీల్లో కొలువైన నడివీధి గంగమ్మలకు సారె తీసుకువెళ్లి అందజేశారు. ప్రతి ఏటా గంగమ్మ జాతర్లకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి సారె తీసుకువెళ్లి సమర్పించడం ఆనవాయితీ. అందులో భాగంగానే చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆయా గ్రామాలకు సారె తీసుకువెళ్లగా జాతర నిర్వాహకులు, స్థానిక గ్రామ పెద్దలు సాదర స్వాగతం పలికి సాదరంగా సారెను స్వాగతించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం గంగమ్మ దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు.





## గ్రామకంఠాన్ని సర్వే చేసి హద్దులు చూపాలని ఎమ్మార్వో కు సిపిఐ వినతి

ప్రజా భూమి ప్రతినిధి :
శ్రీ కాళహస్తి రూరల్...



అమ్మపాలెం దళితుల గ్రామకంఠమును కాపాడాలని ఎమ్మార్వో కి సిపిఐ వినతి . శ్రీకాళహస్తి మండలం అమ్మ పాలెం దళితవాడ సుమారు 150 పై చిలుకు ఉన్న దళిత గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 117 118లలో 10 ఎకరాలు గ్రామకంఠం ఉన్నదని ఆ భూమిని చుట్టుపక్కల ఉన్న రైతులు ఆక్రమించుకొని సాగు చేస్తున్నారని సిపిఐ నాయకులు మించల శివకుమార్ సంబంధిత తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఆయన మాట్లాడుతూ శ్రీకాళహరణ మండలంలో ఉన్న అమ్మపాలెం లెక్క దాఖలలో ఉన్న దళితుల గ్రామకంఠాన్ని సర్వే చేసి హద్దులు చూపాలని ఎన్నో దుపాలుగా సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామ కంఠం చుట్టుపక్కల ఉన్న రైతులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని డిమాండ్ చేశారు ఆక్రమణదారుల వల్ల ఉన్న ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం జరుగుతున్న పట్టించుకో వలసిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంతో ఎదెచ్చగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల గ్రామకంఠాలన్నీ బడా బాబుల చేతిలోకి వెళ్ళిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా అధికారులు స్పందించి అమ్మపాలెం లో ఉన్న గ్రామ కంటా భూములను చుట్టుపక్కల హద్దులు చూపి బ్రౌన్డ్ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు వివరించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో టి మనీ నాగభూషణ అమ్మ వెంకటమ్మ లైలమ్మ చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా శ్రీకాళహస్తికి చెందిన సురేంద్రబాబు

## శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షుడిగా ఎస్ వెంకటరమణయ్య శెట్టి

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



ఈ మేరకు ఈరోజు తిరుపతి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అనుమతి మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి. షణ్ముగం వారిరువురికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. బీసీ వర్గాల అభ్యున్నతి కోసం గ్రామస్థాయి నుండి పటిష్టమైనటువంటి నిర్మాణం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా బీసీల హక్కుల కోసం నిరంతరం పనిచేయాలని ఈ సందర్భంగా వారికి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంలో షణ్ముగం పత్రిక విలేకరులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా బీసీ వర్గాల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి నిరుంకుశ వైఖరికి నిరసనగా జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో అనేక ఉద్యమాలు చేసినప్పటికీ ఇప్పటివరకు ఫలితం శూన్యమని అందుకే జాతీయ స్థాయి ఉద్యమాలు చేయడానికి బీసీ సంక్షేమ సంఘం నడుము కట్టిందని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీలు హక్కులను కాపాడుకుంటామని తెలియజేస్తూ బీసీల పార్టీ అని చెప్పుకునే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంలో ప్రధాన భాగస్వామ్యం వహిస్తున్నందున పెద్దన్న పాత్ర పోషించి బీసీల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో నియామక పత్రాలు అందుకున్న కే సురేంద్రబాబు రమణ ఎస్ వెంకటరమణ జాతీయ ప్రధాన కార్యదర్శి షణ్ముగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాధంను శ్రీకాళహస్తీశ్వరుని శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగన్నాథం పాల్గొన్నారు.



## ఏర్పేడు తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించిన సిపిఐ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



వికృతమాల పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ గృహాలలో నివసిస్తున్న నిరుపేదలకు రెసిడెన్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ రోజు ఏర్పేడు మండల రెవిన్యూ ఆఫీస్‌లో మండల రెవిన్యూ అధికారిని సిపిఐ నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సమస్యపై సానుకూలంగా స్పందించి, త్వరలోనే కాలనీని స్వయంగా సందర్శించి అక్కడ నివసిస్తున్న వారికి రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదే విషయంపై సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి.ఎమ్మార్వో తో మాట్లాడి, కాలనీలో ఉన్న పలు సమస్యలను వివరించారు. ప్రభుత్వం కేటాయించిన గృహాలలో ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్నప్పటికీ, ఇంకా రెసిడెన్సీ సర్టిఫికెట్లు లేకపోవడంతో ప్రజలు రేషన్ కార్డు, ఆధార్ వంటి పలు ప్రభుత్వ సేవలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, మండల కార్యదర్శి సి. హెచ్. శివ కుమార్, చారులత, జనార్దన్, గోవర్ధన్, సత్యనారాయణ, శ్రీనివాసుల రెడ్డి, బాబు, పుష్ప రాజ్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడిపిలుస్తోందిలో వినూత్న ప్రచార రథం -

**10వ రోజు బుచ్చినాయుడు కండ్రిగలో 50 మంది విద్యార్థుల చేరిక**

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ





తిరుపతి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిపిలుస్తోందికార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ వినూత్నంగా రూపొందించిన 36 మండలాలు -- 36 రోజులు ఇంటింటికీ ప్రచార రథం కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో 10వ రోజు బుచ్చినాయుడు కండ్రిగ మండలం లో ప్రచార రథాన్ని ఉదయం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మండలం లోని గ్రామాల్లో రథం ద్వారా ప్రచారం నిర్వహిస్తూ తల్లిదండ్రులను కలసి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా దాదాపు 50 మంది ప్రైవేటు పాఠశాల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు. కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల నమోదు పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## రామచంద్రాపురం మండలం పోలీస్ స్టేషన్ లో ఓ హెడ్ కానిస్టేబుల్ తీరు తో సర్వత్రా విమర్శలు.

ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి



పోలీస్ స్టేషన్లో ఏమి జరగాలన్న ఏం చేయాలన్న అతని అనుమతి తప్పనిసరి...? రామచంద్రాపురం మండలంలో ఇటీవల కాలంలో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులను పంచాయతీల పేరుతో వసూళ్లకు తెరలేపాడని పలు ఆరోపణలు...? సెటిల్మెంట్ ఏదైనా అతని కనుసన్నల్లోనే జరగాల్సిందే. పోలీస్ స్టేషన్ లో ఎస్సై అయిన కానిస్టేబుల్ అయిన స్టేషన్ లో ఎవరైనా సరే అతను చెప్పిందే వినాల్సిందే అంటూ బాధితులు ముందు హెచ్చులు.ఇటీవల కాలంలో ల్యాండ్ సెటిల్మెంట్లు వ్యవహారంలో కూడా తనదైన శైలిలో సెటిల్మెంట్లు చేస్తున్నారని పలు ఆరోపణలు. తను అధికార పార్టీ కోసం గతంలో సస్పెండ్ అయ్యి వచ్చానుకాబట్టి తనకు అధికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి నన్ను ఎవరు ఏమి చేయలేరు సెటిల్మెంట్ చేయడంలో తనకు తానే సాటి అంటూ బాధితుల వద్ద నుండి దోచుకుంటున్న వైనం.

## మాజీ సర్పంచ్ ఆకస్మిక మృతి

**కె. కందులవారి పల్లిలో విషాదం**

ప్రజా భూమి ప్రతినిధి చిట్వేల్



తిరుపతి జిల్లా చిట్వేల్ మండల పరిధిలోని కె. కందులవారిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటరమణ (62) సోమవారం ఆకస్మికంగా మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. సమాచారం మేరకు, సోమవారం ఉదయం ఆయన గ్రామం నుంచి చిట్వేల్‌కు వచ్చి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలోని టిఫిన్ కేంద్రంలో అల్పాహారం చేశారు.అనంతరం డబ్బులు చెల్లించేందుకు లేచిన క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలోనే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతదేహాన్ని స్వగ్రామం కె. కందులవారిపల్లికి తరలించగా, సోమవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు పలువురు ప్రజాప్రతినిధులు సానుభూతి తెలిపారు.

# కోటికి పైగా నిధులు -జమ ప్రగతి సున్నా

## -చెరివి ప్రాపర్టీ టాక్స్ పై గుసగుసలు..!!

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



పరిశ్రమలు రావడం... అదే వేగంతో ఆస్తి పన్ను కింద పంచాయతీలకు భారీగా నిధులు జమ చేసింది ఇంకేముంది ఆ పంచాయతీ లో హైటెక్ వసతులు సమకూరిందని అనుకుంటే.. మీరు తప్పులో కాలేసినట్లే..! ఇలా నిధులు జమయ్యాయి... కర్పూరం లా కనిపించకుండా పోయింది వచ్చిన నిధులతో ఏం పనులు చేశారో అర్థం కాక తలలు పట్టుకుంటోంది సత్యవేడు మండలం చెరివి పంచాయతీ. ఈ పంచాయతీ పరిధిలో నిధుల వ్యయంపై పలు అనుమానాలు ఉన్నాయని అక్కడివాసులు ఆరోపిస్తున్నారు ఆడిట్ పేరుతో అంతా కాకి లెక్కలు, నిధుల వ్యయం కు సంబంధించి సరైన రికార్డులు కూడా లేవని పలువురు అంటున్నారు ఈ పంచాయతీ పరిధిలో చెరివి, మాదన పాలెం, చిగురుపాలెం గ్రామాలు ఉన్నాయి భారీగా నిధులు వచ్చినప్పటికీ.. పై గ్రామాల్లో కనీస వసతులు మెరుగు పడకపోగా, పంచాయతీ భవనం కూడా లేకపోగా ప్రతిసారి జరిగే పంచాయతీ సర్వసభ్య సమావేశం, గ్రామ సభలు విధిలేక పాఠశాల ఆవరణలో నిర్వహించుకోవాల్సిన దుస్థితి నేటికీ ఇక్కడ నెలకొని ఉంది , అద్దె భవనంలోనే సచివాలయం ఇరుకు గదుల్లో, కనీసం సిబ్బంది రికార్డులను భద్రపరచుకోవడానికి కూడా వీలు లేక అవస్థలు పడుతున్నట్లు చెరివి పంచాయతీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**దశలవారీగా జమ- పనులు ఎక్కడ మా**

ఈ పంచాయతీ చుట్టుపక్కల హీరో మోటార్స్, మెర్క్యూరీ, జిండో విండో ఎక్స్, ఐ ఐ ఈ తదితర పరిశ్రమలు నెలకొల్పారు వీటి ద్వారా ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధిని, మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రాపర్టీ టాక్స్( ఆస్తు పన్ను) వసూలు చేసి చెరివి పంచాయతీ ఖాతాలోకి జమ చేశారు ( చెక్కుల రూపంలో ) 2022 ఏప్రిల్ మాసం నుంచి 2026 వరకు సుమారు రూ. కోటి 19 లక్షలు ఈ పంచాయతీకి ప్రాపర్టీ టాక్స్ కింద ఏపీఐఐసీ వారు చెల్లించడం జరిగిందని విశ్వసనీయ వర్గాల సమాచారం దశలవారీగా వచ్చిన నిధులు ఇలా ఉంది..2022 ఏప్రిల్ లో 55 లక్షల 60 వేలు,తదుపరి 2022 అక్టోబర్ నెలలో మరో 20 లక్షల 67 వేలు, తరువాత 20 లక్షల 96 వేలు చొప్పున జమ కాగా 2024 నవంబర్ మాసంలో 21 లక్షల 90 వేలు ఏపీఐఐసీసీ వారు పంచాయతీకి ఇచ్చారు 2025 మే మాసంలో 62లక్షలు పంచాయతీకి ప్రాపర్టీ టాక్స్ కింద నిధులు విడుదల చేశారు చెరివి పంచాయతీకి సమీపంలోని ఓ బ్యాంకులో ఉన్న ఖాతాలో చెక్కులు వేసుకుని.... ఇందులో నిధులు డ్రా చేసుకొని ఖాతాలో సున్నా బ్యాలెన్స్ పెట్టడం చర్చనీయాంసమైన విషయం ఈ కోటి 19 లక్షల మొత్తంగా వచ్చిన నిధులు... అప్పుడే కర్పూరంలా కరిగిపోయిందని పంచాయతీ వాసులు లబోదిబోమంటున్నారు

**ఐదేళ్లలో ఎనిమిది మంది బదిలీ**

ఏ పంచాయతీలో జరగని విధంగా చెరివిలో ఐదేళ్లలో ఎనిమిది మంది కార్యదర్శులు బదిలీ అయ్యారు ఇలా రావడం.. చెక్కులు రాసుకోవడం, నగదు డ్రా చేసుకోవడం... అమ్మో ఇప్పుడు వద్దు ఇక్కడ అంటూ వెళ్లిపోవడం కార్యదర్శుల వంతుగా మారింది.

**వినతులు దండి - విచారణ మొండి**

దాదాపు కోటి 19 లక్షలు వచ్చిన ఈ పంచాయతీ లో చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధి పని జరగలేదని అక్కడివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అక్కడే ఉన్న స్థానికులు కొందరు నిధులు మింగేశారు స్వామి చర్యలు తీసుకోవాలని, విచారణ చేపట్టాలని నెత్తి నోరు మొత్తుకున్నారు.. వినతుల సమర్పించారు...అధికారులు రావడం... ఆ రికార్డు లేవు... ఈ రికార్డులు లేవు... అప్పటి పంచాయతీ కార్యదర్శులు విచారణకు రాలేదంటూ చేతులెత్తేశారు ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో పరిశ్రమల నుంచి ప్రాపర్టీ టాక్స్ పంచాయతీకి జమ చేస్తున్నప్పటికీ ఆ నిధులను ఎలా మింగేసారంటూ పంచాయతీ వాసులు తలలు గోకుంటున్నారు అక్రమాలకు పాల్పడ్డవారే... ఇప్పుడేమో చట్టం న్యాయం... నిధులు రావాలి అంటూ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని మండలవాసులు మండిపడుతున్నారు

**పరిశీలించాలి : ప్రత్యేక అధికారి**

చెరివి పంచాయతీ పరిధిలో నిధుల అక్రమాలు జరిగాయని జిల్లా ఉన్నతాధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదులు అందాయి. వాస్తవాలు ఆరా తీసి అక్రమాలు జరిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం – త్రివిక్రమ రావు, ప్రత్యేక అధికారి, చెరివి.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు జిల్లా గర్వకిరీటం!

- కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ చేతులమీదుగా విద్యార్థులకు సత్కారం
- ఉత్తమ ఫలితాలతో మెరిసిన విద్యార్థులు తల్లిదండ్రులకు ఘన సన్మానం
- జాయింట్ కలెక్టర్ గోవిందరావు ప్రేరణాత్మక సందేశం
- జిల్లా పరిషత్తు, మున్సిపల్, గురుకులం పాఠశాలలకు గౌరవ కిరీటం
- తల్లిదండ్రుల త్యాగం ఉపాధ్యాయుల అంకితభావానికి గుర్తింపు
- విద్యార్థుల విజయోత్సవం జిల్లా ప్రజలకు ప్రేరణగా మారింది
- భవిష్యత్తు శిఖరాలకు దారి చూపిన విద్యా గర్వకథనం






ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి జిల్లా విద్యా రంగం మరోసారి ప్రజల గర్వకారణంగా నిలిచింది. జిల్లా పరిషత్తు, మున్సిపల్, గురుకుల పాఠశాలల్లో చదివి అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రజలకు ఒక ప్రేరణాత్మక వేడుకగా మారింది. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావం కలిసి సాధించిన విజయాన్ని అధికారులు ప్రత్యేకంగా గుర్తించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రతిభను చాటిన ఈ విద్యార్థులు జిల్లా కు గర్వకారణం. మీ కృషి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుంది అని అన్నారు. జాయింట్ కలెక్టర్ గోవిందరావు మాట్లాడుతూ, తల్లిదండ్రుల త్యాగం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, విద్యార్థుల పట్టుదల కలిసి ఈ విజయాన్ని సాధించాయి. ఇది జిల్లా విద్యా రంగానికి ఒక కొత్త దిశ అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ విజయాన్ని గుర్తించి సన్మానించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మా కృషిని గుర్తించి అభినందించిన కలెక్టర్ కి ధన్యవాదాలు. ఈ ప్రోత్సాహం మాకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుంది అని భావోద్వేగంగా తెలిపారు. ఈ సన్మానం విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపగా, తల్లిదండ్రులలో గర్వాన్ని కలిగించింది. జిల్లా ప్రజలు ఈ వేడుకను విద్యా రంగానికి ఒక కొత్త శక్తిగా భావించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని మరింత ఉన్నత విద్యా అవకాశాల వైపు దారి చూపాలని స్థానికులు కోరుకున్నారు. ఈ విజయోత్సవం జిల్లా విద్యా రంగానికి ఒక కొత్త ఆశలను నింపింది. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం కలిసి సాధించిన ఈ ఫలితాలు భవిష్యత్తులో మరింత గొప్ప విజయాలకు దారి తీస్తాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు ఈ వేడుకను ఒక చారిత్రాత్మక ఘట్టంగా భావిస్తూ, విద్యార్థుల విజయాన్ని తమ విజయంగా భావించారు. ఈ సన్మానం విద్యార్థుల భవిష్యత్తుకు ఒక వెలుగుదారి చూపుతూ, జిల్లా విద్యా రంగానికి ఒక కొత్త గర్వకథనాన్ని రాసింది.

# స్విమ్స్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి

- టీటీడీ పరిపాలన భవనం వద్ద ధర్నా
- ఈఓ, ఛైర్మన్ లు సామాన్యుల సమస్యలు పట్టించుకోవాలి
- ధార్మిక క్షేత్రంలో మానవీయతని ప్రదర్శించండి





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు. రెండేళ్లుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం... అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ ... కాళ్లు అరిగేలా పొట్ట చేత పట్టుకొని తిరుగుతున్న స్విమ్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర ఛైర్మన్ బిఆర్ నాయుడు లు ముందుకు రావాలని తాము ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. మంగళవారం నాటి ఉదయం స్థానిక కపిల్ తీర్థం రోడ్ లోని టీటీడీ పరిపాలన భవనం ఎదుట స్విమ్స్ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. గత రెండేళ్లుగా అధికారులు తమను శానిటేషన్ హోదా నుంచి తప్పించి వార్డు బాయ్ లుగా గుర్తించాలని చేస్తున్న పోరాటాన్ని పట్టించుకోకపోవడం దారుణమని సిహెచ్ నర్సింగరావు విమర్శించారు. గత ఓ ప్రస్తుత కలెక్టర్ ఎస్పీ ఆర్డిఓ స్విమ్స్ డైరెక్టర్ మరియు ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు తాము చేస్తున్న పోరాటాన్ని న్యాయమైనదని ప్రకటించి మూడు నెలలలో సమస్యను పరిష్కరిస్తామని, వేతనాలు పెంచుతామని, శానిటేషన్ హోదాను రద్దు చేస్తామని హామీని ఇచ్చారని సిహెచ్ నర్సింగరావు గుర్తు చేశారు. 10 నెలలు పూర్తవుతున్నా అమలు చేయకపోవడంతో అనివార్యమై గత 68 రోజులుగా ఎర్రటి ఎండలలో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ నాలుగు రోజు ల్లో సమస్యను పరిష్కరిస్తామన్న ఇఓ సైతం తమ గోడును పట్టించుకోవడంలేదని, ఏడాది కిందట న్యాయమైన సమస్య రెండు రోజులలో పరిష్కారం అవుతుందని ప్రకటించిన టిటిడి ఛైర్మన్ బి.ఆర్ నాయుడు సైతం పరిష్కరించకపోవడం న్యాయం కాదని అన్నారు. బుధవారం నాడు జరిగే బోర్డు సమావేశంలోనైనా ఈ సమస్యకు ముగింపు పలకాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, ఎస్ జయచంద్ర, మాధవ్, వేణుగోపాల్, బుజ్జి, వాసు, రవి, సూరి, ముత్తు, గోపి, జయమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్... అని అనుకుంటున్నారా... లేక తానీషా... ప్రభువు అని అనుకుంటున్నారా...!

## కార్యాలయాన్ని కార్ పార్కింగ్ గా మార్చిన ఘనాఘనుడు....



ప్రజా భూమి ప్రతినిధి చిల్లకూరు.

ప్రజాధనంతో... ప్రజల కోసం నిర్మించిన కార్యాలయాన్ని కార్ పార్కింగ్ గా వాడుకోవడానికి అధికారం ఎవరిచ్చారు. కష్టం తీర్చమని కార్యాలయం మెట్లు ఎక్కే ప్రజలకు అడ్డంగా కారును నిలపడం సరికాదంటున్నారు చిల్లకూరు మండల ప్రజలు. చిల్లకూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న తాసిల్దార్ ప్రయాణానికి అణువుగా ఉండడం కోసం ప్రభుత్వం అద్దెవాహనాన్ని కేటాయిస్తుంది. ఆ అద్దె వాహనానికి ప్రతినెల ప్రభుత్వం కొంత డబ్బును మంజూరు చేస్తుంది. ఇక్కడిదాకా అంతా బాగానే ఉంది... కానీ... చిల్లకూరు మండల తాసిల్దార్ కి అద్దె వాహనం అంటే అంత ఆమోదము ఎందుకో... అర్థం కాని అయోమయ స్థితిలో ప్రజలు ఇలా ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తున్న అధికారులను వెంటనే విచారణ జరిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు. బయట చెట్టు కింద పెట్టాల్సిన వాహనాన్ని కార్యాలయం మధ్యలో ఉంచడానికి కారణం ఏమిటి ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇది ఏదో బేతాళ రహస్యం లాగ అనిపిస్తుంది ఆ రహస్యం అంతేమిటో తొందర్లో తేలుద్దాం.

# పాలిటెక్నిక్ ఫలితాల్లో " శివాని" విద్యార్థుల ప్రతిభ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పాలిసెట్ 2026 ఫలితాల్లో గూడూరు పట్టణంలోని శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు 120 మార్కులకు గాను బి.వసంత కుమార్ 108 మార్కులు, కే వెంకట లోకేష్ 101 మార్కులు, డి వెంకట హర్షవర్ధన్ 89 మార్కులు, బి కావ్య 70 మార్కులు మరియు మొత్తం 23 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినట్లు కరెస్పాండెంట్ శివకుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులని అభినందించారు.

# మూడు రాష్ట్రాలలో బిజెపి ఘన విజయంతో సంబరాలు

## -పాల్గొన్న జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, రేణిగుంట

పశ్చిమబెంగాల్, అస్సాం, పాండిచ్చేరి మూడు రాష్ట్రాలలో బీజేపీ ఘనవిజయం సాధించడంతో తిరుపతి జిల్లా రేణిగుంటలో నాయకులు కార్యకర్తలు సంబరాలు చేశారు. సంబరాలలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి కాయం హరినాధరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమీషా ఆధ్వర్యంలో బిజెపి మూడు రాష్ట్రాలలో ఘనవిజయం సాధించడం బిజెపి పార్టీకి దేశవ్యాప్తంగా ఉన్న బలం ఇంకోసారి రుజువైందని తెలియజేశారు. భారతదేశంలో బిజెపి పార్టీతోనే అభివృద్ధి, డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి జరుగుతుందని హిందువులు పూర్తిస్థాయిలో బిజెపి పార్టీకి మద్దతుగా ఉన్నారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలోనే రాష్ట్రాలు అభివృద్ధి దశలో వృద్ధి చెందుతాయని. ప్రపంచంలోనే భారతదేశానికి అత్యంత విలువలు గుర్తింపు తెచ్చిన నాయకుడు మన ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు.



# వృద్ధురాలి హత్య కేసు 24 గంటల్లో ఛేదనం -- ఇద్దరు నిందితుల అరెస్ట్



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బంగారు ఆభరణాల కోసం ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలిని హత్య చేసిన ఘటనను పోలీసులు తీవ్రంగా పరిగణించి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. కేవలం 24 గంటల్లోనే కేసును ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు వివరాలు వెల్లడించారు. చెర్లోపల్లి గ్రామానికి చెందిన 62 ఏళ్ల టి. లోకేశ్వరి మే 1 రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో హత్యకు గురయ్యారు. మరుసటి రోజు ఉదయం స్పందన లేకపోవడంతో బంధువులు ఇంటిలోకి వెళ్లి చూడగా మృతదేహం కనిపించింది. శరీరంపై గాయాలు ఉండటం, అదే ఇంట్లో అద్దెకు ఉంటున్న రెడ్డప్ప, మహాలక్ష్మి కనిపించకపోవడంతో అనుమానాలు తలెత్తాయి. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని క్రైమ్ అడిషనల్ ఎస్పీ, అడిషనల్ ఎస్పీ (ఎల్ అండ్ ఓ), డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, సాంకేతిక బృందాల సమన్వయంతో విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మే 4 సాయంత్రం కాలూరు సమీపంలో నిందితులు రెడ్డప్ప, మహాలక్ష్మిని అదుపులోకి తీసుకుని విచారించగా, ఆర్థిక ఇబ్బందుల కారణంగా వృద్ధురాలిని హత్య చేసి ఇంట్లోని రూ. 50,000 నగదు మరియు నగలు అపహరించినట్లు ఒప్పుకున్నారు. దొంగిలించిన నగలను విక్రయించే ప్రయత్నంలో అవి గిల్ట్ నగలు అని తెలిసి, కేసు నుంచి తప్పించుకునేందుకు విజయవాడకు పారిపోతున్న సమయంలో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ. 14,000 నగదు మరియు గిల్ట్ నగలు స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒంటరిగా నివసించే వృద్ధులు, మహిళలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లు అద్దెకు ఇవ్వేముందు అద్దెదారుల పూర్తి వివరాలు తప్పనిసరిగా ధృవీకరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. కేసును వేగంగా ఛేదించిన తిరుపతి రూరల్ ఇన్స్పెక్టర్ మద్దయ్యాచారి, ఎస్ఐ లోకేష్ కుమార్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# బెంగాల్ లో బీజేపీగెలుపు-దేశానికే మలుపు: చంద్రగిరిలో బీజేపీ -సంబరాలు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో మండల భారతీయ జనతా పార్టీ బెంగాల్ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా మంగళవారం రోజున చంద్రగిరి లోని టవర్ క్లాక్ జంక్షన్ నందు బీజేపీసీనియర్ నాయకులు, మండల నాయకులుతో విజయోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగినది, చంద్రగిరిలో టపాకాయలు పేల్చి, ప్రజలకు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు కాకిమాను మునిరాజ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశాన్ని నాశనం చేస్తుంటే మమతా బెనర్జీ వెస్ట్ బెంగాల్‌ని భ్రష్టు పట్టించింది. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో డబల్ ఇంజన్ సర్కారు వలన వెస్ట్ బెంగాల్ అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. ఈ గెలుపు బెంగాల్ ప్రజల అభివృద్ధికి మలుపు అని కొనియాడారు. ఈ కార్యక్రమము లో చంద్రగిరి మాజీ సర్పంచ్ ఎస్. ముని గంగి రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు టీ. సుబ్రహ్మణ్యం యాదవ్, జిల్లా ఐటీ కో కన్వీనర్ సునీల్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు దొరస్వామి, మండల కమిటీ నాయకులు, మోహన రాజు, టి ఏ వి ప్రసాద్, జి. శశి కుమార్, ఇందు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవనం నిర్మించండి...

## ప్రజా సమస్య పరిష్కారిక వేదికలో తాసిల్దార్ కు అర్జీ...



ప్రజా భూమి ప్రతినిధి పెళ్లకూరు.

తిరుపతి జిల్లా, పెళ్లకూరు మండలం లోని ఎస్సీ కాలనీలో అంగన్వాడి భవనం నిర్మించాలంటూ పెళ్కాకూరు మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కన్నలి వాసు, సోమవారం నిర్వహించిన ప్రజా సమస్య పరిష్కారిక వేదికలో తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కన్నలి వాసు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో అంగన్వాడి భవనం లేక పోవడం వల్ల చిన్న పిల్లలు, గర్భవతులు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఉన్న గదిలో తాతకాలికంగా ఏర్పాటు చేసిన అంగన్వాడికి వెళ్లాల్సి వస్తుంది... అలా వెళ్లే క్రమంలో పిల్లలు, గర్భిణీలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు... కనక ఎస్సీ కాలనీలో అంగన్వాడి భవనాన్ని వీలైనంత తొందరగా ఏర్పాటు చేయాలని తాసిల్దార్ నీ కోరడం జరిగిందంటూ తెలియజేశారు...

# మహనీయుడు కార్ల్ మార్క్స్

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్. ప్రభాకర్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

మహనీయుడు కార్ల్ మార్క్స్ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.ప్రభాకర్ పేర్కొన్నారు.



గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో కార్ల్ మార్క్స్ 208 వ జయంతి సందర్భంగా గూడూరు సీపీఐ నియోజకవర్గ సమితి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ ససందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ చరిత్ర గతిని నిర్ణయించేవి ఆర్థిక పరిస్థితులే కానీ రాజకీయ మత , సాంస్కృతిక పరిస్థితులు కావు అని చెప్పిన గొప్ప తత్వవేత్త అని పేర్కొన్నారు. కమ్యునిజం, మార్క్సిజశీ,సామ్యవాదం , భౌతిక వాదం అన్నిటికీ మూలం కార్ల్ మార్క్స్ అని పేర్కొన్నారు. ఆయనకు రాజకీయం, సామాజిక శాస్త్రం , కార్మిక సంబంధాలు , చరిత్ర వర్గ పోరాటాలు ఇలా ప్రతి దాని పట్ల అభిరుచి కల్గి ఉన్నారన్నారు. ఆయన రాసిన పెట్టుబడి లోకానికి ఓ దిక్సూచి అని పేర్కొన్నారు. కార్ల్ మార్క్స్ , ఎంగెల్స్ కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక వ్రాసారు. ఈ ప్రణాళిక ద్వారా ప్రపంచం అంతా కమ్యునిజం అభివృద్ధి చెందిందన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక సామ్రాజ్య వాదానికి , పెట్టుబడి దారి విధానానికి గొడ్డలి పెట్టు లాగ , కార్మిక వర్గానికి మార్క్స్ వ్రాసిన ప్రణాళిక అన్ని విధాలుగా దిక్సూచి లాగా మారిందన్నారు. నేటి యువత మార్క్స్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ అధ్యక్షులు జి. శశి కుమార్ , నియోజకవర్గ సహాయక కార్యదర్శి జమాలుల్లా, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , అన్వేష్ ,ఏ. ఐ.ఎస్. ఎఫ్ నాయకులు రిజ్వాన్ , హర్షద్ , దీవెన్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.


# అధ్వాన్నంగా మారిన తిలక్ నగర్ రహదారి

## ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు రెండో పట్నంలోని తిలకనగర్ ప్రధాన రహదారి ఆధ్యానంగా తయారయిందని రోడ్డుపై కంకర తేలి గుంటలు పడటంతో వాహనాదారులు విద్యార్థులు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ఈ రహదారిపై ప్రయాణం నరక ప్రాయంగా మారిందని తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ రోడ్డుఆర్ అండ్ బి పరిధిలోకి వస్తుందా లేదా మున్సిపాలిటీ పరిధిలోకి వస్తుందనేది అధికారులు పరిశీలించకుండా కాలయాపన చేస్తున్నారని దీనివల్ల అటు వాహనదారులకు కాలేజీ విద్యార్థులకు పాదాచార్లకు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు మీద కంకర తేలినందున రోడ్డు పక్కన నివాస గృహాల మీద వాహనదాలకింద పడే కంకర రాళ్లు పడుతున్నాయని అనేక ప్రమాదాలకు నిలయంగా మారిందని ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని తక్షణం అధికారులు రోడ్డు రిపేర్ చేయించవలసిందిగా స్థానిక ప్రజలు విద్యార్థులు వాహనదారులు కోరుతున్నారు.



## దుర్గా ప్రసాద్ మాయ మాటలకు రైతులు మోసపోవద్దు
### - రైతు సంఘం ఉపాధ్యక్షులు టి ప్రకాష్ రావు

ప్రజాభూమి ప్రతినిధి: తొట్టంబేడు



తొట్టంబేడు పంచాయతీ చిలకవారికండ్రిగ గ్రామం భూ అమృత్ కేంద్రం దగ్గర మండల రైతులతో తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మే 1 వతేదీ శుక్రవారం దుర్గా ప్రసాద్ గ్రామ బజార్ యూట్యూబ్ ఛానల్ ద్వారా రైతులందరికీ చేసిన విజ్ఞప్తిలో గతంలో వారు కారాకొల్లు గ్రామ గల్లా చంద్రశేఖర్ అనే శాస్త్రవేత్త ద్వారా రైతులకు అవసరమైన ఉత్పత్తులను తయారు చేయించి, శ్రీకాళహస్తి మండలంలో ఏదో సర్వే నెంబరు ద్వారా అందజేశాము . ఇంకా కొంత హెర్బల్ నిల్వ ఉందిని, కారాకొల్లు గ్రామ శాస్త్రవేత్త గల్లా చంద్రశేఖర్, వారి బృందం మీద కోర్టుకు పోవడం జరిగినది. మరి ఇప్పుడు జూలై నెల 15 వతేదీ తరువాత మా హెర్బల్ ప్రొడెక్టులను మార్కెట్ లోకి వస్తుందని రైతులు అర్థం చేసుకొని మాకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శాస్త్రవేత్తలు మీద కోర్టుకు పోయిన మీరు ఈ హెర్బల్ ప్రొడెక్టు ఏవిధంగా ఇస్తారు? దీనిని తయారు చేసిన శాస్త్రవేత్త ఎవరు? ఈ ప్రొడెక్టులకు సంబంధించిన పెటెంట్ ఎవరిది ? అను విషయములను మీ గ్రామ బజార్ ద్వారా రైతు సోదరులందరికీ తెలియజేయవలసిన బాధ్యత మీ మీద ఉంది. లేదా మీ గ్రామ బజార్ ద్వారా సదరు నకిలీ మందులను తయారు చేసి రైతులను మోసం వారి ప్రాణాలుతో చెలగాటం ఆడటం వారి అమాయకత్వాన్ని ఉపయోగించుకొని తద్వారా ఆర్థికంగా లబ్ధి పొందాలను కోవడం దుర్మార్గమైన ఆలోచన మానుకొని సమాజానికి అన్నం పెట్టే రైతులకు ద్రోహం చేయకుండా ఉండాలని అని తెలిపారు. ఈ నకిలీ మందులను తయారు చేసే రైతులకు సరఫరా చేయదలిస్తే మీ మీద చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని తిరుపతి పార్లమెంట్ రైతు సంఘం ఉపాధ్యక్షుడు ప్రకాష్ రావు, మండల రైతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు టి ప్రకాష్ రావు, మండల రైతులు, అంజూరు రఘురామయ్య, పి వెంకటేశ్వర్లు, కే హరి నాయుడు, కందేరి రాజా నాయుడు, మద్దినేని మురళి నాయుడు, బెజవాడ హరిబాబు, డి. ఢిల్లీ, గాలి లోకేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ క్వార్టర్స్ స్థలంపై మళ్లీ అక్రమ నిర్మాణాలు
### - చర్యలు తీసుకోని పోలీసులపై విమర్శలు

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి



చంద్రగిరి నడిబొడ్డున ఉన్న పోలీస్ క్వార్టర్స్ స్థలం మళ్లీ అక్రమ నిర్మాణాలకు గురవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అత్యంత ఖరీదైన ఈ స్థలాన్ని లక్ష్యంగా చేసుకుని కొందరు కబ్జాదారులు తిరిగి ఆక్రమణలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇదే స్థలం ఆక్రమణలకు గురవుతుండటంతో అప్పటి ఎస్పీలు గోపినాథ్ జెట్టి, అప్పలనాయుడు ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, స్థలాన్ని రక్షించేందుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ప్రస్తుతం మళ్లీ అదే స్థలంలో అక్రమ నిర్మాణాలు వెలసడం గమనార్హంగా మారింది. రోజురోజుకు ఆక్రమణలు పెరుగుతున్నప్పటికీ సంబంధిత పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది. పోలీసుల స్వంత స్థలం అయినప్పటికీ రక్షణ చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, అక్రమ నిర్మాణాలను తొలగించి పోలీస్ క్వార్టర్స్ స్థలాన్ని రక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వేసవికాలం అంటూ ఈత సరదా బాలుడు మృతి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చిన్నబ్బ గుంట గ్రామంలో హృదయ విదారక సంఘటన చోటుచేసుకుంది. వేసవికాలం రావడంతో పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోమని జిల్లా కలెక్టర్ నుంచి మొదలుపెడితే ప్రతి ఒక్క అధికారి కూడా పిల్లల విషయంలో వేసవి కాల సమయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోమని పదేపదే ప్రింట్



మీడియా ద్వారా ఎలక్ట్రాన్ మీడియా ద్వారా తెలియజేస్తున్నప్పటికీ కొన్నిచోట్ల ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరమని అధికారులు తెలియజేస్తున్నారు. వివరాలు గున్ని శెట్టి రవితేజ. తండ్రి చిన్నబ్బా. తల్లి బత్తెమ్మ. రవితేజ కందాడు ప్రైమరీ స్కూల్ నందు నాలుగో తరగతి చదువుతున్నాడు. ఇతనికి తల్లి బత్తెమ్మ చిన్న వయసులోనే చనిపోవడంతో తండ్రి దగ్గరే ఉంటున్నాడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రవితేజ ఈ వేసవి కాల సమయంలో ఈతకు సరదాగా వెళ్లి నీటిలో మునిగి చనిపోవడం జరిగింది. రవితేజ తండ్రి చిన్నబ్బా ఆవేదన చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టుకున్నారు. రవితేజ మరణంతో ఆ గ్రామంలో విషాదఛాయలనుకున్నాయి . ఈ యొక్క నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం వైపు నుంచి ఆపన్న హస్తం అందించి ఆ కుటుంబానికి తోడుగా నిలవాలని అక్కడ విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరు కోరుకున్నారు. ఇలాంటప్పుడు ఆ కుటుంబానికి భరోసాగా ప్రభుత్వమే కాకుండా స్వచ్ఛంద సేవా సంస్థలు సహాయార్థం అందించాలని ఆ యొక్క తండ్రి ఆవేదనకి ప్రతి ఒక్కరు తోడుగా అండగా నిలవాలని ఆ తండ్రికి ధైర్యం కల్పించాలని ఆ గ్రామ ప్రజలందరూ కోరుకున్నారు.

## నాయుడుపేట పోలేరమ్మ జాతరకు 300 మందితో భారీ బందోబస్తు: డిఎస్పీ చెంచుబాబు

ప్రజాభూమి ప్రతినిధి నాయుడు పేట టౌన్



నాయుడుపేట పట్టణంలో అత్యంత వైభవంగా జరిగే శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతరను పురస్కరించుకుని పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, జాతర ప్రశాంతంగా ముగిసేలా డిఎస్పీ చెంచుబాబు గారి నేతృత్వంలో మొత్తం 300 మంది సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తులో భాగంగా సూళ్ళూరుపేట సీఐ ఎం. మురళీకృష్ణ, నాయుడు పేట సీఐ సంగమేశ్వరరావు, నాయుడుపేట టౌన్ సీఐ టి.వెంకటేశ్వర్లు మరియు వెంకటగిరి సీఐ ఎం.రోశయ్యలతో కూడిన నలుగురు సీఐల బృందం పర్యవేక్షణలో 15 మంది ఎస్సైలు బాధ్యతలు నిర్వహిస్తారు. వీరితో పాటు 260 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు మరియు మహిళా భక్తుల భద్రత కోసం ప్రత్యేకంగా 25 మంది మహిళా పోలీసులు విధుల్లో ఉంటారు. జాతర జరిగే ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచుతామని, భక్తులు పోలీసులకు సహకరించి జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని అధికారులు కోరారు.

## జపాలి హనుమాన్ జయంతి ఉత్సవాలకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి ఆహ్వానం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



మే 12వ తేదీన జరగనున్న శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని, తిరుమల జపాలి తీర్థం మరియు పాపవినాశనం ఆంజనేయ స్వామి ఆలయ రిటర్నింగ్ అధికారి అర్జున్ దాస్ జీ నేతృత్వంలో అర్చక బృందం మంగళవారం తుడా కార్యాలయంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ శివ నారాయణ, శ్రీ వేణుగోపాల్ స్వామి చైర్మన్ కి వేదాశీర్వచనం అందించారు. అనంతరం హనుమాన్ జయంతి పర్వదినం నాడు జపాలి మరియు పాపవినాశనం క్షేత్రాల్లో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా చైర్మన్ కి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## సంకటహార చతుర్థి
### శ్రీ అంజంజి వినాయక స్వామి కి ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి



దక్షిణ కాశీగా పేరెగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వాయు లింగేశ్వర స్వామి దేవస్థానంలో సంకటహార చతుర్థి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణము నందు గల శ్రీ అంజంజి వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమము, హారతులు, ధూప దీప నైవేద్యాలు ఆలయ అర్చకులచే నిర్వహించడమైనది. సదరు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ , ఆలయ అర్చకులు వేద పండితులు, ఆలయ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన వివేకానంద కోచింగ్ సెంటర్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,




కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో ట్రెండ్ సెట్టర్ శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్ అని తెలియజేసిన పూర్వ కోచింగ్ సెంటర్ విద్యార్థి మరియు ఐ ఐ ఐ టి నూజివీడు విద్యార్థిని అమృత. 114/120 మార్కులతో జిల్లా రికార్డు. నిన్న విడుదలైన ఆంధ్రప్రదేశ్ పాలీసెట్ 2026 ఫలితాలలో శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్ అనిర్వచనీయ విజయం. 114/120 మార్కులతో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రంగంలో ట్రెండ్ సెట్ చేసిన శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోచింగ్




సెంటర్ పూర్వ విద్యార్థిని మరియు ఐఐటి నూజివీడు విద్యార్థిని అమృత మాట్లాడుతూ " స్థాపించిన మూడు సంవత్సరాల కాలంలోనే రాష్ట్రస్థాయిలో 114,100,99, 98,97,96.... మార్కులతో సంచలనం. పరీక్షకు హాజరైన 41 మంది విద్యార్థులు. 41 మంది విద్యార్థులకు రాష్ట్ర ర్యాంకులతో అద్భుతమైన విజయం సాధించారు అన్నారు. వెంకటేష్ అనే విద్యార్థి 114/120 మార్కులు సాధించారు అన్నారు. విద్యార్థుల అకుంఠిత దీక్ష, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వలనే ఈ విజయం సాధ్యమైంది అన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా తరగతులు నిర్వహించడం అదేవిధంగా మోక్ టెస్ట్ లు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు పరీక్ష మీద అవగాహన రావడం ద్వారా విజయం సాధించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ కన్వీనర్ మల్లికార్జున మాట్లాడుతూ " ఈ విజయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు, మా కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులకు విద్యార్థులకు అంకితమిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు మా మీద ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలియజేశారు. మా కోచింగ్ సెంటర్ నందు ఒక ప్రణాళికా బద్ధంగా కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని అందువల్లనే ఇంతటి అద్భుతమైన విజయాన్ని సాధించగలిగామన్నారు. విద్యార్థులు ముస్ముందు తమ జీవితాల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు దయాకర్ హరికృష్ణ రేఖ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శెభాష్... డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు..!
### ఉత్తమ విద్యార్థినికి రూ. 5 వేల బహుమానం..!- ముక్కంటి శేషవస్త్రంతో ఘన సత్కారం..!

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి



విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో తానెప్పుడూ ముందుంటానని ప్రముఖ సంఘసేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు మరోసారి నిరూపించుకున్నారు. పదవ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాన్ని అందుకుని, శ్రీకాళహస్తి ఖ్యాతిని చాటిన విద్యార్థిని సాయి పూజితను ఆయన స్వయంగా అభినందించి, తన పెద్ద మనసును చాటుకున్నారు.

పట్టణంలో మొదటి.. జిల్లాలో రెండో స్థానం

శ్రీకాళహస్తి పట్టణం బాబు అగ్రహారం ఉన్నత పాఠశాలకు చెందిన సాయి పూజిత పదవ తరగతి పరీక్షల్లో 594 మార్కులు సాధించి రికార్డు సృష్టించింది. ఈ ఫలితాల్లో ఆమె శ్రీకాళహస్తి పట్టణంలో మొదటి స్థానంలో నిలవడమే కాకుండా, చిత్తూరు జిల్లాలోనే రెండవ స్థానాన్ని కైవసం చేసుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. నిరుపేద నేపథ్యం నుండి వచ్చి, పట్టుదలతో చదివి జిల్లా స్థాయి ర్యాంకు సాధించిన పూజిత కృషిని పట్టణ ప్రజలు వేనోళ్ల కొనియాడుతున్నారు.

ప్రోత్సాహక బహుమతితో గౌరవం : ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు, మంగళవారం విద్యార్థిని స్వగృహానికి వెళ్లారు. సాయి పూజితకు శ్రీకాళహస్తి ముక్కంటి శేషవస్త్రాన్ని కప్పి ఘనంగా సత్కరించారు. విద్యార్థిని పైచదువులకు తోడ్పాటుగా రూ. 5,000 (ఐదు వేల రూపాయలు) నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు తలచుకుంటే అసాధ్యమైనది ఏదీ లేదని సాయి పూజిత నిరూపించింది. ఇలాంటి ప్రతిభావంతులకు సమాజం అండగా ఉండాలి" అని పిలుపునిచ్చారు.

మారిని కోటేశ్వరబాబు సేవాపథం

డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు కష్టాల్లో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించే గొప్ప మానవతావాదిగా పేరుగాంచారు. విద్య, సామాజిక రంగాల్లో ఆయన అందిస్తున్న సేవలు అనన్యం. ఒక సాధారణ విద్యార్థినిని వెతుక్కుంటూ వెళ్లి ఆమెను సత్కరించడం ద్వారా ఆయన తనలోని నిరాడంబరతను, సేవా నిరతిని చాటుకున్నారు. "శెభాష్ కోటేశ్వరబాబు !" అంటూ పట్టణ ప్రజలు, విద్యావేత్తలు ఆయనను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విలేకరి పురుషోత్తం రాయల్, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొని డాక్టర్ కోటేశ్వర బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గత ఏడాది కూడా శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి పాఠశాలకు చెందిన విద్యార్థికి ఇదే తరహాలో రూ .5000 ప్రోత్సాహక బహుమతి ఇచ్చారు. విద్యా సామాగ్రి పంపిణీ సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు ఈ బహుమతి అందజేశారు.

## అందరి సహకారంతో గంగ జాతరను ఘనంగా నిర్వహిద్దాం : ఇంచార్జి కమిషనర్ శారదా దేవి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, పాలకమండలి సమన్వయంతో పనిచేసి తాతయ్యగుంట గంగజాతరను ఘనంగా నిర్వహిద్దామని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు. గంగజాతర ఏర్పాట్లపై మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో ఇంచార్జి కమిషనర్, ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. గంగమ్మ తల్లి విశ్వరూప దర్శనం చివరి రోజు వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గంగ జాతర లో ఎవరికీ కేటాయించిన విధులను వారు చక్కగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఆలయ పరిసరాలతో పాటు, నగరంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. భక్తులకు ఇబ్బంది లేకుండా పలు ప్రాంతాల్లో త్రాగునీరు సౌకర్యం, మజ్జిగ పంపిణీ చేయాలని తెలిపారు. అలాగే పోలీస్ అధికారులతో కలసి సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో బాణాసంచా నిషేదించామని, అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల క్యూ లైన్ల నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని తెలిపారు. వాహనాలు ఎక్కడపడితే అక్కడ ఉంచకుండా పార్కింగ్ స్థలాల్లో ఉంచేలా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచంచారు. పొంగళ్ళు పెట్టేందుకు మార్కెట్ లో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎండ వేడిమి నుండి భక్తులకు ఉపశమనం కలిగేలా పందిళ్ళు ఏర్పాటు చేశామని, ఆ ప్రాంతాల్లో ట్యాంకర్ ద్వారా నీరు చల్లే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జంతు బలులు ఇచ్చే స్థలంలో ఎప్పటికప్పుడు నీటితో శుభ్రం చేయాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో వచ్చిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి సామర్థ్యాన్ని పరిశీలించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. నగరంలోని ఏడు గంగమ్మల ఆలయాల వద్ద పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా అందరూ సమన్వయం చేసుకుని జాతరను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, తుడా ఎస్.ఈ.రవీంద్ర, డి ఎస్పీలు భక్తవత్సలం, ఆలయ ఈ.వో.జయకుమార్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్,టిటిడి,ఆర్టిసి, వైద్య ఆరోగ్య శాఖ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## టివికే పార్టీ అధ్యక్షుడు విజయ్ అభిమానులు విజయోత్సవ సంబరాలు

**-కలలు కన్నాడు...పోరాడి సీఎంగా గెలిచాడు.**

### -ఎస్.ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాసారం గోపాల్ మాదిగ

ప్రజాభూమి ప్రతినిధి నాయుడు పేట టౌన్



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సినీ నటుడు విజయ్ స్థాపించిన (టివీకే)తమిళ వెట్రికలగ పార్టీ అత్యధిక స్థానాలను సాధించటంతో సోమవారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఎన్.ఎస్.ఆర్ కాలనీలో ఎస్ఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మాసారం గోపాల్ ఇంటి వద్ద అంబరాన్ని అంటినా సంబరాలను జరుపుకున్నారు. సినీ నటుడు హీరో విజయ్ గెలుపొందన సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు. తమిళనాడులో దళపతి విజయ్ గెలుపొందిన సందర్భంగా అధ్యక్షులు మాసారం గోపాల్ నివాసం వద్ద టపాకాయలు పేల్చి, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ ను అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాసారం గోపాల్ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో సరికొత్త అధ్యాయం జరిగిందనీ ముందుగా మా మాదిగ జాతి దళిత దళపతి ముద్దుబిడ్డ ప్రముఖ సినీ నటుడు యువత ఐకాన్ స్టార్ విజయ్ (టివీకే)పార్టీనీ స్థాపించి అతి తక్కువ కాలంలోనే తమిళనాడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబోతున్న టీవీకే పార్టీ అధినేత మా దళపతి విజయ్ కి హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశారు. అనంతరం ఇంతటి ఘనవిజయం ఇచ్చిన తమిళనాడు రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా ప్రస్తుత రాజకీయాల్లో ప్రజలు ఆశయాలను నెరవేర్చే నాయకుడిగా దళితుల్లో ఇది ఒక చరిత్ర అని ముందు ముందుగా విజయ్ ఎంతో ఎత్తుకి ఎదుగుతాడని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం దళపతి అభిమానులు"సీఎం విజయ్"సీఎం విజయ్"అంటూ నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని ఘనంగా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఆర్ కాలనీ యువత మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంపై ఆకస్మిక తనిఖీ -
### అభివృద్ధికి చైర్మన్ గురువారెడ్డి దిశానిర్దేశం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల కేంద్రంలో ని శాఖ గ్రంథాలయాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించి రికార్డులు, పుస్తకాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ని



ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులను పుస్తక పఠనం వైపు మళ్లించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. గ్రంథాలయంలో 7,000కు పైగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, త్వరలో ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలను కూడా ప్రారంభించనున్నట్లు చెప్పారు. అనంతరం స్థానిక నాయకులు, పాఠకులతో సమావేశమై అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు ఎం. సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో చైర్మన్‌కు ఘన స్వాగతం పలికారు. నాయకులు మధు నాయుడు, రవి నాయుడు, వీరరాఘవులు, బాబు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 11
బుధవారం 05 మే 2026

# నలుగురి ప్రాణాలు కాపాడిన డయల్ 112 కాల్

## భర్త వేధింపులతో ముగ్గురు పిల్లలతో కలిసి రైలు కిందపడి ఆత్మహత్యచేసుకోవాలనుకున్న మహిళను కేవలం 10 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకొని కాపాడిన బ్లూ కోల్ట్ పోలీసులు .సెల్యూట్ చేస్తున్న జనం

## తక్షణంస్పందించిసకాలంలోఘటనా స్థలానికి చేరుకొని కాపాడినసిబ్బందినిఅభినందించిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్



ప్రజా భూమి, కడప సిటీ :
ఇద్దరు బ్లూ కోల్ట్ పోలీసుల సమయస్ఫూర్తి,వేగవంతమైన స్పందన ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న నలుగురిని కాపాడగలిగింది.డయల్ 112 కు సమాచారం ఇవ్వడంతో తక్షణమే స్పందించి కేవలం 10 నిమిషాల్లో ఘటనాస్థలానికి చేరుకొని రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకుని తనువు చాలించాలనుకున్న మహిళ, ఆమె ముగ్గురు పిల్లలను సురక్షితంగా కుటుంబసభ్యుల చెంతకు చేర్చి అప్పగించి శభాష్ పోలీస్ అనిప్రజలు, పోలీస్అధికారుల మన్ననలు పొందారు. నిమిషం ఆలస్యమైనా రైల్వేస్టేషన నుండి బయలుదేరిన ఓ రైలుక్రింద పడి నలుగురు విగత జీవులు గా మిగిలేవారు. చెన్నూరు పరిధిలోని శాటిలైట్ సిటీలో ఉం టున్న ఓ మహిళ భర్త వేధింపు లతో తట్టుకోలేక తనముగ్గురు పిల్లలను తీసుకుని ఇంటి నుం డి వెళ్ళిపోయింది.ఈ మేరకు మంగళవారం ఉదయం 10: 55 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్ళిపోయి ఆత్మహత్య చేసుకునేందుకు వెళ్లినట్లు సమీప బంధువులు డయల్ 112 కు కాల్ చేసి సమాచారం ఇచ్చారు. వెంట నే కమాండ్ కంట్రోల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు సిబ్బందిని అప్రమత్తం చేశారు సి.పీ బ్రౌన్ లైబ్రరీ సమీపంలో విధులు నిర్వర్తిస్తున్న బ్లూ కో ల్ట్ బిసి-3 సిబ్బంది కానిస్టేబు ళ్లు సుబ్బారాయుడు పీసీ 982, జి.రాజీవ్ కుమార్ పీసీ 2090 లు చాకచక్యంగా, సమ యస్ఫూర్తితో వ్యవహరించి మహిళకు ఫోన్ చేసి మాటల్లో పెట్టి సదరు మహిళ తన ముగ్గురు పిల్లలతోకడప రైల్వే స్టేషన్ నుండి తిరుపతి వెళ్లే రైలు మార్గంలో ఉన్నట్లు తెలుసుకున్నారు.ట్రాక్ వెంబ డి గాలిస్తూ ట్రాక్ పై ఉన్న బా ధిత మహిళ, ముగ్గురు 11, 10, 8 సం.ల వయసున్న పిల్లలను సురక్షితంగా కాపాడ రు.కుటుంబసభ్యులకు సమా చారంఅందించి.వారికికౌన్సిలింగ్ చేసి అప్పగించారు. కుటుంబ సభ్యులు తాము పోలీస్ శాఖకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తములో పాల్గొన్న సిబ్బందిని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ అభినందించారు.కడపఇంచార్జ్ డి.ఎస్పీ ఇ. బాలస్వామి రెడ్డి పర్యవేక్షణ లో వేగంగా స్పందించి ఘటన స్థలానికి చేరుకొనిచాకచక్యంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించి నలుగురి ప్రాణాలను కాపాడి సురక్షితంగాకుటుంబ సభ్యులకు అప్పగించిన బ్లూకోల్ట్సిబ్బంది కానిస్టేబుళ్లు సుబ్బారాయుడు పీసీ 982,జి.రాజీవ్ కు మార్ పీసీ 2090 లను జిల్లా ఎస్.పి షెల్కేనచికేత్విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ప్రత్యేకంగా అభినం దించారు. బలవన్మరణం ఒక్క క్షణపాటులోతీసుకునేఅత్యంత భయంకరమైన నిర్ణయం. ఆవేశంతోపాటుఎంతో ఉద్వేగంతోక్షణాల్లోఇకజీవించలేనంటూ జీవితానికి స్వస్తి పలికే పొరపాటునిర్ణయం.క్షణికావేశంతో ప్రాణాలు తీసుకునే ఆ సమయంలో గనుక తాను తీసుకునేనిర్ణయంతప్పు. నీకంటేసమస్యలతో సతమతమవుతున్న వారు ఎందరో కాలంతో పోరాడి ఎలాబ్రతుకుతున్నారో చూడు.. నీకొచ్చిన కష్టం ఏపాటిది.. అని అలోచించి ఆత్మస్థైర్యంతో జీవించాలి అని జిల్లా ఎస్పీ తెలియపరిచారు.

# పాలిటెక్నిక్ ఎంట్రన్స్‌లో రాష్ట్ర ర్యాంకుల పంట -- గ్రామ విద్యార్థుల అద్భుత ఫలితాలు




ప్రజాభూమి,పులివెందుల
స్నేహిత అమృత హస్తం సేవాసమితి -- ఉచిత విద్యా సేవా కార్యక్రమంలో భాగంగా గత 17 సంవత్సరాలుగా నిరంతరంగా సాగుతున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యా య బృందం చే నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం, ఈ సంవత్సరం కూడా విశేష ఫలితాలను సాధించి మరోసారి తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది. గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు మార్గదర్శిగా నిలుస్తూ, విద్యను సేవగా భావించిన ఈ బృందం కృషి ఫలితంగా అనేక మంది విద్యార్థులు ఉత్తమ రాష్ట్ర ర్యాంకులను సాధించారు.ఉత్తమ రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులు చాపాటి వేదవ్యాస్ రెడ్డి -- 115 మార్కులు (ర్యాంక్ 289),తల్లం చంద్రదీపిక -- 114 మార్కులు (ర్యాంక్ 387),గజ్జల గిరీష్ రెడ్డి -- 112 మార్కులు (ర్యాంక్ 618),గంగా దీపిక -- 95 మార్కులు (ర్యాంక్ 4076),సింధు భైరవి -- 92 మార్కులు (ర్యాంక్ 4899),మహమ్మద్ సుఫియాన్ -- 91 మార్కులు (ర్యాంక్ 5379), రూప -- 89 మార్కులు (ర్యాంక్ 6016),భరత్ రెడ్డి -- 87 మార్కులు (ర్యాంక్ 6851),నలోని -- 88 మార్కులు (ర్యాంక్ 6470),రాజేశ్వరి -- 88 మార్కులు (ర్యాంక్ 6488),నిహారిక -- 85 మార్కులు (ర్యాంక్ 7589)లు ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సత్కార కార్యక్రమంలో, లెక్చరర్ ఓబుల్ రెడ్డి, లింగాల మండల విద్యా శాఖ అధికారి రామకృష్ణయ్య, వెంకటనారాయణ, మహేశ్వర రెడ్డి, శేష మహేశ్వరమ్మ, శ్రీదేవి, విజయానందన్ రెడ్డి, వీర భాస్కర్ తదితరులు పాల్గొని, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికలు లు, స్వీట్లు అందజేశారు.ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించా లనే సంకల్పంతో 17 సంవత్సరాలుగా ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాము. ఈ విజయాలు మా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం నిస్వార్థ సేవకు ప్రతీక. వారి అంకితభావం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి తమ సమయాన్ని, శ్రమను అంకితం చేస్తున్న ఉపాధ్యాయులు, సహాయకులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రగిరి మండలంలో పౌరసరఫరాల శాఖ అధికారుల నిర్లక్ష్యం..!

## - కాలం చెల్లిన సరుకులను రేషన్ దుకాణాల ద్వారా పంపిన చేస్తున్న వైనం..




ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:
ప్రజలప్రాణాలతోచెలగాటమాడుతున్న అధికారులు.5 నెలల క్రితం కాలం చెల్లిన కంది పప్పు ను అంటగడుతున్న డీలర్. కాలం చెల్లిన కందిపప్పును తినడం ద్వారా ఫుడ్ పాయిజన్ అయితే ఎవరు బాధ్యులు.అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న ప్రజలు.కాలం చెల్లిన కందిపప్పును సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.మండల వ్యాప్తంగా ఎక్కడా కందిపప్పు పంపిణీ చేయని అధికారులు. కేవలం ఆ ఒక్క రేషన్ దుకాణంకు కేటాయించడం వెనుక మర్మమేమిటి.అక్కడి వారి నిరక్ష్యరాశులనే నా..? 5 నెలలుగా కంది పప్పును ఎక్కడ దాచారంటూ అనుమానిస్తున్న ప్రజలు. గోడౌన్ ఇంచార్జ్ అవినీతికి తార్కాణాలు భావిస్తున్న ప్రజలు. 4 రోజుల క్రితం చంద్రగిరి గోడౌన్ కి విజిలెన్స్ తనిఖీలు. తనిఖీల్లో అవకతవకలు గుర్తించినట్లు సమాచారం.గోడౌన్ ఇంచార్జ్ అవినీతికి బలవుతున్న ప్రజలు.

# శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి సన్నిధిలో దాతృత్వం: లక్షా 40 వేల రూపాయల బాణసంచా విరాళం అందజేసిన టీడీపీ నేత ఎస్.జె. రాజేష్ - యాదవ సంక్షేమ సంఘం

## -మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సమక్షంలో ఘనంగా టపాసుల అందజేత

## -జాతర అంబరాన్నంటేలా బాణసంచా వేడుకలు.. దాతలను అభినందించిన నెలవల సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి నాయుడు పేట టౌన్
నాయుడుపేట గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవాలు అంబరాన్నంటుతున్నాయి. ఈ ఉత్సవాల సందడిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు యాదవ సంక్షేమ సంఘం మరియు ప్రముఖులు ఎస్.జె. రాజేష్ తన ఉదారతను చాటుకున్నారు. అమ్మవారి జాతరలో బాణసంచా వేడుకల కోసం సుమారు రూ. 1,40,000 (లక్షా నలభై వేల రూపాయలు) విలువైన టపాసులను వారు విరాళంగా అందజేశారు.

### మాజీ ఎంపీ సమక్షంలో విరాళం అందజేత

మంగళవారం సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. అమ్మవారిపై భక్తితో ఇంతటి భారీ విరాళాన్ని అందజేసిన ఎస్.జె. రాజేష్ ని మాజీ ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అమ్మవారి జాతర వైభవం ఈ బాణసంచా వేడుకలతో మరింత రెట్టింపు కానుందని పోలేరమ్మ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలేరమ్మ దేవస్థాన కమిటీ సభ్యులు మరియు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. వినుకొండ ధనంజయ, దాసరి నిరంజన్, జరామయ్య సాయి కిషోర్, కృష్ణారెడ్డి మరియు పలువురు నాయకులు, పాల్గొన్నారు..



# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

## -బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఏ.రామిరెడ్డి

## -పదోన్నతి న్యాయమూర్తికి ఘన సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఆలూరు రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం హిందూపురంలో ఆయనకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఓపెన్ టాప్ జీపులో ఊరేగించారు. అనంతరం స్థానిక సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో జరిగిన సమావేశంలో ఇటీవల అదనపు జిల్లా జడ్జిగా పదోన్నతి పొంది ప్రొద్దుటూరుకు బదిలీ అయిన న్యాయమూర్తి వెంకటేశ్వర్లు నాయక్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం రామిరెడ్డి మాట్లాడుతూ, న్యాయవాదులు ఎదుర్కొంటు సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి అటు ప్రభుత్వం ఇటు న్యాయాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. న్యాయమూర్తి వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ, హిందూపురంలో ఏడాదికాలం పాటు పనిచేసిన తనకు ఎంతో సంతృప్తిని ఇవ్వడంతో పాటు పదోన్నతి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు లలిత లక్ష్మీ హారిక కోట, రమణయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్, కార్యదర్శి కృష్ణమూర్తి, న్యాయవాదులు రామచంద్రారెడ్డి, వన్నేరువప్ప, శివ శంకర్, నాగరాజు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అన్ని చర్యలు తీసుకున్నాం

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
మే నెలలో నిర్దేశించిన మేర పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీకి చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి.జయలక్ష్మి కి తెలిపారు. రాష్ట్ర సచివా లయం నుండి రీ సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, పిజిఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, రెవిన్యూ క్లినిక్ ల నిర్వహణ, తదితర అంశాలపై సిసిఎల్ఏ జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీకి సంబంధించి మే నెలలో నిర్దేశించిన మేర పంపిణీ చేయాలనీ, జూన్, నెలల పంపిణీ చేయవలసిన పట్టాదార్ పాస్ పుష్కరాలకు సంబంధించి రైతుల వివరాలు, విస్తీర్ణం, తదితర అంశాలపై సమాచారం సిద్ధం చేసుకుని, పట్టాదార్ పాస్ పుస్తకాల ప్రచురణకు ముందు వివరాలను సరిచూసుకోవాలన్నారు. 22ఏ భూ సమస్యల పరిష్కారంలో నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించి ఉన్న మార్గదర్శకాలను, కాలానుగుణంగా జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్లోనే వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మే నెలలో కొన్నివేల పట్టాదార్ పాస్ పుస్తకాలకు ఈ-కేవైసి పూర్తి చేసి రైతులకు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. 22 ఏ భూ సమస్యలకు సంబంధించి కొన్ని వందల దరఖాస్తులు అందాయని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ధరఖాస్తుదారులతో వారి సమస్యలను రెవిన్యూ అధికారులు స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలుతీసు కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ. రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలి



ప్రజాభూమి,పులివెందుల
ఈ నెల 12న నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర ను విజయవంతం చేయడానికి భక్తులు ఐకమత్యం తో ముందు కు రావాలని హిందూ ఐక్యవేది క సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక ఆధర్వంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈనెల 12న నూతన ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ హనుమాన్ శోభయాత్ర కార్యక్రమాన్ని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.శ్రీరాముని వెంట రామదండులాగా హనుమాన్ శోభాయాత్ర వెంట భక్తజనం కలసిరా వాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు కోరారు. ఈ శోభయాత్రలోకలశములు, బైక్ ర్యాలీలో పాల్గొన దలచిన యువకులు, మహిళా మాతృమూర్తులు కాషాయ ధ్వజము కావలసిన వారు తమను సంప్రదించాలని హిందూ బంధువులకు తెలియ జేశారు.కాషాయ వస్త్రాలు ధరించి, జై శ్రీరామ్ నినాదాలతో ర్యాలీలో పాల్గొనాలని,ప్రశాంత వాతావరణంలో, బాధ్యతాయుతంగా ఈ యాత్రను కలసికట్టుగా అందరం నిర్వహిద్దామన్నారు.

# బీజేపీ విజయాలు హర్షణీయం

## - నరేంద్ర మోదీ, అమిత్ షా కృషితో బీజేపీ విజయం

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె
ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రెండు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం లో ఘన విజయం సాధించడం హర్షణీయమని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాసరి రవిశంకర్ మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో బీజేపీ రెండు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా మమతా బెనర్జీ పాలనలో ఉన్న పశ్చిమ బెంగాల్‌లో నరేంద్ర మోదీ, అమిత్ షా కృషితో బీజేపీ విజయం సాధించిందని పేర్కొన్నారు. అస్సాంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు మరోసారి మద్దతు తెలపడంతో బీజేపీ విజయం సాధించిందన్నారు. పుదుచ్చేరిలో కూడా బీజేపీ ఘన విజయం సాధించిందని తెలిపారు. దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దూరదృష్టి గల నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ నిలిచారని కొనియాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాత్మక నిర్ణయాలు పార్టీ విస్తరణకు దోహదపడుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో కూడా బీజేపీ మరింత బలపడుతూ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలపై అవగాహన

## - మాక్ డ్రిల్ నిర్వహణ

## - అగ్నిమాపక కేంద్రాధికారి బి. శివరామిరెడ్డి ఆధ్వర్యంలో



ప్రజాభూమి, వేంపల్లె
అగ్ని భద్రతా వారములో భాగంగా వేంపల్లి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సోమవారం స్థానిక పట్టణంలోని గండి రోడ్డులో ఉన్న డా. ఎస్.ఎఫ్. బాషా హాస్పిటల్స్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం మరియు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రాధికారి బి. శివరామిరెడ్డి మాట్లాడుతూ, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిమాపక పరికరాల వినియోగంపై ఆసుపత్రి సిబ్బందికి ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది మహమ్మద్, సాలార్, సురేంద్ర రెడ్డి, భీమాంజనేయులు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలపై ఆసుపత్రి సిబ్బందికి అవగాహన

ప్రజాభూమి,పులివెందుల
ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పు డు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక ఇన్చార్జ్ అధికారి రవీంద్రారెడ్డి ఆధర్వంలో ఆసుపత్రి సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సయ్యద్ ఖాజా మొహిద్దిన్, డాక్టర్ నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్స్ లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు లిఫ్టును ఉపయోగించకూడదు మెట్ల మార్గాన్ని మాత్రమే ఉపయోగించాలన్నారు . అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి ఫైర్ పరికరాలు ఎలా ఉపయోగించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
జనరల్
బుధవారం, మే 06, 2026 12

# ఆసియాలోనే అతిపెద్ద చారిత్రక 'కంభం చెరువు' పర్యాటక అభివృద్ధికి రూ.4 కోట్లు కేటాయించండి

**పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
మార్కాపురం జిల్లా కంభం మండలంలో అత్యంత ప్రాచీనమైన, చారిత్రక ప్రాధాన్యత కలిగిన కంభం చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరుతూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ కు వెలగపూడి సచివాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కంభం చెరువు విశిష్టతను వివరిస్తూ.. ఆసియా ఖండంలోనే మానవ నిర్మితమైన అతిపెద్ద మరియు పురాతనమైన చెరువుల్లో కంభం చెరువు ఒకటని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర ఉన్న ఈ ప్రాంతంలో పర్యాటక వసతుల కొరత ఉందని ఎమ్మెల్యే మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా కంభం చెరువు పరిసర ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాల కొరత ఉందని, పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు చెరువు పరిసరాలను పటిష్టం చేయాలని, ఆధునీకరించాలని కోరారు.ఈ నేపథ్యంలో కంభం చెరువు సమగ్ర అభివృద్ధికి, ప్రాథమిక మౌలిక వసతుల కల్పనకు రూ.4 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు చొరవ తీసుకోవాలని అభ్యర్థించారు.తద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు స్థానికంగా ఆర్థికాభి



వృద్ధి జరుగుతుందని, పర్యాటక రంగ విస్తరణకు దోహదపడుతుందన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థనపై మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో పర్యాటక రంగానికి పూర్వవైభవం తీసుకురావాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ లు ప్రత్యేక ప్రణాళికలతో ఉన్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ క్రమంలో కంభం చెరువు అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.చారిత్రక కంభం చెరువును అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.



## సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడను కాపాడండి

**సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌కు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రతినిధుల విన్నపం**



**మెయింటెనెన్స్ ఛార్జీలను ఏసీ థియేటర్లకు రూ.15, నాన్-ఏసీకి రూ.7 పెంచాలని వినతి...పెద్ద సినిమాల అదనపు టికెట్ ధరలో 20%వాటా ఎగ్జిబిటర్లకు ఇవ్వాలని ప్రతిపాదన.. కరెంట్ బిల్లులు, ఆస్తి పన్ను రాయితీలపై వినతిపత్రం అందజేత**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ ని కలిశారు. ఈ సందర్భంగా థియేటర్ల పునరుద్ధరణ, మనుగడకు సంబంధించిన పలు కీలక అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దశాబ్దాలుగా సామాన్య ప్రేక్షకులకు అందుబాటులో ఉంటూ వినోదాన్ని పంచుతున్న సింగిల్ స్క్రీన్ థియేటర్లు ప్రస్తుతం మల్టీప్లెక్స్ ల పోటీ మరియు ఓటీటీల ప్రభావంతో మూతపడే దిశగా వెళ్తున్నా యని అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలు, మున్సిపల్ పన్ను లు, కనీస నిర్వహణ ఖర్చులు భరించలేక ఎగ్జిబిటర్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని మంత్రి దుర్గేష్ కి వివరించారు. ప్రధానంగా ప్రస్తుతం ఉన్న నాన్ ఏసీ మెయింటెనెన్స్ ఛార్జీ రూ.3 నుండి రూ.7కి, ఏసీ థియేటర్లకు రూ.5 నుండి రూ.15కి పెంచాలని కోరారు. తద్వారా ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో అదనపు ఆదాయం కూడా సమకూరుతుందని వివరించారు.పెద్ద బడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం అనుమతించే అదనపు ధరలో 20 శాతం వాటాను థియేటర్ల నిర్వహణ కోసం కేటాయించేలా ఉత్తర్వుల్లో పేర్కొనాలని విజ్ఞప్తి చేశారు. థియేటర్లకు కమర్షియల్ విద్యుత్ ఛార్జీల నుండి ఉపశమనం కలిగించాలని మరియు మున్సిపల్ ఆస్తి పన్ను తగ్గించాలని కోరారు.ఎగ్జిబిటర్ల సమస్యలను సావధానంగా విన్న మంత్రి కందుల దుర్గేష్ స్పందిస్తూ.. "సినిమా రంగంపై ఆధారపడిన వేలాది కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, సింగిల్ స్క్రీన్లు తెలుగు సంస్కృతిలో ఒక భాగమని పేర్కొంటూ ఈ సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సానుకూల పరిష్కారం లభించేలా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.ఎస్. ప్రసాదరావు (అలంకార్ ప్రసాద్), సభ్యులు సభ్యులు గోరంట్ల బాబు(గోరంట్ల కాంపెక్స్, ఒంగోలు), గౌరీశంకర్ రాము(గుంటూరు గౌరీ శంకర్ థియేటర్)భగవాన్ (ఎస్పీ థియేటర్స్ జనరల్ మేనేజర్), ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆఖరి మజిలీ గౌరవప్రదంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**నార్త్ వల్లూరులో స్మశాన వాటిక అభివృద్ధికి శంకుస్థాపన**
**ప్రభుత్వ నిధులతో పాటు దాతలు ముందుకు రావాలని పిలుపు**
**పాల్గొన్న పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
మన కుటుంబ సభ్యుల చిట్టచివరి ప్రయాణం గౌరవప్రదంగా సాగాలని, అందుకు జిల్లాలోని స్మశాన వాటికలను (ఆఖరి మజిలీ) ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం పామర్రు నియోజక వర్గం తోట్లవల్లూరు మండలం నార్త్ వల్లూరు గ్రామంలో 'ఆఖరి మజిలీ' హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజాతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.ప్రభుత్వ తోడ్పాటు - ప్రజల భాగస్వామ్యంఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో కృష్ణ సంకల్పం - ఆఖరి మజిలీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.నార్త్ వల్లూరు స్మశాన వాటిక కోసం ఉపాధి హామీ నిధుల నుండి రూ. 20 లక్షలు మంజూరు చేయగా, స్థానిక గ్రామస్తులు కమిటీగా ఏర్పడి మరో రూ. 16 లక్షలు విరాళంగా సేకరించడం అభినందనీయమన్నారు. స్మశాన వాటికల దుస్థితిపై మీకోసం కార్యక్రమంలో వస్తున్న అర్జీలను దృష్టిలో ఉంచుకుని ఒక



ప్రత్యేక వీడియో ద్వారా పిలుపునివ్వగా, ఇప్పటివరకు జిల్లాలో 15 మంది దాతలు 15 గ్రామాల్లో అభివృద్ధికి ముందుకు వచ్చారని తెలిపారు.చనిపోయిన వ్యక్తికి ఇచ్చే చివరి గౌరవం స్మశాన వాటికల నిర్వహణపై ఆధారపడి ఉంటుంది. దాతలు 25 శాతం నిధులు సమకూరిస్తే, ప్రభుత్వం 75 శాతం నిధులు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాం అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు ముఖ్యమంత్రి అడుగుజాడల్లో అభివృద్ధి ఎమ్మెల్యే వర్ల కుమార రాజాపామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తున్నామని చెప్పారు.నూతన ప్రాజెక్టు మాజీ ఎంపీ శివాజీ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో కనుమూరు జాతీయ రహదారి వద్ద రూ. కోటి వ్యయంతో మరో స్మశాన వాటికను నిర్మించనున్నట్లు వెల్లడిం చారు. కలెక్టర్ సంకల్పాన్ని స్ఫూర్తిగా తీసుకుని నియోజకవర్గంలోని మరిన్ని గ్రామాల్లో ఇటువంటి అభివృద్ధి పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తహసిల్దారు కుసుమకుమారి, ఎంపీడీవో రవికాంత్, జడ్పీటీసీ జొన్నల రామ్మోహన్ రెడ్డి, స్థానిక దాతలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీపీఓ ఎం. ధనలక్ష్మి



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం. ధనలక్ష్మి బుధ వారం మచిలీపట్నంలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని పంచాయతీల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రి ఆమెతో చర్చించారు.విధుల పట్ల అంకితభావం జిల్లా అభివృద్ధిలో పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలకమని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సమర్థవంతంగా పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు గ్రామ స్థాయిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పారదర్శక పాలన అందించాలని డీపీఓకు దిశానిర్దేశం చేశారు. జిల్లా అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వర్తిస్తానని నూతన డీపీఓ పేర్కొన్నారు.



## కృష్ణా వర్సిటీ ప్రగతికి బాటలు.. అచీవర్స్ డే వేడుకల్లో ప్రముఖుల ప్రశంసలు

**కృష్ణా విశ్వవిద్యాలయ అభివృద్ధికి నా వంతు సహకారం ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు**
**ఉత్సాహంగా అచీవర్స్ డే.. 225 మంది విద్యార్థులకు నియామక పత్రాల అందజేత**

మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్
కృష్ణా విశ్వవిద్యాలయం (కేయూ) అభివృద్ధికి నిరంతరం తన వంతు సహకారం అందిస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు వెల్లడించారు. మంగళవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించిన అచీవర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అద్దె భవనాల్లో సాదాసీదాగా ప్రారంభమైన విశ్వవిద్యాలయం, నేడు అనతి కాలంలోనే సొంత భవనాలతో అభివృద్ధి బాటలో నడవడం సంతోషదాయకమన్నారు. మూడు జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న ఈ వర్సిటీ, విద్యార్థులకు 100 శాతం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని కొనియాడారు.లక్ష్యసాధనలో పట్టుదల ఉండాలి పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే వరకు కష్టపడాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను పిల్లలపై రుద్దకుండా, వారి ఆసక్తిని గౌరవించాలని సూచించారు.సాంకేతికతతోనే రాణింపు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకోవాలని బెల్ ఏజీఎం శ్రీనివాసరావు తెలిపారు. మచిలీపట్నంలోని నోబెల్, హిందూ కళాశాలలు ఎందరో మహనీయులను జాతికి అందించాయని, అదే ఒరవడిని కృష్ణా వర్సిటీ కొనసాగిస్తుందని ఉపకులపతి ఆచార్య కె. రాంజీ ఆశాభావం వ్యక్తం చేశారు.డ్రోన్ టెక్నాలజీపై కీలక ఒప్పందాలుఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మరియు ఫ్రాంక్లిన్ టెక్ సిస్టమ్స్‌తో విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది.తల్లిదండ్రుల సమక్షంలో ఉద్యోగ పత్రాలురిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో, వివిధ కంపెనీలకు ఎంపికైన 225 మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రుల చేతుల మీదుగానే నియామక పత్రాలను అందజేశారు. ఈ దృశ్యం పలువురిని భావోద్వేగానికి గురిచేసింది. ఈ కార్యక్రమంలోరెక్టర్ ఆచార్య ఎం.వి. బసవేశ్వరరావు, ఫ్రాంక్లిన్ టెక్ సిస్టమ్స్ సీఈఓ ఆర్. శివ కుమార్, ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ డైరెక్టర్ ఆచార్య వై.కె. సుందర కృష్ణ, కో-ఆర్డినేటర్ కిషోర్, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు

**- ప్రత్యేక వాహన తనిఖీలు - ఎస్సై. తాహీర్ హుస్సేన్**



ప్రజాభూమి, వేంపల్లె
ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. మంగళవారం ఎస్సై తాహీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్‌సీ పత్రాలు లేకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎస్సై తాహీర్ హుస్సేన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్తశుద్ధి, సమన్వయంతో పనిచేసి నగర అభివృద్ధికి పాటు పడాలి

**జిల్లా కలెక్టర్, కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. శ్రీధర్ చెరుకూరి**
**కమలాపురం ఎమ్మెల్యే తోకలిసి నియోజకవర్గ రూరల్ ప్రాంతాల అభివృద్ధిపై సమీక్ష**

ప్రజాభూమి ప్రతినిధి,కడప:
చిత్తశుద్ధితో, సమన్వయంతో, ప్రణాళిక బద్ధంగా పనిచేసి.. కడప నగర అభివృద్ధికి పాటు పడాలని జిల్లా కలెక్టర్, కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. జిల్లా కలెక్టర్, కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన కడప నగర అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తోపాటు కేఎంసీ కమిషనర్ రాకేష్ చంద్రం, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, ఈఈ విజయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్, కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. కడప నగరాభివృద్ధిలో భాగంగా పారిశుద్ధ్యం, స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి కడపను ఆరోగ్యకరమైన సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలను చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రధానంగా నగర పాలక సంస్థ పరిధిలోని కమలాపురం నియోజకవర్గ రూరల్ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా చూడాలన్నారు. నగరానికి తలమానికంగా.. పలు ప్రధాన రహదారులకు విస్తరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే అన్ని ప్రధాన రోడ్లను విస్తరించి.. ఏ మాత్రం ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేస్తున్నామన్నారు. ఎర్రముక్కపల్లె- అంగడివీధి మార్గంలోని ఆర్ఓబీ నిర్మాణ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో ఆక్రమణల తొలగింపు చేపట్టాలని, ఒప్పందం ప్రకారం నిర్దేశించిన కాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నగరంలో ప్రస్తుతం డ్రైనేజీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని.. ఇప్పటికే.. నగరంలో పలు రకాల సుందరీకరణ అప్పులతో పాటు, పార్కులు, ఫుట్ పాత్ లు నిర్మించామని, ట్రాఫిక్ ను నియంత్రించగలిగామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు.. జనరల్ ఫండ్ ద్వారా నగరంలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో త్రాగునీటి సమస్యను శాశ్వితంగా నివారించేందుకు ప్రణాళిక ప్రకారం కార్యాచరణ చేపడుతున్నామన్నారు. భూగర్భ డ్రైనేజీ, అమృత్ పనుల వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. విలీనమైన పంచాయితీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి.. అభివృద్ధి చర్యలు చేపడుతున్నామన్నారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. కేఎంసి ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో, కమిషనర్ పర్యవేక్షణలో ఇటీవలి కాలంలో కడప నగరం పురోగమనం దిశగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇప్పటికే.. నగరంలోని అన్ని ప్రధాన రహదార్లు, పలు కూడళ్ళు, పార్కులను పచ్చదనంతో, అధునాతన సౌకర్యాలతో అందంగా తీర్చి దిద్దడం జరుగుతోందన్నారు. ఇంకా నిర్వహణలో ఉన్న పలు అభివృద్ధి పనులు, కొత్తగా అభివృద్ధి కోసం తలపెట్టిన నిర్వహణ పనులు వేగవంతంగా సాగుతుండడం హర్షణీయం అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, మున్సిపల్ కార్పోరేషన్ ఇంజినీర్లు, తదితరులు, పాల్గొన్నారు.



## చిన్నపురంలో ప్రకృతి సేద్యంపై అవగాహన 32 రకాల విత్తనాలతో పీఎండీఎస్ కిట్ల పంపిణీ

మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్
మచిలీపట్నం మండలం చిన్నపురం గ్రామంలో మంగళవారం ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు అవసరమైన విత్తన కిట్లను సిద్ధం చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యాంశాలువిత్తన కిట్ల తయారీbదాదాపు 4,500 కేజీల బరువు కలిగిన 32 రకాల విత్తనాలను కలిపి మొత్తం 300 ప్యాకెట్లుగా (పీఎండీఎస్ కిట్లు) సిద్ధం చేశారు.విత్తన రకాలు వేరుశనగ, మినుములు, పెసర, బొబ్బర్లు, గోధుమలు, మొక్కజొన్న, జొన్న, రాగి, కొర్రలతో పాటు జిలుగ, పిలిపెసర, మెంతులు, ధనియాలు, వంగ, బెండ, తోటకూర, నువ్వులు, ఆవాలు, బంతి వంటి పప్పు దినుసులు, కూరగాయలు, పూల విత్తనాలను ఈ కిట్లలో పొందుపరిచారు.పీఎండీఎస్ కృష్ణా జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పార్థసారథి మాట్లాడుతూ.. రైతులు ఎన్ని కిట్లు కోరినా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ విత్తనాలను చల్లిన 45 రోజులకు రోటవేటర్ సహాయంతో భూమిలో కలియదున్నాలని రైతులకు సూచించారు.ప్రకృతి సేద్యం వైపు అడుగులు వేయాలి: కాగిత వెంకటేశ్వరరావుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మచిలీపట్నం మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న ప్రతి రైతు కనీసం ఒక ఎకరంలోనైనా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా ఆసక్తి గల రైతులకు విత్తన ప్యాకెట్లను అందజేశారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో కాగిత గోపాలరావు, నాంచారయ్య, నీటి సంఘం అధ్యక్షులు కేసర్ రమేష్ బాబు, నెలకురు మాజీ సర్పంచ్ రాజారావు, మండల వ్యవసాయ అధికారి ఎం. రామ్ కుమార్, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ స్వామి, పదిమంది ఐ.సి.ఆర్.పి లు పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం బి. శ్రీలత పర్యవేక్షణలో కొనసాగింది.

## మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన నూతన డివిజన్ డెవలప్మెంట్ అధికారి గా (డీడీఓ) జె. రామనాథం



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణా జిల్లా మచిలీపట్నం నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ( డి డి ఓ ) గా బాధ్యతలు స్వీకరించిన జె. రామనాథం మంగళవారం ఉదయం రాష్ట్ర గనుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మచిలీ పట్నంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో, రామనాథం మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాలనాపరమైన అంశాలు మరియు ఉద్యోగుల సమస్యలపై మంత్రి ఆరా తీశారు.మర్యాదపూర్వక భేటీ బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసి జిల్లా పరిస్థితిని వివరించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, అత్యంత పారదర్శకతతో తన విధులను నిర్వర్తిస్తానని రామనాథం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు మరియు పాలనలో డీడీఓ కార్యాలయం కీలక పాత్ర పోషించాలని, ఎక్కడా జాప్యం లేకుండా పనులు జరిగేలా చూడాలని మంత్రి కొల్లు రవీంద్ర దిశానిర్దేశం చేశారు.

## చందర్లపాడు లో కిశోర వికాసం ప్రోగ్రాం

ప్రజాభూమి నందిగామ :



చందర్లపాడు మండలం చందర్లపాడు గ్రామం లో మంగళవారం అంగన్వాడి కేంద్రం ఎనిమిది నందు కిషోరీ వికాసం సమ్మర్ సెషన్2 ప్రోగ్రామును నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా జీవన నైపు ణ్యాల గురించి మంచి పనులు చేయ డానికి సరైన నిర్ణయాలు తెలుసుకోవడానికి సహాయపడే సామర్థ్యాలు జీవన నైపు ణ్యాల విద్యా అంటే ఏమిటి ఇది కిషోరీ లు చురుకుగా పాల్గొని నేర్చుకునే విధా నం ఇందులో కేవలం వినడమే కాకుండా మాట్లాడడం ఆలోచించడం చ ర్చిం చడం కార్యకలాపాలు చేయడం ద్వారా నేర్చుకుంటారు మన వ్యక్తిత్వమే మన బలము అని కార్యక్రమం ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ కిషోర్ బాలలో, బాలికలు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా శ్రీ పాలెటమ్మ విగ్రహ ప్రతిష్ట

**- ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె
మండలంలోని ముత్తుకూరు గ్రామంలో శ్రీ పాలెటమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ముత్తుకూరు గ్రామ ప్రజలు పాడిపంటలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొజ్జా మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వెంకటేశ్వర రెడ్డి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.